పేజీలు :12
వెల :5/-

జాతీయ తెలుగు దినపత్రిక www.mediatodaydaily.com

# మీడియా టుడే

CHAIRMAN : K.KOTESWAR RAO(KKR) మన మీడియా - మన సమాజం

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Rajamandri, Chittur, Visakhapatnam prakasham

సంపుటి : 01 సంచిక : 89 CHAIRMAN : K.KOTESWAR RAO(KKR) మంగళవారం 30-6-2026 పేజీలు 12 వేల 5/-

# ఒంటరి పోరుకే సై?

**తెలంగాణలో వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో ఒంటరిగానే బరిలోకి**

**అన్నింటినీ గెలుచుకునేందుకు వ్యూహం.. కోవర్టు రాజకీయాలపై అగ్రనాయకత్వం సీరియస**

**ఆ నేతలకు పార్టీ అధ్యక్షుడు నబీన్ హెచ్చరిక!**



**హైదరాబాద్, జూన్ 29 మీడియా టుడే**
తెలంగాణలో వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో ఒంటరిగానే బరిలోకి దిగేందుకు బీజేపీ సన్నద్ధమవుతోంది. ఒంటరిగా పోటీ చేసి అధికార పీఠాన్ని కైవసం చేసుకునే దిశగా పార్టీ సంస్థాగత కార్యాచరణ ఇప్పటికే సిద్ధమైందని పార్టీ వర్గాలు పేర్కొన్నాయి. రాష్ట్రంలో పర్యటిస్తున్న పార్టీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్.. అంతర్గత కార్యాచరణకు శ్రీకారం చుట్టారని తెలిపాయి. సంస్థాగత బలోపేతంతోపాటు ప్రజా సమస్యలు, ప్రభుత్వ ప్రజా వ్యతిరేక నిర్ణయాలపై పోరాటాలను పార్టీ ముమ్మరం చేయనుందని, ప్రజాప్రతినిధులకు టైం టేబుల్ కూడా సిద్ధమవుతోందని ఆ వర్గాలు వెల్లడించాయి. 'ఈ రోజు తేదీ గుర్తు పెట్టుకోండి. అధికారంలోకి వచ్చాక ఈ తేదీని గుర్తుచేసుకోవాలి. అధికారంలోకి రావడమే మన టార్గెట్' అని నితిన్ నబీన్.. పార్టీ ముఖ్యనేతల సమావేశంలో స్పష్టం చేశారని పేర్కొన్నాయి. దీంతోపాటు పార్టీ ప్రజాప్రతినిధులు ఏయే కార్యక్రమాలు చేయాలో కూడా దిశానిర్దేశం చేసినట్లు తెలిపాయి. 'బీఆర్ఎస్‌తో బీజేపీ పొత్తు' అంటూ తమ ప్రత్యర్థులు ప్రచారం చేస్తున్నా.. ప్రస్తుత పరిస్థితుల్లో అది ఒట్టి మాటేనని పార్టీ ముఖ్యనేతలు అంటున్నారు. రాష్ట్రంలో పార్టీ రోజురోజుకీ బలపడుతోందని వారు పేర్కొంటున్నారు. అయితే చివరి ఆరు నెలల్లో ఏమవుతుందో ఇప్పుడే అంచనా వేయలేమని మరికొందరు నేతలు అంటున్నారు. కర్ణాటకలో జరిగే ఎన్నికల ఫలితాలు తెలంగాణపై ప్రభావం చూపే అవకాశం ఉంటుందని అభిప్రాయపడుతున్నారు. 'అక్కడ కాంగ్రెస్ ప్రభుత్వం ఓడిపోతే.. తెలంగాణలో ఒంటరిగా వెళ్లడం పక్కా. లేనిపక్షంలో అప్పటి పరిస్థితులను బట్టి పార్టీ నాయకత్వం తుది నిర్ణయం తీసుకుంటుంది' అని బీజేపీ మరో కీలక నేత ఒకరు చెప్పారు. కర్ణాటకలో 2023 మే నెలలో.. అంటే మన రాష్ట్రంలో కంటే ఆరు నెలలు ముందుగా ఎన్నికలు జరిగిన సంగతి తెలిసిందే. షెడ్యూలు ప్రకారం 2028 మే లోగా అక్కడ ఎన్నికలు జరిగే అవకాశం ఉంది.

**బన్సల్ ఇక పూర్తిస్థాయి పర్యవేక్షణ...**
బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర ఇన్‌చార్జిగా కొనసాగుతున్న సునీల్ బన్సల్ ఇక పూర్తిస్థాయిలో తెలంగాణలో పార్టీ కార్యక్రమాలను పర్యవేక్షించనున్నారని పార్టీ ముఖ్యనేత ఒకరు వెల్లడించారు. " బన్సల్ తెలంగాణతోపాటు బెంగాల్, ఒడిసాలకు ఇన్‌చార్జిగా వ్యవహరిస్తున్నారు. ఆ రెండు రాష్ట్రాల్లో పార్టీ అధికారంలోకి వచ్చిన నేపథ్యంలో ఆయన ఇక తెలంగాణకు పూర్తి సమయం కేటాయించబోతున్నారు. పార్టీ సంస్థాగత బలోపేతంపై క్షేత్రస్థాయిలో ఎప్పటికప్పుడు సమీక్షించి దిశానిర్దేశం చేయనున్నారు. మరోవైపు రాజకీయ వ్యవహారాల ఇన్‌చార్జిగా కొనసాగుతున్న అభయ్ పాటిల్‌కు పార్టీ జాతీయ నాయకత్వం కార్యక్రమాల పర్యవేక్షణకు సంబంధించి మరో కీలక బాధ్యత అప్పగించింది" అని ఆ నేత వివరించారు. ఇక ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల రోజువారీ కార్యక్రమాలపై ఢిల్లీకి ఎప్పటికప్పుడు నివేదికలు వెళుతున్నాయని మరో ముఖ్యనేత పేర్కొన్నారు.

పార్టీలో సాగుతున్న కోవర్టు రాజకీయాలపై అధినాయకత్వం వద్ద సమగ్ర సమాచారం ఉందన్నారు. "ముఖ్యంగా ఇటీవలి మునిసిపల్ ఎన్నికల సందర్భంగా కొందరు ఎంపీలు, ఎమ్మెల్యేలు అనుసరించిన వైఖరి పట్ల అగ్రనాయకత్వం సీరియస్‌గా ఉంది. అందుకే.. నితిన్ నబీన్ పరోక్షంగా సదరు నేతలకు వార్నింగ్ ఇచ్చారు" అని ఆ నేత తెలిపారు.

**నాలుగు కార్పొరేషన్‌లపై ప్రత్యేక నజర్..**
వచ్చే ఎన్నికల్లో అధికార పీఠాన్ని కైవసం చేసుకోవాలంటే.. అందుకు ముందుగా ఎన్నికలు జరిగే నాలుగు మునిసిపల్ కార్పొరేషన్‌లను ప్రతిష్ఠాత్మకంగా తీసుకోవాలని బీజేపీ జాతీయ నాయకత్వం నిర్ణయించింది. జీహెచ్ఎంసీ, మల్కాజ్‌గిరి, సైబరాబాద్, వరంగల్ మునిసిపల్ కార్పొరేషన్‌ల ఎన్నికల పర్యవేక్షణ బాధ్యతలను పార్టీ నాయకత్వం.. మహారాష్ట్ర మంత్రి ఆశిశ్, రాజ్యసభ సభ్యురాలు రేఖాశర్మకు అప్పగించింది. "జీహెచ్ఎంసీ, మల్కాజ్‌గిరి, సైబరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్‌లలో మెజారిటీ డివిజన్లు మా పార్టీ ఎంపీలు ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గాల (సికింద్రాబాద్, మల్కాజ్‌గిరి, చేవెళ్ల, మెదక్) పరిధిలో ఉన్నాయి. ఇక వరంగల్ మునిసిపల్ కార్పొరేషన్ బాధ్యతను కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్‌కి అప్పగించే అవకాశం ఉంది. ఇటీవలి మునిసిపల్ ఎన్నికల్లో కరీంనగర్ కార్పొరేషన్‌ను పార్టీ తొలిసారిగా గెలుచుకున్న నేపథ్యంలో.. సంజయ్‌కి వరంగల్ బాధ్యతలు అప్పగించాలన్న ప్రతిపాదన ఉంది. మరోవైపు గత జీహెచ్ఎంసీ ఎన్నికల్లో పార్టీ రాష్ట్ర అధ్యక్షుడిగా విస్తృత ప్రచారం చేసి అనూహ్య ఫలితాలు సాధించడంలో సంజయ్ కీలక పాత్ర పోషించారు. సంజయ్ స్పీచ్‌లు, ప్రచార తీరుతో క్యాడర్‌లో సైతం జోష్ వచ్చింది.

వివిధ సామాజికవర్గాలను ఆకర్షించడంలో ఆయన సక్సెస్ అయ్యారు. ఈ నేపథ్యంలో పూర్వపు జీహెచ్ఎంసీ పరిధిలో కూడా సంజయ్‌ని ప్రచారంలోకి దింపాలన్న ప్రతిపాదన ఉంది" అని పార్టీ ముఖ్యనేత ఒకరు చెప్పారు. ఈ నాలుగు కార్పొరేషన్‌లలో ప్రచార వ్యూహంపై పార్టీ నాయకత్వం త్వరలోనే కీలక నిర్ణయం తీసుకోబోతోందన్నారు.

# రేపు ఇరాన్‌తో దోహాలో చర్చలు

**అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్**



**వాషింగ్టన్ డీసీ (అమెరికా), జూన్ 29: మీడియా టుడే**
హోర్ముజ్ జలసంధి విషయంలో ఇరుపక్షాల మధ్య ఇటీవల జరిగిన సైనిక ఉద్రిక్తతల వేళ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆసక్తికర ప్రకటన చేశారు. అమెరికాతో సమావేశం కావాలని ఇరాన్ అభ్యర్థించిందని, రేపు దోహాలో టెహ్రాన్‌తో చర్చలు జరుగుతాయని చెప్పారు. అయితే, మరోవైపు, ఈ వారం ఎలాంటి సాంకేతిక సమావేశాలు షెడ్యూల్ చేయలేదని ఇరాన్ అధికారులు చెబుతున్నారు.ఎతీబఎజూ.యజూస్త్రతన సోషల్ మీడియా మాధ్యమం ట్రూత్ సోషల్‌లో ట్రంప్ ఈ విషయాన్ని వెల్లడించారు.'ఇరాన్ ఒక సమావేశాన్ని అభ్యర్థించింది. అది రేపు దోహాలో జరుగుతుంది' అని మాత్రమే ట్రంప్ తన పోస్ట్ లో పేర్కొన్నారు. అంతర్జాతీయ వార్తా కథనాల ప్రకారం, వ్యూహాత్మక జలమార్గం హోర్ముజ్ జలసంధి గుండా జరిగే సముద్ర రవాణాపై నియంత్రణ కోసం ఇరుపక్షాలు కొత్తగా దాడులు చేసుకున్న నేపథ్యంలో ఈ వివాదాన్ని పరిష్కరించుకోవడానికి ఖతార్‌లో ఈ సమావేశం జరగనుందని వెల్లడించాయి. రేపు (మంగళవారం) జరగనున్న సమావేశాన్ని అమెరికా అధికారులు కూడా ధృవీకరించారు. అయితే, సాంకేతిక చర్చలు తక్షణమే ప్రారంభం కానున్నాయని సూచిస్తున్న నివేదికలను ఇరాన్ అధికారులు తోసిపుచ్చారు. ఇరాన్ ప్రభుత్వ ప్రసార సంస్థ, ఇస్లామిక్ రిపబ్లిక్ ఆఫ్ ఇరాన్ బ్రాడ్‌కాస్టింగ్ ప్రకారం, పశ్చిమాసియాలో సంఘర్షణను అంతం చేసే లక్ష్యంతో కుదిరిన 14-సూత్రాల అవగాహన ఒప్పందం పరిధిలో ఈ వారం ఎలాంటి సాంకేతిక వర్కింగ్ గ్రూప్ సమావేశాలు షెడ్యూల్ చేయలేదని ఇరాన్ న్యాయ, అంతర్జాతీయ వ్యవహారాల ఉప విదేశాంగ మంత్రి కాజెమ్ గరీబాబాది తెలిపారు. శాంతి చర్చలకు మధ్యవర్తిత్వం వహిస్తున్న ఖతార్‌తో సాధారణ సంప్రదింపులు ఎప్పుడూ జరుగుతుంటాయని, అయితే దోహాలో ఇప్పుడే సాంకేతిక స్థాయి చర్చలు ప్రారంభమవుతున్నాయంటూ వస్తున్న మీడియా నివేదికలలో ఎలాంటి నిజం లేదని ఆయన పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో రేపు దోహాలో అమెరికా, ఇరాన్ మధ్య చర్చలు జరుగుతాయా, లేదా అన్న అంశంలో సందిగ్ధత నెలకొంది.

# బురదలో కూరుకుపోయిన ఆర్టీసీ బస్సు

**- మంచిర్యాల జిల్లాలో ఘటన**
**- గంటల పాటు అవస్థలు పడ్డ ప్రయాణికులు**
**- జేసీబీతో బస్సును బయటకు తీసిన గ్రామస్తులు**




**మంచిర్యాల, జూన్ 29 మీడియా టుడే**
మంచిర్యాల జిల్లాలో భారీ వర్షాల కారణంగా రహదారి బురదమయంగా మారడంతో ఆర్టీసీ బస్సు రోడ్డుపై కూరుకుపోయింది. హాజీపూర్ మండలం దొనబండ సమీపంలో సోమవారం ఈ ఘటన చోటుచేసుకుంది. బస్సు ముందుకు కదల్లేకపోవడంతో ప్రయాణికులు, విద్యార్థులు గంటల తరబడి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. సమాచారం ప్రకారం సాధారణ ప్రయాణంలో ఉన్న ఆర్టీసీ బస్సు దొనబండ సమీపానికి చేరుకోగానే వర్షాలతో బురదగా మారిన రహదారిలో చక్రాలు దిగబడిపోయాయి. డ్రైవర్ పలుమార్లు బస్సును బయటకు తీసే ప్రయత్నం చేసినప్పటికీ ఫలితం లేకపోయింది. దీంతో బస్సు అక్కడే నిలిచిపోవాల్సి వచ్చింది. బస్సులో ప్రయాణిస్తున్న విద్యార్థులు, ఉద్యోగులు, ఇతర ప్రయాణికులు చాలా సేపు నిరీక్షించాల్సి వచ్చింది. సమీప గ్రామాల ప్రజలు సంఘటన స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. బస్సును బయటకు తీసేందుకు ప్రయత్నించినా సాధ్యంకాకపోవడంతో జేసీబీని తీసుకొచ్చారు. జేసీబీ సహాయంతో బస్సును బురదలో నుంచి నెమ్మదిగా బయటకు లాగడంతో పరిస్థితి సద్దుమణిగింది. అనంతరం బస్సు తిరిగి ప్రయాణాన్ని కొనసాగించింది. ఎలాంటి ప్రాణనష్టం లేదా గాయాలు జరగకపోవడంతో ప్రయాణికులు ఊపిరి పీల్చుకున్నారు. ఈ ఘటనతో ఆ ప్రాంత రహదారి దుస్థితి మరోసారి వెలుగులోకి వచ్చింది. వర్షాలు కురిసిన ప్రతిసారీ ఈ మార్గంలో ప్రయాణం ప్రమాదకరంగా మారుతోందని స్థానికులు తెలిపారు. రహదారిని తక్షణమే మరమ్మతులు చేసి ప్రయాణానికి అనువుగా మార్చాలని వారు అధికారులను కోరారు. వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని దెబ్బతిన్న గ్రామీణ రహదారుల మరమ్మతులకు అధికారులు ప్రాధాన్యం ఇవ్వాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు. లేదంటే ఇలాంటి ఘటనలు పునరావృతమై ప్రజలు, విద్యార్థులు మరింత ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి ఏర్పడుతుందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# ఏఐ విఫలం.. ఫోర్డ్ కంపెనీలో మళ్లీ ఇంజనీర్ల నియామకం



**న్యూఢిల్లీ, జూన్ 29: మీడియా టుడే**
ఏఐతో ఆశించిన ఫలితాలు లేకపోవడంతో ప్రముఖ కార్ల తయారీ సంస్థ ఫోర్డ్ మళ్లీ ఇంజనీర్లను నియమించుకుంటోంది. గతంలో ఉద్యోగాల నుంచి తీసేసిన వారిని కూడా మళ్లీ సంస్థలోకి ఆహ్వానిస్తోంది. ఇంజనీర్ల రాకతో పరిస్థితులు ఇప్పటికే మెరుగయ్యాయి. వాహనాల నాణ్యత పరీక్షల కోసం గతంలో ఫోర్డు ఏఐవైపు మొగ్గు చూపింది. కానీ ఏఐ పనితీరు ఆశించిన మేర లేకపోవడంతో కంపెనీ ఉత్పత్తుల నాణ్యత ప్రమాణాలు పడిపోయాయి. జేడీ పవర్ క్వాలిటీ సర్వేలో వెనకబడింది. దీంతో పరిస్థితులను గాడిలో పెట్టేందుకు ఫోర్డ్ మళ్లీ ఇంజనీర్లను రంగంలోకి దించింది. దీంతో, నెలల వ్యవధిలోనే కంపెనీ ర్యాంకు మెరుగుపడింది. అంతర్జాతీయ మీడియా కథనాల ప్రకారం, గత మూడేళ్లల్లో ఫోర్డ్ 350 మంది అనుభవజ్ఞులైన ఇంజనీర్లను క్వాలిటీ కంట్రోల్ చెక్స్ కోసం నియమించుకుంది. వీరిలో కొందరు మాజీ ఉద్యోగులు కూడా ఉన్నారు. ఏఐపై అతిగా ఆధారపడ్డామని కంపెనీ సీనియర్ అధికారులు కూడా అంగీకరించారు. ఏళ్ల తరబడి అనుభవాన్ని గడించిన ఇంజనీర్లను పక్కనపెట్టడం పొరపాటేనని అన్నారు. ఏఐ సామర్థ్యాల గురించి అతిగా ఊహించుకున్నామని ఫోర్డ్ వైహికిల్ హార్డ్‌వేర్ విభాగం వైస్ ప్రెసిడెంట్ ఛార్ల్స్ పూన్ వ్యాఖ్యానించారు. 'ఏఐని, డిజైన్ అవసరాలను అనుసంధానిస్తే మంచి నాణ్యత గత ఉత్పత్తులు వస్తాయని పొరపాటున అనుకున్నాము' అని ఆయన అన్నారు. ఎలాంటి సమాచారంతో శిక్షణ ఇచ్చామన్న దానిపైనే ఏఐ సమర్థత ఆధారపడి ఉంటుందని ఆయన అన్నారు. అయితే, ఏఐ ఒక అద్భుత సాధనమని కూడా ఆయన అంగీకరించారు. ఎన్నో ఏళ్ల పాటు సంస్థలో పనిచేసిన ఇంజనీర్ల అనుభవాన్ని సేకరించి రికార్డు చేయడంలో తాము చేయవల్సినంత చేయలేదని అంగీకరించారు. ఈ నేపథ్యంలో ఏఐతో సాధ్యం కాని పనులకు మళ్లీ ఇంజనీర్ల నియామకాన్ని చేపడుతున్నట్టు చెప్పారు. ఇలా మళ్లీ విధుల్లోకి చేరిన సీనియర్ ఇంజనీర్లు యువ సిబ్బందికి, ఏఐకి శిక్షణ ఇవ్వడంలో తోడ్పాటునందిస్తున్నారు.

# విద్యుత్ ఉద్యోగుల సేవలు అభినందనీయం

**- ఉద్యోగుల సన్మాన సభలో సీఎం డీకే శివకుమార్**
**- ఉద్యోగుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని హామీ**
**- విద్యుత్ రంగం రాష్ట్ర అభివృద్ధికి వెన్నెముక అని వ్యాఖ్య**



**బెంగళూరు, జూన్ 29 మీడియా టుడే**
కర్ణాటక విద్యుత్ ప్రసార సంస్థ ఉద్యోగుల సంఘాలు సంయుక్తంగా బెంగళూరు ప్యాలెస్ గ్రౌండ్స్‌లో నిర్వహించిన సన్మాన సభలో కర్ణాటక ముఖ్యమంత్రి డీకే శివకుమార్ పాల్గొన్నారు. ఇంధన శాఖ మంత్రి కేజే జార్జ్‌తో కలిసి హాజరైన ఆయన, విద్యుత్ శాఖ ఉద్యోగుల సేవలను అభినందిస్తూ వారి సంక్షేమానికి ప్రభుత్వం ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడు తూ రాష్ట్ర అభివృద్ధిలో విద్యుత్ రంగం కీలక పాత్ర పోషిస్తోందన్నారు. ప్రజలకు నిరంతరాయంగా విద్యుత్ అందించడంలో ఉద్యోగుల అంకితభావం ప్రశంసనీయమని పేర్కొన్నారు. ఉద్యోగుల శ్రమ వల్లే పరిశ్రమలు, వ్యవసాయం, గృహ వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ సేవలు అందుతున్నాయని కొనియాడారు. ఉద్యోగుల సంక్షేమానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని సీఎం తెలిపారు. వారి సమస్యల పరిష్కారం, శాఖ బలోపేతం, మెరుగైన సేవా పరిస్థితుల కల్పనకు అవసరమైన చర్యలు కొనసాగిస్తామని హామీ ఇచ్చారు. శాఖ పురోగతిలో ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యుల పాత్ర కూడా ఎంతో ముఖ్యమని అన్నారు.సభకు హాజరైన ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు అందించిన ఘన స్వాగతానికి ముఖ్యమంత్రి కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వంపై ఉంచిన విశ్వాసానికి ధన్యవాదాలు తెలియజేస్తూ, ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు ఇదే అంకితభావంతో పనిచేయాలని ఉద్యోగులను కోరారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు కె. బాలరామ్, ఇంజనీర్ల సంఘం అధ్యక్షుడు సి. బసవన్నతో పాటు విద్యుత్ సరఫరా సంస్థల వివిధ సంఘాల ప్రతినిధులు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు. విద్యుత్ రంగ అభివృద్ధికి సంబంధించిన పలు అంశాలపై సమావేశంలో చర్చించారు. రాష్ట్ర అభివృద్ధిలో విద్యుత్ రంగం మరింత బలోపేతం కావాలంటే ప్రభుత్వం, అధికారులు, ఉద్యోగులు సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందని ముఖ్యమంత్రి డీకే శివకుమార్ పిలుపునిచ్చారు. ప్రజలకు నాణ్యమైన విద్యుత్ సేవలు అందించడంతో పాటు ఉద్యోగుల సంక్షేమాన్ని కూడా ప్రభుత్వం సమానంగా పరిగణిస్తుందని ఆయన స్పష్టం చేశారు.

# ఉపాధి హామీపై సీతక్క వినతి

**- గ్రామీణాభివృద్ధి మంత్రుల సమావేశంలో సీతక్క**
**- ఎంజీఎన్ఆర్ఈజీఎస్‌పై ప్రభావం చూపే నిబంధనలు సవరించాలని విజ్ఞప్తి**
**- పేదల ఉపాధి హక్కును పరిరక్షించాలని కేంద్రానికి లేఖ**



**న్యూఢిల్లీ, జూన్ 29: మీడియా టుడే**
కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ అధ్యక్షతన సోమవారం ఢిల్లీలో జరిగిన రాష్ట్ర గ్రామీణాభివృద్ధి మంత్రుల సమావేశంలో తెలంగాణ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి దనసరి సీతక్క పాల్గొన్నారు. ఈ సందర్భంగా జూలై 1, 2026 నుంచి అమల్లోకి రానున్న 'వీబీజీ రామ్ జీ' చట్టం వల్ల మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఎంజీఎన్ఆర్ఈజీఎస్)పై పడే ప్రభావంపై తెలంగాణ ప్రభుత్వ ఆందోళనలను కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ఈ అంశంపై కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రికి సీతక్క లేఖను అందజేశారు. కొత్త నిబంధనల కారణంగా ఉపాధి హామీ పథకం అమలులో ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉందని, గ్రామీణ పేదల జీవనోపాధిపై ప్రతికూల ప్రభావం పడకుండా తగిన మార్పులు చేయాలని ఆమె కోరారు. రాష్ట్రాల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుని విధాన నిర్ణయాలు చేయాలని విజ్ఞప్తి చేశారు.ఎంజీఎన్ఆర్ ఈజీఎస్ పథకం గ్రామీణ పేదలకు ఉపాధి కల్పించే రాజ్యాంగబద్ధమైన హక్కుగా కొనసాగాలని సీతక్క పేర్కొన్నారు. ఈ పథకం ద్వారా లక్షలాది నిరుపేద కుటుంబాలకు ఉపాధి లభిస్తోందని, గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు ఇది కీలక ఆధారమని తెలిపారు. కొత్త నిబంధనల వల్ల పేదలకు ఇబ్బందులు కలగకుండా కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. తెలంగాణ ప్రభుత్వం గ్రామీణాభివృద్ధికి అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని, ఉపాధి హామీ పథకం సమర్థవంతంగా అమలవడానికి అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటోందని సీతక్క వివరించారు. పథకంలో ఉన్న లోపాలను సరిదిద్దితే గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలు మరింత విస్తరిస్తాయని ఆమె అభిప్రాయపడ్డారు. సమావేశంలో వివిధ రాష్ట్రాల గ్రామీణాభివృద్ధి మంత్రులు తమ రాష్ట్రాల అనుభవాలు, సమస్యలను కేంద్రం దృష్టికి తీసుకెళ్లారు. గ్రామీణ ఉపాధి, మౌలిక సదు పాయాల అభివృద్ధి, పథకాల అమలు తదితర అంశాలపై విస్తృతంగా చర్చించారు. రాష్ట్రాల సూచనలను పరిగణనలోకి తీసుకుంటామని కేంద్ర మంత్రి హామీ ఇచ్చినట్లు సమాచారం. గ్రామీణ పేదల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని ఉపాధి హామీ పథకాన్ని మరింత బలోపేతం చేయాలని తెలంగాణ ప్రభుత్వం కేంద్రాన్ని కోరింది. గ్రామీణ ఉపాధి హక్కు నిరంతరాయంగా కొనసాగేందుకు అవసరమైన విధానపరమైన మార్పులు చేయాలని మంత్రి దనసరి సీతక్క సమావేశంలో విజ్ఞప్తి చేశారు.

# కృత్రిమ మేధా డిజిటల్ లెర్నింగ్ పై శిక్షణ



**మంథని జూన్ 29 (మీడియా టుడే):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "అన్నా – అక్క" మెంటర్షిప్ కార్యక్రమంలో భాగంగా సోమవారం మంథని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఉపాధ్యాయులు విద్యార్థులకు కృత్రిమ మేదా (ఏఐ) డిజిటల్ లెర్నింగ్ పై రెండు రోజుల శిక్షణా కార్యక్రమాన్ని కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ పరిషయ్య ప్రారంభించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో బిఏ, బీకాం, బీఎస్సీ ఐదో సెమిస్టర్, అలాగే బీకాం బి ఎఫ్ ఎస్ ఐ మూడో సెమిస్టర్ విద్యార్థులకు ఏఐ , డిజిటల్ లెర్నింగ్ పై రెండు రోజుల శిక్షణ ఇవ్వనున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "అన్నా – అక్క" మెంటర్ షిప్ కార్యక్రమం విద్యార్థులను భవిష్యత్తులో ఏర్పడే సవాళ్లను ఎదుర్కొనేందుకు సిద్ధం చేస్తుందని అన్నారు. నోడల్ ఆఫీసర్ కర్నాటి కృష్ణ మాట్లాడుతూ1 విద్యార్థులు కంప్యూటర్, సాంకేతిక నైపుణ్యాలను పెంపొందించ ుకునేందుకు ఏఐ ఎంతగానో దోహదపడుతుందని విద్యార్థులలో సృజనాత్మకత, సమస్య పరిష్కారసామర్థ్యం, డిజిటల్ లెర్నింగ్ వంటి నైపుణ్యాలను పెంపొందుతాయని పేర్కొన్నారు. రెండు రోజుల శిక్షణ పూర్తి చేసుకున్న విద్యార్థులు కమ్యూనిటీ ఎంగేజ్మెంట్ లో భాగంగా స్థానిక ప్రభుత్వ పాఠశాలలో ఆరు నుండి తొమ్మిది తరగతి విద్యార్థినీ విద్యార్థులకు ఏఐ డిజిటల్ లెర్నింగ్ పై పాఠాలను బోధించనున్నారు. ఈ కార్యక్రమంలో నోడల్ ఫ్యాకల్టీ మెంబర్ ముకుందం, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి డాక్టర్. లక్ష్మీనారాయణ, అధ్యాపకులు రజిత, శేఖర్, బోధనేతర సిబ్బంది దుర్గరాజు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

# స్థానికులపై ట్రాఫిక్ చలాన్ల భారం తగ్గించాలి

**ఉప్పల్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్కు ఇర్షాద్ ఖాన్ వినతిపత్రం**

**- ట్రాఫిక్ డైవర్షన్ కారణంగా ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని వెల్లడి**

**- తప్పుదారి చలాన్లను పునఃపరిశీలించాలని విజ్ఞప్తి**



**ఉప్పల్, జూన్ 29 (మీడియా టుడే ప్రతినిధి):** వరంగల్ హైవే ట్రాఫిక్ మళ్లింపు కారణంగా పిస్తా హౌస్ నుంచి మండే మార్కెట్ వరకు రోడ్డులో స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కాంగ్రెస్ నాయకుడు ఇర్షాద్ ఖాన్ (ఉప్పల్ ఖాన్) తెలిపారు. ఈ సమస్యపై సోమవారం ఉప్పల్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ నాగరాజును కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఇర్షాద్ ఖాన్ మాట్లాడుతూ.. పిస్తా హౌస్––మండే మార్కెట్ మార్గంలో సెయింట్ మార్ఫ్స్ హైస్కూల్, లిటిల్ ఫ్లవర్ హైస్కూల్ వంటి విద్యాసంస్థలు ఉన్నాయని, ప్రతిరోజూ విద్యార్థులను తీసుకెళ్లే తల్లిదండ్రులు ట్రాఫిక్ మళ్లింపులతో ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. సరైన మార్గదర్శకాలు లేకపోవడంతో కొందరు వాహనదారులు అనుకోకుండా తప్పుదారి మార్గాల్లో వెళ్తున్నారని, వారికి రూ. 1,200 నుంచి రూ. 1,400 వరకు చలాన్లు విధిస్తున్నారని పేర్కొన్నారు. కొంతమంది తల్లిదండ్రులకు వారానికి రెండు నుంచి నాలుగు చలాన్లు పడుతూ రూ. 4 వేల నుంచి రూ. 5 వేల వరకు జరిమానాలు అవుతున్నాయని, ఇది మధ్యతరగతి కుటుంబాలపై ఆర్థిక భారంగా మారుతోందని అన్నారు. ప్రజలు ఉద్దేశపూర్వకంగా నిబంధనలు ఉల్లంఘించడం లేదని, ట్రాఫిక్ మళ్లింపులపై స్పష్టమైన సమాచారం లేకపోవడం వల్లే ఈ పరిస్థితి ఏర్పడుతోందని తెలిపారు. స్థానికుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని తప్పుదారి చలాన్లను పునఃపరిశీలించాలని, అవసరమైన చోట ట్రాఫిక్ సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని, ప్రజలకు సరైన మార్గనిర్దేశం చేయాలని ఇర్షాద్ ఖాన్ కోరారు.

# పెండింగ్ కేసుల సత్వర పరిష్కారానికి సమన్వయంతో పనిచేయాలి

## జిల్లా ప్రధాన న్యాయమూర్తి బాకరాజు శ్రీనివాస రావు



**వనపర్తి జిల్లా మీడియా టుడే ప్రతినిధి సి రమేష్ రెడ్డి జూన్ 29** వనపర్తి జిల్లా నూతన జిల్లా న్యాయమూర్తిగా బాధ్యతలు స్వీకరించిన బాకరాజు శ్రీనివాసరావును జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీసు సునీతా రెడ్డి సోమవారం కోర్టు కార్యాలయంలోని ఆయన ఛాంబర్ లో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లాలో పెండింగ్లో ఉన్న కేసులను త్వరితగతిన పరిష్కరించేందుకు పరస్పర సమన్వయంతో పనిచేయాల్సిన అవసరంపై చర్చించారు. ముఖ్యంగా మహిళలు, చిన్నారులకు సంబంధించిన పోక్సో (గాజుహా) కేసుల విచారణను వేగవంతం చేసి, బాధితులకు సకాలంలో న్యాయం అందేలా ప్రత్యేక దృష్టి సారించాలని నిర్ణయించారు. జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణతో పాటు న్యాయవ్యవస్థ, పోలీసు శాఖ, జిల్లా యంత్రాంగం సమిష్టిగా పనిచేసి ప్రజలకు సమర్థవంతమైన సేవలు అందించేందుకు కృషి చేయాలని ఈ సందర్భంగా అభిప్రాయపడ్డారు. న్యాయమూర్తులు, ఇతర పోలీసు ఉన్నతాధికారులు, బార్ కౌన్సిల్ అధ్యక్షుడు కిరణ్ కుమార్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# గణితశాస్త్రంలో నరేందర్ సత్వాయికి పీహెచ్.డీ



**పటాన్ చెరు ప్రతినిధి, మీడియా టుడే, జూన్ 29 :** హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ సైన్స్, గణిత శాస్త్ర విభాగం పరిశోధక విద్యార్థి నరేందర్ సత్వాయి డాక్టరేట్ కు అర్హత సాధించారు. 'పారగమ్య సంకుచిత నాళికలలో నాన్–న్యూటోనియన్ ద్రవ ప్రవాహాల గణిత పరిశీలన'పై ఆయన అధ్యయనం చేసి, సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు. ఈ పరిశోధనకు మార్గదర్శనం వహిస్తున్న గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ గణిత శాస్త్ర విభాగం ప్రొఫెసర్ డాక్టర్ కె. మారుతీ ప్రసాద్ సోమవారం విడుదల చేసిన ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు. ఈ డాక్టరల్ పరిశోధన, సంకుచిత ధమనులలో రక్త ప్రవాహ గతి శాస్త్రాన్ని అర్థం చేసుకోవడానికి, హృదయ సంబంధ వ్యాధులపై వాటి ప్రభావాలను తెలుసుకోవడానికి గణిత నమూనాలను అభివృద్ధి చేయడంపై దృష్టి పెడుతుందని తెలియజేశారు. ఈ పరిశోధన వివిధ నాన్–న్యూటోనియన్ ద్రవ నమూనాలను పరిశీలిస్తుందని, రక్త ప్రవాహ లక్షణాలపై ధమని పారగమ్యత, అయస్కాంత క్షేత్రాలు, ఉష్ణ వికిరణం, నాళ స్థితిస్థాపకత వంటి కారకాల ప్రభావాన్ని విశ్లేషిస్తుందని వెల్లడించారు. ఈ పరిశోధన ఫలితాల ఆధారంగా హృదయ సంబంధ వ్యాధులపై మెరుగైన అవగాహన కలుగుతుందని, రోగ నిర్ధారణ విశ్లేషణ, చికిత్స ప్రణాళిక, బయోమెడికల్ పరికరాల అభివృద్ధికి విలువైన అంతర్దృష్టులను అందిస్తుందని వివరించారు. డాక్టర్ నరేందర్ సిద్ధాంత వ్యాసం పీహెచ్.డీ. పట్టాకు అర్హత సాధించడం పట్ల గీతం హైదరాబాదు అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, స్కూల్ ఆఫ్ సైన్స్ డైరెక్టర్ డాక్టర్ ఎం.రెజా, గణిత, గణాంక శాస్త్ర విభాగాధిపతి డాక్టర జాదవ్ గణేష్, పలు విభాగాల అధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది తదితరులు అభినందించినట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# మాస్టారు యూనిఫామ్‌లో స్కూల్‌కు రాక

## విద్యార్థులకు సమానత్వ సందేశం





**మీడియా టుడే (మహబూబాబాద్ జిల్లా జూన్ 29)** ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పనిచేస్తూ, విద్యార్థులతో సమానంగా మెలగాలని ఒక ఉపాధ్యాయుడు తీసుకున్న వినూత్న నిర్ణయం అందరినీ ఆకట్టుకుంటోంది. మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలంలోని పాటి మీదిగూడెం ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్న డాక్టర్ వి. గోపీనాథ్ విద్యార్థులు ధరించే యూనిఫామ్‌ను తానే ధరించి పాఠశాలకు హాజరవుతూ ఆదర్శంగా నిలుస్తున్నారు. మాస్టారు యూనిఫామ్‌లో స్కూల్‌కు రావడం చూసిన విద్యార్థులు మొదట ఆశ్చర్యానికి గురయ్యారు. అయితే అనంతరం ఆయన ఉద్దేశాన్ని తెలుసుకుని ఆనందం వ్యక్తం చేశారు. విద్య అనేది కేవలం అక్షరాలకే పరిమితం కాకుండా సమానత్వం, గౌరవం, నమ్మకం వంటి విలువలను కూడా నేర్పాలని గోపీనాథ్ తెలిపారు. "విద్యలో కొంత వెనుకబడినా పరవాలేదు, కానీ ఆశ మాత్రం ముందుండాలి. పిల్లలు మనం చేసే పనులను చూసి నేర్చుకుంటారు" అని ఆయన అన్నారు. ప్రభుత్వ పాఠశాల పిల్లలు తమ పాఠశాలపై గర్వపడేలా చేయాలనే లక్ష్యంతో వారానికి కనీసం రెండు సార్లు యూనిఫామ్ ధరిస్తున్నట్లు వివరించారు. ఈ వినూత్న చర్యను పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సుమలత ప్రశంసించారు. గ్రామ ప్రజలు కూడా మాస్టారు చర్యను అభినందిస్తూ సంబరపడుతున్నారు. డాక్టర్ గోపీనాథ్ చూపుతున్న ఈ ప్రత్యేకత ఇతర ఉపాధ్యాయులకు కూడా ఆదర్శంగా నిలుస్తుందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వానికి కాలం చెల్లినట్లే

**పటాన్ చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి..**

**భానూరు గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ భారీ ర్యాలీ**



**పటాన్ చెరు ప్రతినిధి, మీడియా టుడే, జూన్ 29 :** కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో అధికారం చేపట్టి రెండున్నర సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ.. ప్రజలకు ఇచ్చిన అమలు చేయడంలో ఘోరంగా విఫలమైందని పటాన్ చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి విమర్శించారు. పటాన్ చెరు మండలం భానూరు గ్రామంలో ఇటీవల బిఆర్ఎస్ పార్టీలో చేరిన గ్రామ పంచాయతీ వార్డ్ సభ్యులు ప్రవళిక నరేందర్ ఆధ్వర్యంలో చేపట్టిన ర్యాలీకి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అరచితలో స్వర్గం చూపించి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ నిజస్వరూపాన్ని ప్రజలు గమనిస్తున్నారని.. అతి త్వరలో ప్రజలు గుణపాఠం చెప్పడం ఖాయమని అన్నారు. ప్రభుత్వం సహకరించక పోయిన నియోజకవర్గం అభివృద్ధి పథంలో ముందుకు తీసుకొని వెళ్తున్నామని తెలిపారు. కార్యకర్తలను గుండెల్లో పెట్టుకొని చూసుకుని ఏకైక పార్టీ బీఆర్ఎస్ అని.. ప్రతి కార్యకర్త పార్టీ పటిష్టతకు కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు దశరథ్ రెడ్డి, వెంకట్ రెడ్డి, శ్యాంసుందర్ రెడ్డి, శ్రీనివాస్, సాగర్, శివయ్య, నాగేష్, మధు, రవి, సత్తయ్య, మాణిక్యం, భారీ సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆటో చోరీ కేసును ఛేదించిన పోలీసులు

## - నిందితుడి అరెస్ట్.. ఆటో స్వాధీనం



**అశ్వారావుపేట, జూన్ 26 (మీడియా టుడే):** అశ్వారావుపేట పోలీస్ స్టేషన్ పరిధిలో ఇటీవల జరిగిన ఆటో చోరీ కేసును పోలీసులు వేగంగా ఛేదించి నిందితుడిని అరెస్ట్ చేశారు. చోరీకి గురైన ఆటోను స్వాధీనం చేసుకుని నిందితుడిని రిమాండ్‌కు తరలించినట్లు అశ్వారావుపేట సీఐ నాగరాజు తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఈ నెల 23న శ్రీ శ్రీ ఫంక్షన్ హాల్ ఎదురుగా రోడ్డుపక్కన పార్క్ చేసి ఉంచిన ఏపీ 39 వీఏ 1713 నంబరు గల ఆటోను గుర్తుతెలియని వ్యక్తులు అపహరించారు. ఈ ఘటనపై అబ్బుగూడెం గ్రామానికి చెందిన మహంకాళి వెంకటేష్ ఫిర్యాదు మేరకు అశ్వారావుపేట ఎస్ఐ టి. యయాతి రాజు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. దర్యాప్తులో భాగంగా సత్తుపల్లి మండలానికి చెందిన షేక్ రహీమ్ (తండ్రి: జానీ)ఆటో చోరీ చేసినట్లు గుర్తించి అతడిని అరెస్ట్ చేశారు. అతని వద్ద నుంచి చోరీకి గురైన ఆటోను స్వాధీనం చేసుకుని, నిందితుడిని కోర్టులో హాజరుపర్చి రిమాండ్‌కు తరలించారు. ఈ కేసును త్వరితగతిన ఛేదించిన అశ్వారావుపేట ఎస్సై యయాతి రాజు, అదనపు ఎస్సై దేవ్ సింగ్‌తో పాటు పోలీసు సిబ్బందిని సీఐ నాగరాజు అభినందించారు.

# తవ్వకాల్లో బయటపడ్డ మహా వీరుడి విగ్రహం



**నిర్మల్: దిలావర్పూర్ మండలం మీడియా టుడే** పురాతన విగ్రహాలు ఉన్నాయన్న సమాచారం మేరకు దిలావర్పూర్ లోని నడుకుడ పోశెట్టి ఇంటి పక్కన ఉన్న తోట బావిలో జేసీబి తో ఆదివారం తవ్వకాలు జరిపారు. ఈ తవ్వకాల్లో పురాతన మహా వీరుడి విగ్రహం బయటపడింది. ఇది మహావీరుడి కి చెందిన వీరగల్లు విగ్రహమని ఇది కొన్ని వందల ఏళ్ల నాటిది అనిభావిస్తున్నట్లు గ్రామం లోని ఉపాధ్యాయులు అన్వేష్ రెడ్డి , అనిల్ పరిశీలించి తెలిపారు.

# రెండు రోజులు ధర్నాలు, ర్యాలీలు, రాస్తారోకోలు నిషేధం

## -పోలీస్ కమిషనర్ సాయి చైతన్య వెల్లడి



**మీడియా టుడే ప్రతినిధి నిజామాబాద్ జిల్లా జూన్ 29 :** నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో తేది: 29 జూన్ మరియు తేది 30 జూన్ లో బంద్ కాల్ మరియు ధర్నాలు , ర్యాలీలు , రాస్తారోకోలు నిషేధం గలదు. ఆర్మూర్ పట్టణంలో ప్రజాశాంతికి ఎక్కడ ఎలాంటి భంగం కలగడం ముందస్తు జాగ్రత్తలు భాగంగా పోలీస్ శాఖ తరపున కట్టుదిట్టమైన భద్రతా చర్యలు తీసుకున్నట్లు నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య, తెలిపారు. ఆర్మూర్ పట్టణంలో సెక్షన్ 163 బి.ఎన్.ఎస్.ఎస్ పాత సెక్షన్ 144 సి.ఆర్.పి.సి అమలులో ఉంటుందని వెల్లడించారు. ఈ ఉత్తర్వుల ప్రకారం ఆర్మూర్ పట్టణంలో 5 గురికి మించి గుంపులుగా తిరగడం నిషేధం. ఆర్మూర్ లో ప్రశాంత వాతావరణం నెలకొల్పేందుకు తేది: 29 జూన్ నాడు ఉదయం 6 గంటల నుండి తేది : 30 జూన్ సాయంత్రం 5 గంటల వరకు ఆర్మూర్ పట్టణంలో సెక్షన్ 163 బి.ఎన్.ఎస్.ఎస్ పాత సెక్షన్ 144 సి.ఆర్.పి.సి అమలులో ఉంటుందని వెల్లడించారు. ఆర్మూర్ పట్టణంలో అనుమానాస్పద వ్యక్తులపై నిఘా ఉంచుతామని పోలీస్ కమిషనర్ తెలిపారు. ఈ నిబంధనలను ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పోలీస్ కమిషనర్ హెచ్చరించారు.

# మంథనిలో ఘనంగా వటసావిత్రి పూర్ణిమ వేడుకలు

## - సంప్రదాయ బద్ధంగా పూజలు నిర్వహించిన మహిళలు



**మంథని జూన్ 29 (మీడియా టుడే) :** ప్రతి సంవత్సరం నిజ జ్యేష్ఠ మాసం శుక్ల పక్షం రోజున శుద్ధ పౌర్ణమి తిథి సందర్భంగా సోమవారం మంథని పట్టణంలోని అన్ని వీధులలో వట సావిత్రి పౌర్ణిమి వేడుకలు మహిళలు ఘనంగా, సంప్రదాయ బద్ధంగా నిర్వహించారు. ఈ పండుగ రోజున మహిళలు విష్ణుమూర్తి అవతారమైన మర్రిచెట్టును భక్తిశ్రద్ధలతో పూజిస్తారు. జేష్ట నక్షత్రంతో చంద్రునితో కూడి ఉండే పర్వదినమును జేష్ఠ పూర్ణిమ గా అభివర్ణిస్తారు. సీత యజ్ఞం పేరుతో ఈ పండుగ జరుపుకునే ఆచారం ఉండేదని విష్ణు పురాణంలో వెల్లడించబడింది. అలాగే గ్రామీణ ప్రాంతాల్లో ఈ పర్వదినం రోజున ఎడ్లు, నాగలి, ఇతర వ్యవసాయ పనిముట్లను పూజిస్తారు. మర్రి చెట్టుకు 108 దారంతో చుట్టి అలంకరించి పూజిస్తారు. అనంతరం మహిళలు ఒకరికొకరు వాయినాలు ఇచ్చిపుచ్చుకుంటారు. ఈ పౌర్ణమి రోజున పద్మ పురాణ గ్రంథం దానం చేయడం వల్ల అశ్వమేధ యాగ చేసిన ఫలితం దక్కుతుందని శాస్త్రాల్లో వెల్లడించబడింది.

# వెంకటాపురం గ్రామంలో అంగరంగ వైభవంగా శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు






**మీడియా టుడే వలిగొండ జూన్ : 29** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని వెంకటాపురం గ్రామంలో వెలిసిన ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీ మత్స్యగిరి లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం అనుబంధ ఆలయమైన శ్రీ వెంకటేశ్వరస్వామి దేవాలయం–వెంకటాపురం యందు నిర్వహిస్తున్న బ్రహ్మోత్సవాలలో భాగంగా సోమవారం రోజు ఉ. 8.00 గం. లకు అంకురార్పణహోమం మ. 12.00గం. లకు ధ్వజారోహణం (గరుడ ముద్ద) నిర్వహించ డమైనదని కార్యనిర్వహణాధికారి కొత్తపల్లి వెంకటయ్య గ్రేడ్--I అధికారి ఒక ప్రకటనలో తెలియచేశారు. ఈ కార్యక్రమాలలో దేవస్థానం కార్యనిర్వహణాధికారి కొత్తపెల్లి వెంకటయ్య, గ్రామ సర్పంచ్ కర్నేకంటి కళమ్మ యాదయ్య, గ్రామ పంచాయతి సెక్రటరి శ్రీశైలం, శ్రీమచ్చరి లక్ష్మీనరసింహస్వామిదేవస్థానం మాజీ చైర్మన్ కొమ్మారెడ్డి నరేష్ కుమార్ రెడ్డి, గ్రామ ఉప సర్పంచ్, వార్డ్ మెంబర్లు, గ్రామపెద్దలు భక్తులు పాల్గొన్నారు.

## ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియలో ప్రతి బీఎల్ఓ బాధ్యతాయుతంగా వ్యవహరించి, ప్రజలకు ఎన్యూమరేషన్ ఫారాల నింపే విధానంపై పూర్తి అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి సూచించారు.



**వనపర్తి జిల్లా మీడియా టుడే ప్రతినిధి సి రమేష్ రెడ్డి జూన్ 29** సోమవారం వనపర్తిలోని 23వ వార్డులో ప్రత్యేక ఓటరు జాబితా సవరణ ప్రక్రియలో భాగంగా ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీ ప్రక్రియను జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయికి వెళ్లి పరిశీలించారు. ఈ సందర్భంగా బూత్ లెవల్ అధికారుల (బీఎల్ఓలు) పనితీరును పరిశీలించిన కలెక్టర్, ప్రతి ఇంటికి వెళ్లి ఎన్యూమరేషన్ ఫారాలను అందజేయడంతో పాటు, ఓటర్లకు ఫారాలను ఎలా సక్రమంగా పూరించాలో స్పష్టంగా వివరించాలని సూచించారు. ప్రజలకు ఎలాంటి సందేహాలు ఉన్నా ఓర్పుతో నివృత్తి చేసి, అవసరమైన పత్రాలపై అవగాహన కల్పించాలని ఆదేశించారు. అలాగే, ఎన్యూమరేషన్ ప్రక్రియను పారదర్శకంగా, నిర్దేశిత గడువులో పూర్తి చేయాలని, అర్హులైన ప్రతి ఓటరికి ఫారం అందేలా చర్యలు తీసుకోవాలని బీఎల్ఓలకు సూచించారు. ఓటరు జాబితా ఖచ్చితత్వానికి ఈ ప్రత్యేక సవరణ ప్రక్రియ ఎంతో కీలకమని, అధికారులు బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని కలెక్టర్ తెలిపారు. ఆర్డీవో సుబ్రహ్మణ్యం, తహసిల్దార్ రమేష్ రెడ్డి, బి ఎల్ వో, ఇతర అధికారులు తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

# వెంకటాపూర్‌లో ఎస్ఐఆర్ ఇమిగ్రేషన్ ఫార్మ్స్ అందజేత



**బాలాపూర్ మండల్ (మీడియాటుడే రిపోర్టర్ ) జూన్ 29,** మహేశ్వరం నియోజకవర్గం, జీహెచ్ఎంసీ బాలాపూర్ 62వ డివిజన్ పరిధిలోని వెంకటాపూర్ గ్రామంలో నిర్వహించిన ఎస్ఐఆర్ ఇమిగ్రేషన్ ఫార్మ్స్ అందజేత కార్యక్రమంలో సిల్వేరి సాంబశివ పాల్గొన్నారు. ఈ సందర్భంగా బీఎల్ఓ కాల్వ శ్రీకాంత్, బీఎల్ఏ కడారి సురేష్ యాదవ్ సమక్షంలో శానవాస్ ఖాన్ కుటుంబ సభ్యులకు ఇమిగ్రేషన్ ఫార్మ్స్ అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు. ప్రజలకు అవసరమైన సేవలు అందేలా సంబంధిత కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహించాలని ఈ సందర్భంగా తెలిపారు.

మీడియా టుడే

మంగళవారం, జూన్ 30, 2026

## బంగారు మైసమ్మ అమ్మవారి ఆశీస్సులు అందరికీ ఉండాలి

### ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**బాపట్ల కృష్ణమోహన్, మీడియా టుడే, జూన్ 29:** రామంతాపూర్ ఆర్టీసీ కాలనీలోని శ్రీ బంగారు మైసమ్మ దేవాలయం 19వ వార్షికోత్సవ మహోత్సవాల్లో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పాల్గొన్నారు. బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు పసుల ప్రభాకర్ రెడ్డి ఆహ్వానం మేరకు హాజరైన ఎమ్మెల్యే, అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీస్సులు పొందారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక ప్రజలు ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, బంగారు మైసమ్మ అమ్మవారి కృపాకటాక్షాలు ప్రజలందరిపై ఉండాలని, రాష్ట్రంలో సుఖశాంతులు, ఆయురారోగ్యాలు, ఐశ్వర్యాలు వెల్లివిరియాలని ఆకాంక్షించారు. ఆలయాలు మన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకలని, ఇటువంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజంలో ఐక్యతను, భక్తి భావాన్ని పెంపొందిస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, భక్తులు మరియు స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సింగరేణి అధికారుల రిలే నిరాహార దీక్ష.

**- పే అప్‌గ్రేడేషన్, పీఆర్‌పీ బకాయిల విడుదలకు సీఎంఓఏఐ డిమాండ్**




**మణుగూరు, జూన్ 29 (మీడియా టుడే):** సింగరేణి అధికారులకు కోల్ ఇండియాలో అమలవుతున్న పే అప్‌గ్రేడేషన్‌ను తక్షణమే అమలు చేయాలని, గత రెండేళ్లకు సంబంధించిన పర్‌ఫార్మెన్స్ రిలేటెడ్ పే బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ అఖిల భారత కోల్ మైన్స్ ఆఫీసర్స్ అసోసియేషన్ మణుగూరు శాఖ ఆధ్వర్యంలో సోమవారం రిలే నిరాహార దీక్షలు ప్రారంభమయ్యాయి. పలుమార్లు యాజమాన్యానికి వినతిపత్రాలు సమర్పించినప్పటికీ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోలేదని సంఘ నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నెల 13వ తేదీ వరకు రిలే నిరాహార దీక్షలు కొనసాగుతాయని, అప్పటికీ సమస్యలు పరిష్కారం కాకపోతే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేసి ప్రత్యక్ష కార్యాచరణ చేపడతామని హెచ్చరించారు. తొలి రోజు రిలే నిరాహార దీక్షలో సంఘం ముఖ్య కార్యదర్శి మదన్ నాయక్, రమణారెడ్డి, రామ్ శంకర్, శోభన్ బాబు, సాయిల సురేష్ కుమార్, సర్వర్ నభి, కిషన్ రామ్, తోలం మధుసూదన్, డి. రమేష్ బాబు, సుదర్శన్ రెడ్డి, సీతారాం బాబు, జె. శ్రీనివాసరావు, నరసింహారావు, కృష్ణమూర్తి తదితర అధికారులు పాల్గొన్నారు. అధికారులు తమ న్యాయమైన హక్కులు సాధించే వరకు పోరాటం కొనసాగుతుందని సంఘ నాయకులు స్పష్టం చేశారు.

## ఓటర్లకు దరఖాస్తుల అందజేత

### అవగాహన కల్పించిన బీజేపీ నాయకులు ఈర్ల రాజు ముదిరాజ్



**అమీన్ పూర్ ప్రతినిధి, మీడియా టుడే, జూన్ 29 :** పటాన్ చెరు నియోజకవర్గం అమీన్ పూర్ మండలం పరిధిలోని కిష్టారెడ్డిపేట్, పటేల్‌గూడ ప్రాంతాల్లో ఎస్ఐఆర్ ఓటర్ లిస్ట్ కార్యక్రమం నిర్వహించారు. అమీన్ పూర్ బీజేపీ మండల అధ్యక్షులు ఈర్ల రాజు ముదిరాజ్ ఆధ్వర్యంలో వివిధ కాలనీల్లో పర్యటించి ఓటర్లకు ఎస్ఐఆర్ ఓటర్ లిస్ట్ అప్లికేషన్లను పంపిణీ చేశారు. ఓటర్లు తమ వివరాలను పరిశీలించుకుని అవసరమైన సవరణలు, మార్పులు ఉంటే దరఖాస్తుల ద్వారా నమోదు చేసుకోవాలని సూచించారు. ఇంటింటికీ వెళ్లి ఓటర్లకు వివరాలు తెలిపిన బీఎల్‌ఏలుబీఎల్‌ఓలు, బీఎల్‌ఏ-2లతో కలిసి కాలనీల్లో పర్యటించిన నాయకులు ఓటర్ జాబితా సవరణపై ప్రజలకు అవగాహన కల్పించారు. అర్హత ఉన్న ప్రతి ఓటరు తమ ఓటు హక్కును సక్రమంగావినియోగించుకునేలా ఓటర్ జాబితాలో వివరాలు సరిగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఎల్‌ఏ-2 సముద్రాల రాకేష్, బీఎల్‌ఏ-2 రాజ్ కుమార్, బీఎల్‌ఓ జనార్ధన్, బీజేపీ నాయకులు నిరంజన్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ఉత్తమ క్లబ్ అవార్డు అందుకున్న పిట్లం లయన్స్ క్లబ్



**మీడియా టుడే కామారెడ్డి జిల్లా పిట్లం, జూన్ 29:** పిట్లం లయన్స్ క్లబ్‌కు జిల్లా స్థాయి ఉత్తమ క్లబ్ అవార్డు లభించింది. ఆదివారం సాయంత్రం హైదరాబాద్‌లో నిర్వహించిన జిల్లా స్థాయి అవార్డుల ప్రదానోత్సవంలో రూరల్ విభాగంలో ఈ ప్రతిష్ఠాత్మక అవార్డును క్లబ్ అందుకుంది. కంటి వైద్య శిబిరాల నిర్వహణ, పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పన, పేద విద్యార్థుల ఉన్నత విద్యకు ఆర్థిక సహాయం, సామాజిక అవగాహన కార్యక్రమాల నిర్వహణ వంటి సేవా కార్యక్రమాలను గుర్తించి ఈ అవార్డును ప్రదానం చేశారు. అదే కార్యక్రమంలో వ్యక్తిగత విభాగంలోనూ పిట్లం లయన్స్ క్లబ్ సభ్యులు విశిష్ట గుర్తింపు పొందారు. జిల్లా ఉత్తమ రీజియన్ చైర్మన్‌గా అనితా రెడ్డి, ఉత్తమ రీజియన్ కోఆర్డినేటర్‌గా మర్గల వేణు, ఉత్తమ అధ్యక్షుడిగా మున్నూరు నారాయణ అవార్డులు అందుకున్నారు. ఈ సందర్భంగా అవార్డు గ్రహీతలను లయన్స్ క్లబ్ సభ్యులు, ప్రజాప్రతినిధులు, స్థానిక ప్రముఖులు అభినందిస్తూ, భవిష్యత్తులో కూడా ఇదే సేవా స్ఫూర్తితో ప్రజలకు మరింత సేవలందించాలని ఆకాంక్షించారు.

## చిల్లర్గి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ప్రీ-ప్రైమరీ తరగతుల ప్రారంభం



**మీడియా టుడే కామారెడ్డి జిల్లా పిట్లం, జూన్ 29:** పిట్లం మండలంలోని చిల్లర్గి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో సోమవారం పూర్వ ప్రాథమిక (ప్రీ-ప్రైమరీ) తరగతులను ఘనంగా ప్రారంభించారు. గ్రామ సర్పంచ్ శ్రీమతి రాధా మురళీధర్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై తరగతి గదిని ప్రారంభించి జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం చిన్నారులకు అక్షరాభ్యాస కార్యక్రమాన్ని నిర్వహించి వారి విద్యాభ్యాసానికి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ చిన్నారులకు నాణ్యమైన విద్యను అందించడంలో ప్రీ-ప్రైమరీ విద్య కీలకమని, ప్రభుత్వ పాఠశాలల్లో అందుబాటులో ఉన్న సౌకర్యాలను తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సయ్యద్ హుస్సేన్, మండల విద్యాశాఖ అధికారి దేవి సింగ్, రాంపూర్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు శ్రీలత, ప్రాథమిక పాఠశాల ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయులు విట్టల్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చిల్లర్గి ప్రధానోపాధ్యాయులు హరిసింగ్, ఉపాధ్యాయులు గంగాధర్, నవీన్, హన్మండ్లు, హెమ్‌సింగ్, ఇన్‌స్ట్రక్టర్ భాగ్య, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## సొంత గ్రామం పై మమకారంతో లక్షలాది రూపాయల ఖర్చు చేస్తున్న

# వ్యాపారవేత్త ఇల్లూరు బాల వెంకటరమణ గుప్తా



**గద్వాల జిల్లా మీడియా ప్రతినిధి జీ నాగరాజు (జూన్ 29)** జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ తాలూకా పరిధిలోని లింగన్వాయ్ గ్రామానికి చెందిన బాల వెంకటరమణ గుప్తా వ్యాపార నిమిత్తం కుటుంబ సభ్యులతో కలిసి హైదరాబాద్ నగరంలో నివసిస్తున్నారు. తన సొంత గ్రామమైన లింగన్నవాయి గ్రామానికి తన వంతు సహాయంగా గ్రామ అభివృద్ధికి సహాయ సహకారాలు అందించడమే కాకుండా గ్రామాన్ని దత్తతగా స్వీకరించి గత కొన్ని సంవత్సరాలుగా గ్రామంలో పేద విద్యార్థులు విద్యనభ్యసించేందుకు దూరం కాకూడదనే ఉద్దేశంతో విద్యార్థులకు తన వంతు సహాయంగా వారి ఫీజులను చెల్లిస్తూ ఉన్నత విద్యను ప్రోత్సహించి వారు ఆర్థికంగా స్థిరపడేందుకు సహాయ సహకారాలు అందిస్తున్నట్లు గ్రామ పెద్దలు తెలిపారు. బాల వెంకటరమణ గుప్తా సహాయ సహకారాలతో ఉన్నత విద్యను అభ్యసించిన గ్రామానికి చెందిన ఒక విద్యార్థి అమెరికాలో స్థిరపడి ఉన్నత స్థాయికి ఎదిగినట్లు వారు తెలిపారు. లింగన్వాయి గ్రామంలో విద్యుత్ సమస్య కొరతను తీర్చేందుకు రైతు కమిటీ బృందం సభ్యులు గత కొంతకాలంగా రాజకీయ నాయకులను అధికారులను సంప్రదించగా గ్రామంలో విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణానికి స్థలము అవసరమవుతుందని అధికారులు తెలుపగా ఈ విషయాన్ని రైతు కమిటీ బృందము ఇల్లూరు బాల వెంకటరమణ గుప్త దృష్టికి తీసుకెళ్లడంతో తన గ్రామానికి ఎల్లవేళల సహాయ సహకారాలు అందించే ఆయన తన సొంత పొలం 1/2 అర ఎకరం పొలాన్ని విద్యుత్ శాఖ అధికారులకు గ్రామస్తుల ద్వారా రిజిస్ట్రేషన్ చేయించడం జరిగిందని రైతు సంఘం కమిటీ సభ్యులు తెలిపారు. స్థలం కేటాయించడంతో విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణానికి రెండున్నర కోట్ల రూపాయల నిధులు మంజూరైనట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా సుమారు 15 లక్షల రూపాయల విలువచేసే భూమిని ఉచితంగా గ్రామానికి అందజేసిన బాల వెంకటరమణ గుప్తకు రైతు సంఘం అధ్యక్షులు బి చిన్నయ్య ఉపాధ్యక్షులు ఎం రామచంద్రుడు ఏ జయరాములు కోశాధికారి వినయ్ కుమార్ గౌడ్ నాగరాజు గ్రామ పెద్దలు సింగసాని శ్రీనివాస చంద్రశేఖర్ రెడ్డి గుర్రం నాగిరెడ్డి గ్రామ పెద్దలు రైతులు ప్రత్యేక అభినందనలు తెలిపారు

## ఊటూర్ జడ్పీ పాఠశాలలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**మానకొండూర్ జూన్ 29 :( మీడియా టుడే న్యూస్)** కరీంనగర్ జిల్లా మానకొండూరు మండల లోని ఊటూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదోవ తరగతి బ్యాచ్ 2006-07 పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా జరిగింది. సుదీర్ఘ కాలం తర్వాత ఒకే వేదికపైకి చేరిన పాత మిత్రులు ఒకరినొకరు ఆలింగనం చేసుకుని, చిన్ననాటి మధుర జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులు రాంకుమార్, నరసింహారెడ్డి, ఆంజనేయులు, శ్రీనివాస్, సుధా చందర్, శ్రీవాణి, అరుణ, రమ, సాయిలు, రజినీకాంత్ రెడ్డి లకు ఘనంగా సన్మానించారు. ఈ ప్రభుత్వ పాఠశాలలో చదువుకొని విదేశాలు వెల్లిన వారు ఉన్నారు, ప్రభుత్వ, ప్రైవేట్ ఉద్యోగాలు సాధించిన వారు అలాగే వివిధ రంగాలలో స్థిరపడ్డవాళ్ళు ఉన్నారు , ఇంకా భవిష్యత్తులో ఉన్నతమైన స్థానంలో ఉండాలని గురువులు కొనియాడారు. ఈ కలయిక అందరిలోనూ ఎనలేని ఆనందాన్ని నింపింది. ఈ కార్యక్రమంలో లావణ్య, స్వర్ణలత, సృజన, సంధ్య సాధన,పద్మ లావణ్య నిరోషా,సాగర్, నాగరాజ్,రాకేష్,వేణు,వెంకటేష్, సతీష్,ప్రశాంత్,సాయి క్రిష్ణ ,శ్రీనివాస్ ,మధు,రాజ్ కుమార్,,మోహన్ , పవన్, మధు మహిపాల్, కుమార్, మహేందర్, సురేష్, నరేష్,మధు తదితరులు పాల్గొన్నారు




## కేజీబీవీ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన డీఈఓ. డి. వాసంతి

**- నలుగురు ఉపాధ్యాయుల గైర్హాజరుపై ఆగ్రహం.**

**- హాజరు పెంచడంతో పాటు విద్యా నాణ్యతపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశం.**



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో వాసు,జూన్ 29(మీడియా టుడే):** జిల్లా విద్యాశాఖ అధికారి వాసంతి బూర్గంపహాడ్ మండలంలోని కేజీబీవీ బూర్గంపాడును ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు, ఉపాధ్యాయుల హాజరును ఫేస్ రికగ్నిషన్ సిస్టమ్ (ఎఫ్ఆర్ఎస్) ద్వారా పరిశీలించారు. తనిఖీలో నలుగురు ఉపాధ్యాయులు గైర్హాజరుగా ఉన్నట్లు గుర్తించి, మూడు రోజుల్లోగా వివరణ సమర్పించాలని సంబంధిత సిబ్బందిని ఆదేశించారు. అనంతరం కొత్త అడ్మిషన్ల పరిస్థితిని సమీక్షించిన డీఈఓ, విద్యార్థుల నమోదును మరింత పెంచేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. వంటశాల, ఆహార సరుకుల నిల్వ, వంటగది, మరుగుదొడ్లు, పాఠశాల పరిసరాలను పరిశీలించి పరిశుభ్రతకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. తరగతి గదులను సందర్శించి విద్యార్థులతో ముచ్చటించిన డీఈఓ వారి అభ్యసన సామర్థ్యాలను పరిశీలించారు. ఖాన్ అకాడమీ, ఫిజిక్స్ వాలా వంటి డిజిటల్ విద్యా వేదికలను సద్వినియోగం చేసుకొని విద్యా నైపుణ్యాలను మెరుగుపరుచుకోవాలని విద్యార్థులకు సూచించారు. ప్రతిరోజూ క్రమం తప్పకుండా పాఠశాలకు హాజరై చదువుపై పూర్తి దృష్టి పెట్టాలని వారికి సూచించారు. ఒక వారం రోజుల్లో మరోసారి పాఠశాలను సందర్శిస్తానని, అప్పటికి ప్రతి విద్యార్థి క్రమం తప్పకుండా హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని సిబ్బందికి డీఈఓ ఆదేశించారు. విద్యార్థుల హాజరు, బోధన నాణ్యత, పాఠశాల నిర్వహణలో ఎలాంటి నిర్లక్ష్యం సహించబోమని స్పష్టం చేశారు. ఈ తనిఖీలో జిల్లా ప్లానింగ్ కోఆర్డినేటర్ ఎన్. సతీష్ కుమార్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# 40వ ఒలింపిక్ డే రన్--2026 కార్యక్రమం


### ఒలింపిక్ స్ఫూర్తిని యువత అలవర్చుకోవాలి-టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్

**నిజామాబాదు జూన్29 (మీడియా టుడే ప్రతినిధి):** జిల్లా ఒలింపిక్ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన 40వ ఒలింపిక్ డే రన్--2026 కార్యక్రమంలో టీపీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ...ఒలింపిక్ క్రీడల స్ఫూర్తి అయిన క్రమశిక్షణ, ఐక్యత, శాంతి, ఆరోగ్యకర జీవన విధానాన్ని ప్రతి ఒక్కరూ అలవర్చుకోవాలని సూచించారు. యువత క్రీడల్లో చురుకుగా పాల్గొని శారీరక, మానసిక దృఢత్వాన్నిపెంపొందించుకోవాలని, రాష్ట్రానికి, దేశానికి కీర్తి తీసుకురావాలని ఆకాంక్షించారు. క్రీడాకారులను ప్రోత్సహించడంలో జిల్లా ఒలింపిక్ సంఘం చేస్తున్న సేవలు అభినందనీయమని ఆయన పేర్కొన్నారు. అనంతరం ఒలింపిక్ డే రన్‌కు జెండా ఊపి ప్రారంభించి, క్రీడాకారులతో కలిసి కొంతదూరం పరుగెత్తిజిల్లా నుంచి అంతర్జాతీయ క్రీడాకారులు గూగులోతు సౌమ్య, ఎండల సౌందర్య, హుసాముద్దీన్ తదితరులు స్ఫూర్తిగా నిలుస్తున్నారన్నారు. వారిని ఉత్సాహపరిచారుజిల్లాలో క్రీడాకారులకు వసతులు లేకున్నా ఆయా క్రీడాంశాల్లో అంతర్జాతీయ స్థాయిలో రాణిస్తున్నారని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ తెలిపారు. ఒలంపిక్ రన్ ను నగరంలోని ఆర్ఆర్ చౌరస్తా వద్ద క్రీడా జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... ఒలంపిక్స్ అంటే కేవలం క్రీడలు మాత్రమే కాదని ప్రపంచ దేశాల మధ్య స్నేహం శాంతి బాధ్యతకు ప్రతీక అన్నారు. ఆరోగ్యకరమైన జీవనశైలికి క్రీడలు ఎంతో అవసరమన్నారు. క్రమశిక్షణ అంకితభావం జట్టు భావన క్రీడల ద్వారా అలవాడతాయన్నారు. జిల్లాలో సరైన సౌకర్యాలు లేవని రాష్ట్ర ప్రభుత్వం స్పందించి స్టేడియం నిర్మించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఇప్పటికే అనేకసార్లు మంత్రుల దృష్టికి తీసుకెళ్లిన ఫలితం లేదన్నారు. పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ చొరవ తీసుకొని స్టేడియం నిర్మాణానికి కృషి చేయాలన్నారు. .ఈ కార్యక్రమంలో జిల్లా ఒలింపిక్ సంఘం కార్యదర్శి బొబ్బిలి నరసయ్య, నగర మేయర్ ఉమారాణి, ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ, డిసిసి అధ్యక్షులు నగేష్ రెడ్డి 'ఆకుల లలిత, కేశ వేణు, చంద్రశేఖర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.




## ఏరువాక పౌర్ణమిరోజున నాగలి దున్ని విత్తనాలు చల్లిన

### మంత్రి పొన్నం ప్రభాకర్



**చిగురుమామిడి మండల రిపోర్టర్ మీడియా టుడే, జూన్ 29 :** హుస్నాబాద్ నియోజకవర్గం కోహెడ మండలంలోని కూరెళ్ల గ్రామంలో ఏరువాక పౌర్ణమిని పురస్కరించుకుని రైతులతో కలిసి దుక్కి దున్ని విత్తనాలు చల్లిన మంత్రి పొన్నం ప్రభాకర్. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ లు,వివిధ గ్రామాల సర్పంచ్ లు,వ్యవసాయ అధికారులు పాల్గొన్నారు మంత్రి పొన్నం ప్రభాకర్ రైతులందరికీ ఏరువాక పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపారు తెలంగాణ లో సమృద్ధి వర్షాలు పడి రైతులు పాడి పంటలతో ఆయు ఆరోగ్యాలతో ఉండాలని ఆ భూమాత ను ప్రార్థిస్తూ కూరెళ్ల గ్రామంలో ఏరువాక పౌర్ణమి సందర్భంగా వ్యవసాయ కార్యక్రమాలు ప్రారంభించడం జరిగింది మనం జరుపుకుంటున్న ఏరువాక పౌర్ణమి తెలంగాణ రైతాంగ సంస్కృతికి ప్రతీక రైతు కొత్త వ్యవసాయ పనులను ప్రారంభిస్తూ, భూమాతకు, ప్రకృతికి నమస్కరించి మంచి పంటలు పండాలని కోరుకునే పవిత్రమైన రోజు ఇది. అన్నం పరబ్రహ్మ స్వరూపం అని మన పెద్దలు చెప్పారు. వరి ధాన్యం పండించే రైతే ఈ దేశానికి వెన్నెముక , రైతు సంతోషంగా ఉంటేనే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుంది అందుకే కాంగ్రెస్ ప్రభుత్వం రైతు సంక్షేమాన్ని అత్యంత ప్రాధాన్యంగా తీసుకుని ప్రభుత్వం అనేక కార్యక్రమాలను అమలు చేస్తోంది. తెలంగాణ ప్రభుత్వం రైతుల అభివృద్ధి కోసం సాగునీటి వసతుల మెరుగుదల, నాణ్యమైన విత్తనాలు, ఎరువుల సరఫరా, వ్యవసాయానికి అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనతో పాటు రైతులకు అన్ని విధాలుగా అండగా నిలుస్తోంది. ఏరువాక పౌర్ణమి సందర్భంగా రైతులందరూ శాస్త్రీయ పద్ధతుల్లో సాగు చేయాలి. వ్యవసాయ అధికారుల సూచనలు పాటిస్తూ నాణ్యమైన విత్తనాలను మాత్రమే ఉపయోగించాలి రైతు దేశానికి వెన్నముఖ రైతు సంక్షేమానికి మా ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు

మీడియా టుడే
మంగళవారం, జూన్ 30, 2026

# "హర్ ఘర్ జల్ - జల్ ఆప్రాన్ దివస్ (జల మహోత్సవం) కార్యక్రమం



**నడిగూడెం, జూన్ 29(మీడియా టుడే)–:** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు ఎక్లాస్‌ఖాన్ పేట తండా గ్రామంలో "హర్ ఘర్ జల్ -- జల్ ఆప్రాన్ దివస్ (జల మహోత్సవం)" కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ ధరావత్ వరలక్ష్మి వెంకటరమణ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ సతీష్, ఆర్‌డబ్ల్యూఎస్ సిబ్బంది ధరావత్ శ్రీను, బానోత్ బాలకృష్ణ తాగునీటి ప్రాముఖ్యతపై అవగాహన కల్పిస్తూ బోర్‌వెల్ నీరు, ఆర్‌ఓ నీరు, మిషన్ భగీరథ తాగునీటి మధ్య ఉన్న తేడాలను ప్రత్యక్షంగా ప్రదర్శించి వివరించారు. అలాగే శుద్ధమైన మిషన్ భగీరథ తాగునీటిని వినియోగించడం వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలను వివరించి, ప్రతి ఒక్కరూ సురక్షితమైన తాగునీటినే వినియోగించాలని, నీటిని పరిశుభ్రంగా, పొదుపుగా ఉపయోగించి భావితరాలకు కూడా నీటి వనరులను పరిరక్షించాలని సూచించారు. ఈ సందర్భంగా సర్పంచ్ ధరావత్ వరలక్ష్మి వెంకటరమణ మాట్లాడుతూ, "జలమే జీవనాధారం" అని పేర్కొంటూ, ప్రతి ఒక్కరూ నీటి విలువను గుర్తించి తాగునీటిని పొదుపుగా వినియోగించాలని, నీటిని వృథా చేయకుండా సంరక్షించాలని, భవిష్యత్ తరాలకు కూడా స్వచ్ఛమైన తాగునీరు అందుబాటులో ఉండేలా ఇప్పటి నుంచే నీటి సంరక్షణ చర్యలను పాటించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి శోభన్ వర్మ, ఉపసర్పంచ్ బానోత్ ప్రమీల, అంగన్‌వాడీ టీచర్, ఆశా వర్కర్, వార్డు సభ్యులు ధరావత్ అమ్రు, వాంకడోతు కౌశల్య, గ్రామ పెద్దలు బానోత్ వెంకన్న, ధరావత్ తారాసింగ్ తదితరులు పాల్గొన్నారు.

# బంగారం చోరీ నిందితుడి అరెస్ట్

### 4 తులాల బంగారం, ద్విచక్ర వాహనం స్వాధీనం

**మీడియా టుడే/మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా: కీసర జూన్ 29**

మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కీసర పోలీస్ స్టేషన్ పరిధిలోని చీర్యాల గ్రామంలో వృద్ధ మహిళ మెడలోని నాలుగు తులాల బంగారు పుస్తెలతాడును దోచుకున్న నిందితుడిని కీసర పోలీసులు అరెస్ట్ చేశారు. సోమవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో డిసిపి శ్రీధర్ మాట్లాడుతూ నిందితుడి వద్ద నుంచి బంగారు పుస్తెలతాడుతో పాటు నేరానికి ఉపయోగించిన హోండా యాక్టివా ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. జూన్ 26న వృద్ధురాలు సింగిరెడ్డి మల్లమ్మ ఇంట్లోకి బలవంతంగా ప్రవేశించిన దుండగుడు ఆమె మెడలోని బంగారు పుస్తెలతాడును లాక్కొని పరారయ్యాడని, సీసీటీవీ ఫుటేజీల ఆధారంగా దర్యాప్తు చేపట్టిన పోలీసులు సోమవారం నిందితుడు కత్తి అనిల్ కుమార్ను అదుపులోకి తీసుకుని విచారించగా అప్పుల కారణంగానే దోపిడీకి పాల్పడినట్లు అతడు అంగీకరించినట్లు ఆయన వివరించారు. ఈ కేసును త్వరగా ఛేదించిన ఇన్‌స్పెక్టర్ ఆర్కపల్లి ఆంజనేయులు, ఎస్ఐ అనిల్ కుమార్ తో పాటు పోలీసు సిబ్బందిని మల్కాజిగిరి డీసీపీ శ్రీధర్ అభినందించారు.




# సీడ్స్ దుకాణం ముందు మృతదేహంతో ఆందోళన



**మీడియా టుడే ప్రతినిధి నిజామాబాద్ జిల్లా జూన్ 29 :** ఆర్మూర్ మున్సిపల్ పట్టణ కేంద్రంలోని కోటార్‌మూర్ ఏరియాలో గల అన్నపూర్ణ సీడ్స్, పెస్టిసైడ్స్ దుకాణం ముందు లక్కోర గ్రామానికి చెందిన వినయ్ కుటుంబ సభ్యులు, వినయ్ మృతదేహంతో సోమవారం ఆందోళన చేశారు. ఆందోళన చేసిన వినయ్ కుటుంబ సభ్యులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి లక్కోర గ్రామానికి చెందిన బేస్త కులానికి చెందిన డి. వినయ్ ఈ నెల 12వ తేదీన అన్నపూర్ణ సీడ్స్, పెస్టిసైడ్స్ దుకాణంలో గడ్డి మందు తీసుకొని దానిని సేవించినట్లు తెలిపారు. అప్పటి నుంచి ఆసుపత్రిలో చేరి చికిత్స పొందుతూ ఆదివారం రాత్రి వినయ్ మృతి చెందినట్లు మృతుడి కుటుంబీకులు వాపోయారు. సీడ్స్ అండ్ పెస్టిసైడ్స్ దుకాణ నిర్వాహకుడిని మృతుడి కుటుంబ సభ్యులు సోమవారం వచ్చి నిలదీశారు. ప్రభుత్వం బ్యాన్ చేసిన గడ్డి మందును ఎలాంటి రుజువు, ఆధార పత్రాలు లేకుండా ఎలా అమ్ముతారని పెస్టిసైడ్స్ దుకాణ నిర్వాహకుడిని మృతి చెందిన వినయ్ కుటుంబ సభ్యులు నిలదీసి వాగ్వాదానికి దిగారు. ఈ సంఘటన వివరాలు తెలుసుకున్న ఆర్మూర్ ఎస్.హెచ్.ఓ సత్యనారాయణ గౌడ్ పోలీసు సిబ్బందితో కలిసి సంఘటనా స్థలానికి చేరుకొని ఆందోళన చేస్తున్న మృతుడి కుటుంబ సభ్యులను అక్కడి నుంచి వెళ్లాలని కోరారు. అనంతరం కుటుంబ సభ్యులు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడం జరిగిందని, ఫిర్యాదు ప్రకారమే అన్ని చర్యలు తీసుకుంటామని ఎస్ హెచ్ ఓ సత్యనారాయణ గౌడ్ తెలిపారు.

# విద్యార్థిగా మారి పాఠాలు వింటున్న కలెక్టర్

### విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేసిన జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

### దుమాల ఈఎంఆర్ఎస్ విద్యాలయంలో జిల్లా కలెక్టర్ తనిఖీ

**రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే ,జూన్ 29 :**

నిత్యం విధి నిర్వహణలో బిజీ బిజీగా ఉండే జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ విద్యార్థులకు బోధన చేస్తున్న తీరును వారితో కలిసి కూర్చుని పరిశీలిస్తూ.. పాఠ్యాంశం విన్నారు. ఎల్లారెడ్డిపేట మండలం దుమాలలోని ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్ (ఈఎంఆర్ఎస్) విద్యాలయంలో సోమవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఇంటర్ ఫస్ట్ ఇయర్ ఎకనామిక్స్ పాఠ్యాంశం ఉపాధ్యాయుడు బోధిస్తుండగా, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ తరగతి గదిలోకి వెళ్లి విద్యార్థులతో కలిసి బెంచి పై కూర్చున్నారు. పాఠ్యాంశం బోధనను స్వయంగా పరిశీలించారు. పూర్తి అయిన తర్వాత దానిపై విద్యార్థులకు ప్రశ్నలు వేసి సమాధానాలు రాబట్టారు. అనంతరం డైనింగ్ హాల్ కు వెళ్లి విద్యార్థులు భోజనం చేస్తుండగా.. ముందుగా మెనూ పరిశీలించి.. సిద్ధం చేసిన ఆహార పదార్థాలను తనిఖీ చేశారు. విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. మెనూ ప్రకారం ప్రతి రోజు భోజనం పెడుతున్నారా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని ఆరా తీశారు. ప్రతి విద్యార్థి ప్రణాళిక ప్రకారం చదవాలని, ప్రభుత్వ వసతులను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రతి విద్యార్థి. చదువులో రాణించి.. తాము అనుకున్న లక్ష్యం చేరుకోవాలని ఆకాంక్షించారు. లైబ్రరీ లో పుస్తకాలతోపాటు దిన పత్రికలు చదవాలని తెలిపారు. దీంతో అన్ని విషయాలపై అవగాహన వస్తుందని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ వివరించారు. పరిశీలనలో ప్రిన్సిపాల్ ఫాతిమా, ఎంపీడీఓ సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.





# గిరిజన విద్యార్థినులకు ఆధునిక సైన్స్ ల్యాబ్

### ప్రారంభించిన ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు.



**మణుగూరు, జూన్ 29 (మీడియా టుడే):** తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల బాలికల ఉన్నతీకరించబడిన జూనియర్ కళాశాలలో రూ.13.50 లక్షల వ్యయంతో ఏర్పాటు చేసిన ఆధునిక సైన్స్ ల్యాబ్‌ను పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ప్రారంభించారు. ల్యాబ్‌లో ఏర్పాటు చేసిన పరికరాలను పరిశీలించి విద్యార్థినులకు అందుబాటులో కల్పించిన సౌకర్యాలపై కళాశాల అధ్యాపకులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు ఆధునిక ప్రయోగశాలల సౌకర్యాలు కల్పించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అన్నారు. గ్రామీణ, గిరిజన ప్రాంతాల విద్యార్థులు కూడా ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన విద్యను అభ్యసించి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించేలా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోందన్నారు. సైన్స్ ల్యాబ్ అందుబాటులోకి రావడంతో విద్యార్థినులు ప్రాక్టికల్ పరిజ్ఞానాన్ని మెరుగుపరుచుకుని శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించుకోవడంతో పాటు ఉన్నత విద్య, పోటీ పరీక్షల్లో మెరుగైన ఫలితాలు సాధించే అవకాశాలు పెరుగుతాయని పేర్కొన్నారు. అనంతరం విద్యార్థినులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. హాస్టల్‌లో అందిస్తున్న భోజన నాణ్యత, వారాంతపు మెనూ, తాగునీరు, పరిశుభ్రత, వసతి సౌకర్యాలు, విద్యా వాతావరణంపై విద్యార్థినులతో నేరుగా మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. విద్యార్థులు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కొంటున్నా వెంటనే అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. విద్యార్థినులకు నాణ్యమైన ఆహారం, మెరుగైన వసతి, అవసరమైన విద్యా సౌకర్యాలు నిరంతరం అందుబాటులో ఉండేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆదేశించారు. విద్యార్థుల భవిష్యత్తు తీర్చిదిద్దడంలో గురుకుల విద్యాసంస్థలు కీలక పాత్ర పోషిస్తున్నాయని, ప్రభుత్వం విద్యా రంగానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు, సంబంధిత శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, విద్యార్థినులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# ప్రజావాణి అర్జీలు పెండింగ్‌లో పెట్టవద్దు

### జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

### ప్రజావాణికి 172 దరఖాస్తుల రాక

**రాజన్న సిరిసిల్ల మండల రిపోర్టర్ : మీడియా టుడే, జూన్ 29**

: ప్రజావాణి అర్జీలు పెండింగ్ లో పెట్టవద్దని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో సోమవారం ప్రజావాణి నిర్వహించగా, కలెక్టర్ గరిమ అగ్రవాల్ ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ప్రజావాణికి మొత్తం 172 దరఖాస్తుల రాగా, వాటిని సంబంధిత శాఖల అధికారులకు అందజేసి.. వాటిని పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు.

**డివిజన్ స్థాయి ప్రజావాణిలో...**

సిరిసిల్ల, వేములవాడలో ప్రజావాణి నిర్వహించి.. ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. సిరిసిల్ల ప్రజావాణికి మొత్తం 12 దరఖాస్తులు రాగా, అధికారులు స్వీకరించి . సంబంధిత శాఖల అధికారులకు అందజేశారు. వాటిని పరిష్కరించాలని



ఆదేశించారు. అలాగే వేములవాడ ప్రజావాణికి మొత్తం 09 దరఖాస్తులు రాగా, ఆర్డీఓ కే ఎస్ బీ కుమారి ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించి.. సంబంధిత శాఖల అధికారులకు అందజేశారు. వాటిని పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజావాణిలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, జిల్లా రెవెన్యూ అధికారి జయశ్రీ, జెడ్పీ సీఈఓ వెంకట మాధవరావు తదితరులు పాల్గొన్నారు.

# పిట్లం ప్రభుత్వ ఆసుపత్రికి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఫ్రిడ్జ్ విరాళం




**మీడియా టుడే కామారెడ్డి జిల్లా పిట్లం, జూన్ 29:** పిట్లం లయన్స్ క్లబ్ మాజీ రీజియన్ చైర్మన్ కాచం రాజేంద్రప్రసాద్ తన జన్మదినాన్ని పురస్కరించుకుని పిట్లం ప్రభుత్వ ఆసుపత్రికి రూ.16 వేల విలువైన ఫ్రిడ్జ్‌ను విరాళంగా అందించారు. వాక్సిన్ స్టోరేజ్ కోసం ఆసుపత్రిలో ఫ్రిడ్జ్ అవసరం ఉందని ఫార్మసిస్ట్ శ్రీనివాస్ లయన్స్ క్లబ్ అధ్యక్షుడు నారాయణ దృష్టికి తీసుకెళ్లగా, కాచం రాజేంద్రప్రసాద్ వెంటనే స్పందించి ఫ్రిడ్జ్‌ను అందజేశారు. మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శుభాంగికి ఫ్రిడ్జ్‌ను అధికారికంగా అందించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ కార్యదర్శి బాలు, కోశాధికారి మారుతీ రెడ్డి, రీజియన్ కోఆర్డినేటర్ వేణుగోపాల్, సభ్యులు లక్ష్మీనారాయణ, చంద్రశేఖర్, అశోక్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# బీసీ, ఈబీసీ విద్యార్థులు ప్రీ-మెట్రిక్ స్కాలర్‌షిప్ దరఖాస్తు చేసుకోవాలి

**నిజామాబాదు జూన్29 (మీడియా టుడే ప్రతినిధి):**



నిజామాబాద్ జిల్లాలో 9వ, 10వ తరగతులు చదువుతున్న బీసీ, ఈబీసీ విద్యార్థులు 2026-27 విద్యా సంవత్సరానికి ప్రభుత్వం అందిస్తున్న ప్రీ-మెట్రిక్ స్కాలర్‌షిప్ కోసం దరఖాస్తు చేసుకోవాలని జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి సాయి కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న అర్హులైన విద్యార్థులు తెలంగాణ ఈ-పాస్ వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు. ఎంపికైన విద్యార్థులకు బీసీ సంక్షేమ శాఖ తరపున రూ.4,000/- ప్రీ-మెట్రిక్ స్కాలర్‌షిప్ అందజేయనున్నట్లు తెలిపారు. దరఖాస్తు చేసుకునే విద్యార్థుల కుటుంబ వార్షిక ఆదాయం గ్రామీణ ప్రాంతాల్లో రూ.1.50 లక్షలు, పట్టణ ప్రాంతాల్లో రూ.2.00 లక్షల లోపు ఉండాలని తెలిపారు. అర్హులైన విద్యార్థులు ఆధార్ కార్డు, కుల ధృవీకరణ పత్రం, ఆదాయ ధృవీకరణ పత్రం, పాస్‌పోర్ట్ సైజు ఫోటో, బ్యాంకు పాస్‌బుక్ కాపీ, బోనాఫైడ్ సర్టిఫికెట్‌తో సమీపంలోని మీ సేవ కేంద్రంలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

# హంపి పీఠాధిపతి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహణ



**మీడియా టుడే కామారెడ్డి జిల్లా పిట్లం, జూన్ 29:** పిట్లం మండల కేంద్రంలోని అయ్యప్ప స్వామి ఆలయంలో హంపి పీఠాధిపతి జగద్గురువు విరూపాక్ష విద్యారణ్య భారతి స్వామి జన్మదిన వేడుకలను సోమవారం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం మధ్యాహ్నం మహా అన్నప్రసాద కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి ఆశీర్వాదాలు పొందారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొని జన్మదిన వేడుకలను విజయవంతం చేశారు.

# రోడ్డు ప్రమాదంలో కండక్టర్ మృతి

**భైంసా జూన్ 29 మీడియా టుడే జిల్లా ప్రతినిధి:**



భైంసా మండలంలోని తిమ్మాపూర్ గ్రామ సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ కండక్టర్ మృతి చెందిన విషాద ఘటన చోటుచేసుకుంది. ఎస్సై సుప్రియ వివరాలు ప్రకారం ద్విచక్రం వాహనం పైన భైంసా నుంచి విధులు ముగించుకొని ఇంటికి తిరిగి వస్తుండగా తిమ్మాపూర్ గ్రామం జాతీయ రహదారి వద్ద అతి వేగంతో వస్తున్న కారు ద్విచక్ర వాహనం కు ఢీ కోవడంతో అనతోజ్ సంపత్ అక్కడక్కడే మృతి చెందారు. భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై తెలిపారు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించామని అన్నారు కండక్టర్ మృతితో కుటుంబ సభ్యులు, బంధువులు, సహోద్యోగులు తీవ్ర విషాదంలో మునిగిపోయారు. ప్రమాదానికి గల పూర్తి వివరాలు పోలీసుల దర్యాప్తులో వెల్లడిస్తామని కోరారు.

# పార్ట్ టైం ఉపాధ్యాయ పోస్టులకు దరఖాస్తులు చేసుకోవాలి

**నడిగూడెం, జూన్ 29(మీడియా టుడే)–:**

సూర్యాపేట జిల్లాలోని తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాలలు జూనియర్ కళాశాలు, డిగ్రీ కళాశాలలో పార్ట్ టైం టీచర్లుగా పనిచేయడానికి ఆసక్తి ఉన్నవారు దరఖాస్తు చేసుకోవాలని సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ జిల్లా కోఆర్డినేటర్ సిహెచ్. పద్మ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రస్తుత విద్యా సంవత్సరానికి గాను అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులు కోరుతున్నట్లు తెలిపారు. పాఠశాల, కళాశాలల్లో పనిచేసేందుకు మహిళా అభ్యర్థులు మాత్రమే దరఖాస్తులు చేసుకోవాలని మొదటి ప్రాధాన్యత మహిళలకే ఉంటుంది అన్నారు. జిల్లాలో టీజీటీ తెలుగు-1 , ఆర్ట్/క్రాఫ్ట్ -4, జేఎల్ మ్యాథ్స్ -2 , జే యల్ ఫిజిక్స్-1, జేఎల్ బాటనీ-1, జేఎల్ హిస్టరీ-1. డిగ్రీ లెక్చరర్స్ స్టాటిస్టిక్స్-1, పొలిటికల్ సైన్స్-1 పోస్టులు ఖాళీగా ఉన్నందున దరఖాస్తులు చేసుకోవాలన్నారు. దరఖాస్తులకు తగిన క్వాలిఫికేషన్ జిరాక్స్ కాపీలను జత చేసి సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల కళాశాల, ఇమాంపేటలో జులై 2వ తేదీలోపు ఇవ్వాలన్నారు. డెమో, ఇంటర్వ్యూ పద్ధతిలో కమిటీ ద్వారా అభ్యర్థులను సెలక్షన్ చేయనున్నట్లు తెలిపారు.00

# గణాంక శాస్త్రవేత్త, ప్రొఫెసర్ మహలనోబిస్ సేవలు చిరస్మరణీయం జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్




**మెదక్ జిల్లా మీడియా టుడే జూన్ 29**

కలెక్టర్ కార్యాలయంలో సోమవారం జాతీయ గణాంక దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా మహలనోబిస్ చిత్రపటానికి , అదనపు కలెక్టర్ నగేష్ , ఇతర జిల్లా అధికారులతో కలిసి కలెక్టర్ ప్రతిమాసింగ్ పూలమాల వేసి నివాళులర్పించారు. . ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సామాజిక, ఆర్థిక ప్రణాళికలు మరియు దేశాభివృద్ధిలో గణాంకాల ఆవశ్యకతపై యువతకు, అధికారులకు అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్, డిఆర్‌ఓ అంబదాస్ రాజేశ్వర్, జడ్పీ సీఈఓ ఎల్లయ్య, డి ఆర్ డి ఓ పి డి శ్రీనివాసరావు, డిపిఓ యాదయ్య, సిపిఓ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# బాలల రక్షణే లక్ష్యం ఆపరేషన్ ముస్కాన్ పోస్టర్లను ఆవిష్కరించిన ఎస్పీ

**- బాల కార్మికులు, భిక్షాటనపై ప్రత్యేక దృష్టి.. ఎస్పీ హెచ్చరిక.**

**- జులై 1 నుంచి 31 వరకు జిల్లావ్యాప్తంగా ప్రత్యేక డ్రైవ్.**




**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో వాసు,జూన్ 29(మీడియా టుడే):** తప్పిపోయిన పిల్లలను గుర్తించి వారి కుటుంబాలకు చేరవేయడం, బాల కార్మికులు, భిక్షాటనకు గురవుతున్న పిల్లలు, నిరాదరణకు గురైన బాలలను రక్షించడమే లక్ష్యంగా నిర్వహించే ఆపరేషన్ ముస్కాన్-12 కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ సూచించారు.జిల్లా పోలీస్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో సోమవారం నిర్వహించిన సమన్వయ సమావేశంలో ఎస్పీ పాల్గొని ఆపరేషన్ ముస్కాన్-12 పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సమావేశంలో యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్, స్త్రీ-శిశు సంక్షేమ శాఖ, జిల్లా బాలల పరిరక్షణ విభాగం, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ, చైల్డ్ హెల్ప్‌లైన్-1098, కైలాష్ సత్యార్థి చిల్డ్రన్స్ ఫౌండేషన్, విద్యాశాఖ, వైద్యశాఖ, కార్మిక శాఖల అధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ గత 12 సంవత్సరాలుగా దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న ఆపరేషన్ స్మైల్, ఆపరేషన్ ముస్కాన్ కార్యక్రమాల ద్వారా వేలాది మంది తప్పిపోయిన, నిరాశ్రయులైన, భిక్షాటనకు గురవుతున్న పిల్లలను గుర్తించి వారి కుటుంబాలకు చేరవేసినట్లు తెలిపారు.ఈ ఏడాది జులై 1 నుంచి 31వ తేదీ వరకు జిల్లాలో ప్రత్యేకంగా ఆపరేషన్ ముస్కాన్-12 కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం కోసం ప్రత్యేక పోలీసు బృందాలను ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. బాలల రక్షణకు సంబంధించి అన్ని ప్రభుత్వ శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు. 18 సంవత్సరాల లోపు పిల్లలను బాల కార్మికులుగా పనిచేయించడం, భిక్షాటన చేయించడం, హింసించడం లేదా దుర్వినియోగం చేయడం వంటి చర్యలకు పాల్పడే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ హెచ్చరించారు. ఇలాంటి ఘటనలు ఎక్కడైనా గుర్తించిన వెంటనే పోలీసులకు లేదా చైల్డ్ హెల్ప్‌లైన్-1098కు సమాచారం అందించాలని ప్రజలను కోరారు.పిల్లల భద్రత, విద్య, సంక్షేమం కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని, సమాజం సహకారంతోనే బాలల హక్కులను పరిరక్షించగలమని ఎస్పీ పేర్కొన్నారు.ఈ సమావేశంలో డీసీఆర్బీ డీఎస్పీ మల్లేష్ స్వామి, జిల్లా సంక్షేమ అధికారి లెనినా స్వర్ణలత, డీసీపీవో హరికుమారి, ఎస్బీ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్, ఇన్‌స్పెక్టర్ రాము, అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్లు నాగరాజు, శాస్త్రి, ఏసుపాదం, విద్యాశాఖ జిల్లా కోఆర్డినేటర్ సైదులు, కేఎస్సీఎఫ్ కోఆర్డినేటర్ రాజేష్, కమిటీ సభ్యులు, ఎస్ఐలు రమాదేవి, రాంబాబు, రామ్మూర్తి, రావూఫ్, వెంకన్న, సారంగపాణి, లక్ష్మణ్, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రెండు రోజులలోగా 100 శాతం పల్స్ పోలియో పూర్తి చేయాలి

**-జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా**





**కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , జూన్ 29 :** ఐదేళ్ల లోపు చిన్నారులందరికీ పోలియో చుక్కలు వేసి, నూరు శాతం లక్ష్యాన్ని పూర్తి చేయాలని, పోలియో చుక్కలు తప్పిపోయిన వారిని రెండు రోజుల్లో గుర్తించి చుక్కల మందు వేయాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా ఆరోగ్యశాఖ సిబ్బందిని ఆదేశించారు. చిగురు మామిడి మండల కేంద్రంలో ఐదేళ్ల లోపు వయసు గల పిల్లలు ఉన్న ఓ ఇంటిని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా సందర్శించారు.ఆదివారం నిర్వహించిన పల్స్ పోలియోలో పోలియో చుక్కలు వేయించారా లేదా అని కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆశ, ఏఎన్ఎంలతో పల్స్ పోలియో గురించి ఆరా తీశారు. గ్రామంలో ఐదేళ్ల లోపు ఉన్న పిల్లల సంఖ్య, పోలియో చుక్కలు వేసుకున్న వారి శాతం తదితర వివరాలు అడిగారు. సోమ, మంగళవారాల్లో ప్రతి ఇంటిని సందర్శించి పోలియో చుక్కలు వేయని పిల్లలను గుర్తించాలని, వారికి తప్పక చుక్కల మందు వేయాలని ఆదేశించారు. నూరు శాతం ఐదేళ్లలోపు పిల్లలకు చుక్కల మందు వేసి కార్యక్రమాన్ని విజయంతం చేయాలని అన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ చుక్కల మందు తీసుకొని వారు ఒక్కరు కూడా ఉండరాదని అన్నారు. వేరే ప్రాంతాలకు ఎవరైనా వెళ్ళినట్లయితే అక్కడ పోలియో చుక్కలు వేసుకున్నారో లేదో కనుక్కోవాలని తెలిపారు. కలెక్టర్ వెంట సర్పంచ్ భవాని, ఏఎన్ఎం లక్ష్మి, గ్రామ కార్యదర్శి రమేష్ తదితరులు ఉన్నారు.

# స్వాతంత్రం వచ్చి 78 సంవత్సరాలు గడిచిన మారని దళితుల బతుకులు

**-దున్నుకొని బతకడానికి భూమి లేదు ఉండడానికి ఇంటి స్థలం లేదు**

**-వివక్షత పోదు ఉన్న చట్టాలు అమలు కావు**

**-తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ్మ**



**మీడియా టుడే యాదాద్రి భువనగిరి జూన్ 29** దేశానికి స్వాతంత్రం వచ్చి 78 సంవత్సరాలు గడిచిన దళితుల బ్రతుకుల్లో మార్పులు రాలేదని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ్మ ఆవేదన వెలిబుచ్చారు. దున్నుకొని బతకడానికి సెంటు భూమిలేని దళితులు నేటికీ వందలాది మంది ఉన్నారని, ఉండడానికి ఇంటి స్థలం లేక ఒకే ఇంట్లో రెండు మూడు కుటుంబాలు కాపురాలు చేస్తున్నారని తెలిపారు.సోమవారం బీబీనగర్ మండల పరిధిలోని మగ్దుంపల్లి గ్రామంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో దళిత (ఎస్సీ) వాడను సర్వే చేసి వారి సమస్యలను తెలుసుకున్న అనంతరం నర్సింహ మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టమున్న పౌర హక్కుల చట్టమున్న, జస్టిస్ పున్నయ్య సిఫారసులు ఉన్న గ్రామాలలో నేటికీ వివక్షత కొనసాగడం చాలా దారుణమని అన్నారు.మద్గుంపల్లి గ్రామంలో పోస్ట్ ఆఫీస్ దగ్గర డబ్బులు తీసుకుందామంటే వివక్ష,ఉపాధి పని ప్రదేశం దగ్గర మంచినీళ్లు తాగుదామంటే వివక్ష , స్కూల్లో పిల్లలకు మధ్యాహ్న భోజనం వండుదామంటే వివక్ష ఎంత కాలం వివక్షత కొనసాగుతుందని అధికారులను ప్రశ్నించారు.గ్రామంలో కులవివక్షత రూపాలను రూపుమాపడానికి జిల్లా, మండల యంత్రాంగం ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. దళితులు నివసించే వాడలో నీళ్ల ట్యాంకు ఉండదు,అంగన్వాడి బడికి పిల్లలను పంపుదామంటే రెండు కిలోమీటర్ల దూరం పంపాలి,కమ్యూనిటీ హాల్ ఉన్న కూర్చునే పరిస్థితి లేదు,ఇంకా అన్ని బజార్లలో వీధిలైట్ల సమస్య దళితులు ఎదుర్కొంటున్నారని అన్నారు.56 కుటుంబాలు ఉన్న దళితుల్లో నేటికీ 14 కుటుంబాలు సెంటు భూమిలేదని తెలిపారు.17 మందికి ఇండ్ల,ఇండ్ల స్థలాలు లేక ఒకే ఇంట్లో రెండు, మూడు కుటుంబాలు కాపురాలు చేస్తున్నారని తెలిపారు.ఇప్పటికైనా గ్రామంలో ఉన్న సర్వే నెంబరు 273, 276 లోని 15 ఎకరాల భూమిని భూమి లేని పేదలకు పంపిణీ చేయాలని, ఎస్సీ కాలనీకి ఆనుకొని ఉన్న సర్వే నెంబర్ 9 లోని 1-30 గుంటల భూమిని ఇండ్లు,ఇళ్ల స్థలాలు లేని పేదలకు పంపిణీ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.తక్షణం నూతన కమిటీ హాలు నిర్మాణం చేపట్టాలని, అంగన్వాడి సెంటర్ ను ఏర్పాటు చేయాలని,మినీ నీళ్ల ట్యాంక్ నిర్మాణం చేయాలని,మంచినీళ్ల ఫిల్టర్ ను ఏర్పాటు చేయాలని,రేషన్ షాపును కూడా ఎస్సీ కాలనీలో ఏర్పాటు చేయాలని,అర్హత కలిగిన వితంతులకు, వృద్ధులకు పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు.రానున్న కాలంలో జిల్లా వ్యాప్తంగా అన్ని దళిత వాడలను సర్వే చేసి సమస్యల పరిష్కారం కోసం పోరాటాలు కొనసాగిస్తామని నర్సింహ తెలియజేశారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి గాడి శ్రీనివాస్, సిఐటియు మండల కన్వీనర్ బండారి శ్రావణ్ కుమార్, వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకులు బండారి శ్రీరాములు గ్రామ ప్రజలు పెరమండ్ల బాలరాజు,స్వామి, కిషన్,దానయ్య, బాలకిషన్,అబ్దుల్లాపురం తరుణ్,దప్పు భరత్,శంకర్, పెరమండ్ల పోచమ్మ, సుజాత,చిన్న పోచమ్మ,బండారి జ్యోతి,పద్మ,దప్పు సక్కుబాయి, అబ్దుల్లాపురం కలమ్మ, రావుల నరసమ్మ తదితరులు పాల్గొన్నారు.

# భూ తగాదాలను కోర్టుల ద్వారానే పరిష్కరించుకోవాలి

**ఎస్పీ సునిత రెడ్డి, ఐపీఎస్**




**వనపర్తి జిల్లా మీడియా టుడే ప్రతినిధి సి రమేష్ రెడ్డి జూన్ 29** ప్రతి ఫిర్యాదుపై వెంటనే స్పందన బాధితులకు న్యాయం చేయడమే పోలీసుశాఖ లక్ష్యంసోమవారం ప్రజావాణిలో 22 ఫిర్యాదుల స్వీకరణభూ వివాదాలకు సంబంధించిన సమస్యలు న్యాయస్థానాల ద్వారానే పరిష్కరించుకోవాలని శాంతిభద్రతలకు విఘాతం కలిగించే పరిస్థితులు తలెత్తితే వెంటనే పోలీసులను ఆశ్రయించాలి. ప్రజలకు న్యాయం, భద్రత, విశ్వాసం కల్పించడమే జిల్లా పోలీసు శాఖ లక్ష్యం" అని జిల్లా ఎస్పీ లిసునిత రెడ్డి, ఐపీఎస్., తెలిపారు.వనపర్తి జూన్ -29: ప్రతి సోమవారం రోజు వనపర్తి జిల్లా పోలీసు కార్యాలయములో నిర్వహించే ప్రజావాణిలో భాగంగా జిల్లాలో ఈ రోజు వివిధ ప్రాంతాల నుండి 22మంది పిర్యాదుదారులు వివిధ సమస్యలపై నేరుగా జిల్లా అదనపు ఎస్పీ సునిత రెడ్డి ఐపీఎస్ ఫిర్యాదులు అందించారఫిర్యాదు చేసిన ప్రతి ఫిర్యాదుపై ఎస్పీ వెంటనే స్పందించి స్వయంగా ఫిర్యాదును పరిశీలించి సంబంధిత పోలీస్‌స్టేషన్ అధికారులకు తక్షణమే సదరు ఫిర్యాదులపై చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేయాలని అదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. ప్రజల సమస్యలకు చట్టబద్ధమైన పరిష్కారం చూపించడం పోలీసు శాఖ బాధ్యత. ముఖ్యంగా భూ వివాదాలకు సంబంధించిన ఫిర్యాదులు ఎక్కువగా సివిల్ స్వభావం కలిగి ఉంటాయి. అలాంటి వివాదాలను సంబంధిత న్యాయస్థానాల ద్వారానే పరిష్కరించుకోవడం శాశ్వతమైన మరియు చట్టబద్ధమైన మార్గం. ఎవరూ చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకుని శాంతిభద్రతలకు భంగం కలిగించే చర్యలకు పాల్పడకూడదు. ఏవైనా వివాదాలు లేదా శాంతిభద్రతలకు సంబంధించిన సమస్యలు తలెత్తినప్పుడు వెంటనే పోలీసులను ఆశ్రయించాలి. ప్రజలకు న్యాయం, భద్రత, విశ్వాసం కల్పించడమే పోలీస్ శాఖ ప్రధాన లక్ష్యమని ఎస్పీ గారు అన్నారు ఈ రోజు ప్రజావాణిలో మొత్తం 22ఫిర్యాదుల్లో

16- భూతగాదాల ఫిర్యాదులు01 భార్యభర్తల పిర్యాదులు05- పరస్పర గొడవలకు సంబంధించిన ఫిర్యాదులు


# బీసీ చేతి వృత్తుల కళాకారులకు ఉత్పత్తులను, ప్రదర్శించి విక్రయించుకునే గొప్ప అవకాశం

**జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి, ఎం. సౌజన్య**




**రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాఫ్ రిపోర్టర్: మీడియా టుడే, జూన్ 29** : తెలంగాణ మోస్ట్ బ్యాక్వర్డ్ క్లాసెస్ డెవలప్మెంట్ కార్పొరేషన్ (TGMBCDC) హైదరాబాద్ ఆధ్వర్యంలో బోనాల పండుగ సందర్భంగా 16.జూలై.2026 నుండి 26.జూలై.2026 వరకు హైదరాబాద్ లోని అంబేద్కర్ విగ్రహం /ఐమాక్స్ గ్రౌండ్స్( దీజ జుఇఫ్త్రఐఎఖఐశీఐ-ఎబఎ-ఘుశ్రీవ) బీసీ ఎగ్జిబిషన్/సెల్ నిర్వహించబడనున్నది. ఈ ప్రదర్శనలో రాష్ట్రంలోని అర్హులైన బీసీ సంప్రదాయ చేతివృత్తుల కళాకారులకు తమ ఉత్పత్తులను ప్రదర్శించి విక్రయించుకునే అవకాశం కల్పించబడుతుంది. ఎంపికైన కళాకారులకు స్టాల్, వసతి, భోజన సౌకర్యంతో పాటు సిరిసిల్ల జిల్లా కేంద్రం నుండి హైదరాబాద్ వరకు ఒక వైపు రవాణా సౌకర్యం కల్పించబడునుఅందువల్ల రాజన్న సిరిసిల్ల జిల్లాకు చెందిన కుమ్మరి, మేదరి, కమ్మరి, వడ్రంగి, పద్మశాలి, గౌడ మరియు ఇతర బీసీ సంప్రదాయ చేతివృత్తుల కళాకారులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి ఎం సౌజన్య కోరారు ఆసక్తి గల కళాకారులు తమ పేరు, చిరునామా, మొబైల్ నంబర్, ఆధార్ నంబర్, వృత్తి వివరాలు మరియు ప్రదర్శించదలచిన ఉత్పత్తుల వివరాలతో జిల్లా బీసీ అభివృద్ధి అధికారి కార్యాలయం, కలెక్టరేట్, రాజన్న సిరిసిల్లలో 8.జూలై. 2026 సాయంత్రం 5 గంటల లోపు సంప్రదించి తమ దరఖాస్తులను సమర్పించగలరని.జిల్లా వెనుకబడిన తరగతుల అధికారి సౌజన్య తెలిపారు

# దొంగల బీభత్సం, భయాందోళనలో గ్రామస్తులు



**మెదక్ జిల్లా మీడియా టుడే జూన్ 29** మెదక్ జిల్లా వెల్దుర్తి మండలం ఆరెగూడెం గ్రామంలో దొంగల హల్‌చల్ దొంగతనాల భయం నెలకొన్న నేపథ్యంలో గ్రామస్తులు అప్రమత్తంగా ఉండాలని పోలీసులు సూచిస్తున్నారు.మెదక్ జిల్లా వెల్దుర్తి మండలంలోని ఆరెగూడెం గ్రామంలో అర్ధరాత్రి దొంగలు హల్‌చల్ సృష్టించారు. గ్రామానికి చెందిన చాకలి భాగ్యమ్మ, ఏర్పుల నవీన్ ఇళ్లలో దొంగతనాలు జరిగిన ఘటన స్థానికంగా కలకలం రేపింది.తెలిసిన వివరాల ప్రకారం, దొంగలు ఇళ్లలోకి చొరబడి నగదుతో పాటు కాళ్ల కడాలు, పట్ట గొలుసులు, పుస్తెల మరియు ఇతర విలువైన వస్తువులను అపహరించారు. ఉదయం నిద్రలేచిన కుటుంబ సభ్యులు వస్తువులు కనిపించకపోవడంతో దొంగతనం జరిగిన విషయం వెలుగులోకి వచ్చింది.ఈ ఘటనతో గ్రామస్తులు భయాందోళనకు గురయ్యారు. గ్రామంలో రాత్రి వేళల్లో పోలీసు గస్తీని పెంచాలని, దొంగలను త్వరగా గుర్తించి అరెస్ట్ చేయాలని స్థానికులు కోరుతున్నారు. ఘటనపై సమాచారం అందుకున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు సమాచారం.

# శ్రీ సరస్వతీ శిశు మందిర్‌లో ఘనంగా జ్యేష్ట పౌర్ణమి, ఏరువాక పూర్ణిమ యజ్ఞం



**కరీంనగర్ జిల్లా ప్రతినిధి : ఉదయం న్యూస్ , జూన్ 29 :** స్థానిక శ్రీ సరస్వతీ శిశు మందిర్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ లో జ్యేష్ట పౌర్ణమి మరియు ఏరువాక పూర్ణిమ సందర్బంగా పౌర్ణమి యజ్ఞం ఘనంగా నిర్వహించడం జరిగింది. పాఠశాల కార్యదర్శి కోల అన్నా రెడ్డి, ఎలగందుల శ్రీనివాస్, పులల శ్యామ్, జ.ఎ. సత్యనారయణ, కొంజర్ల మహేష్ యజ్ఞంలో పాల్గొనగా జ్యోషం అభిలాష్ యజ్ఞం గావించారు. ఏరువాక పూర్ణిమ రైతుల పండుగ అని రైతులకు పంటలు సుభిక్షంగా పండాలని కోరుకుంటున్నామని ఈ సంధర్భంగా పాఠశాల ప్రధానాచార్యులు మోర రణధీర్ తెలియచేసారు.ఈ కార్యక్రమంలో బల్మూరి కరుణాకర్ రావు, గట్టు శ్రీనివాస్, కొత్తూరి ముకుందశీ, గట్టు రాంప్రసాద్, నడిపెల్లి దీన్ దయాల్ రావు, అప్పిడి వకుళ దేవి, ఎలగందుల సత్యనారాయణ, మేచినేని దేవేందర్ రావు, చందా సుధాకర్, కునాడి రామ్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, రాపర్తి శ్రీనివాస్, తాటి రాజేశ్వర్ రావు, తణుకు మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి

**-కరీంనగర్ కలెక్టర్ చిత్రా మిశ్రా**





**కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , జూన్ 29** సోమవారం కరీంనగర్ కలెక్టరేట్ ఆడిటోరియంలో ప్రజావాణి నిర్వహించగా అదనపు కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే, శ్రీనివాస్ రెడ్డి,డీఆర్ఓ స్వామి, వివిధ శాఖల అధికారులతో కలిసి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ప్రజావాణి కి మొత్తం 225 దరఖాస్తులు వచ్చాయి. ఇందులో అత్యధికంగా గృహ నిర్మాణ శాఖకు 102, కరీంనగర్ నగరపాలికకు 62 దరఖాస్తులు వచ్చాయి.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ. వివిధ శాఖలలో పెండింగ్ లో ఉన్న కోర్టు కేసులు, ప్రజావాణి దరఖాస్తులను ఆరోహణ క్రమంలో పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.జిల్లాలోని హాస్టల్ల లో ఏర్పాటుచేసిన ఆర్వో ప్లాంట్ల వివరాలు, విద్యార్థుల సంఖ్య, గతంలో ప్లాంట్లను మరమ్మత్తు చేసిన ఏజెన్సీల వివరాలతో గూగుల్ షీట్ లో నమోదు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.రెడ్ క్రాస్ లో సభ్యత్వం తీసుకోవాలి. సమాజ సేవ, ఆపదలో ఉన్నవారికి సాయం అందించేందుకు రెడ్ క్రాస్ లో సభ్యత్వం తీసుకోవాలని కలెక్టర్ చిత్రా మిశ్రా పిలుపునిచ్చారు. రాష్ట్రంలోనే మన జిల్లా సభ్యత్వ నమోదులో ముందు ఉండేలా ఉద్యోగులు భాగస్వాములు కావాలని పేర్కొన్నారు.

# రైతుల అభ్యున్నతే సహకార బ్యాంకుల ప్రగతికి పునాది

**-రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు.**

**-కల్లూరులో పరిపాలన, మౌలిక వసతుల కేంద్రాలను తీర్చిదిద్దుతాం.**

**-రైతు బలపడితేనే బ్యాంకింగ్ వ్యవస్థ మరింత బలోపేతం.**

**-సత్తుపల్లి నియోజకవర్గం అభివృద్ధికి మరిన్ని ప్రాజెక్టులు తీసుకొస్తాం.**

**-కల్లూరులో ఖమ్మం జిల్లా కేంద్ర సహకార బ్యాంకు (డీసీసీబీ) బ్రాంచి నూతన భవనాన్ని ప్రారంభోత్సవం చేసిన మంత్రి.**



**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :** సహకార బ్యాంకులు రైతులకు, గ్రామీణ ప్రజలం దరికీ ఆర్థిక పరంగా అండగా నిలుస్తూ, పొదుపు, రుణాలు, ఇతర బ్యాంకింగ్ సేవలను సమర్థవంతంగా అందిస్తున్నాయని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. సత్తుపల్లి నియోజ కవర్గంలోని కల్లూరు పట్టణంలో సోమవారం ఖమ్మం జిల్లా కేంద్ర సహకార బ్యాంకు (డీసీసీబీ) కల్లూరు బ్రాంచ్ నూతన భవనాన్ని సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్‌తో కలిసి మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ రైతులకు మరింత చేరువలో, సౌకర్యవంతమైన బ్యాంకింగ్ సేవలు అందించాలనే ఉద్దేశ్యంతో కల్లూరులో నూతన భవనంలో డీసీసీబీ శాఖను ప్రారంభించామని తెలిపారు. రైతు సుభిక్షంగా ఉంటేనే సహకార బ్యాంకులు కూడా అభివృద్ధి చెందుతాయని అన్నారు. రైతుల ఆదాయం పెరిగి, వారు తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లించినప్పుడు బ్యాంకింగ్ వ్యవస్థ మరింత బలోపేతమవుతుందని, తద్వారా మరింత మంది రైతులకు రుణాలు అందించే అవకాశం ఏర్పడుతుందని తెలిపారు.కల్లూరు బ్రాంచ్ ఆర్థికంగా బలమైన శాఖగా ఎదగడానికి వ్యాపారవేత్తలు, ప్రజలు తమ డిపాజిట్లను సహకార బ్యాంకులోనే ఉంచేలా అధికారులు కార్యాచరణ రూపొందించాలని సూచించారు. బ్యాంకు బలోపేతమైతే స్థానిక వ్యాపారాలు కూడా అభివృద్ధి చెందుతాయని అన్నారు. సత్తుపల్లి నియోజకవర్గంతో తనకు ప్రత్యేక అనుబంధం ఉందని పేర్కొన్న మంత్రి, ప్రజలు తనపై ఉంచిన విశ్వాసంతో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టే అవకాశం లభించిందన్నారు. కల్లూరుకు రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేసినట్లు గుర్తు చేస్తూ, త్వరలో ఇంటిగ్రేటెడ్ సబ్ కలెక్టర్ కార్యాలయాన్ని కూడా ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రిని కోరినట్లు తెలిపారు. అన్ని ప్రభుత్వ శాఖలు ఒకే ప్రాంగణంలో ఉండేలా ఆధునిక పరిపాలనా సముదాయాన్ని ఏర్పాటు చేయడానికి కృషి చేస్తామని వెల్లడించారు. కల్లూరు మండలంలో సాగునీరు, తాగునీరు, రహదారులు, ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థలు, మౌళిక సదుపాయాల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నామని మంత్రి అన్నారు. గతంలో మండల కార్యాలయాలు, కళాశాల భవనాలు, నీటి పథకాలు, లిఫ్ట్ ఇరిగేషన్ వంటి అనేక అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేసిన విషయాన్ని గుర్తు చేశారు.వేంసూరులో నిర్మాణంలో ఉన్న పామాయిల్ ఫ్యాక్టరీ త్వరలో ప్రారంభమైతే స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని మంత్రి తెలిపారు. ఖమ్మం-- అశ్వారావుపేట పాత రహదారిని నాలుగు లైన్ల జాతీయ రహదారిగా అభివృద్ధి చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరినట్లు మంత్రి తెలిపారు. అలాగే గ్రీన్‌ఫీల్డ్ జాతీయ రహదారికి ఎగ్జిట్, ఇతర మౌళిక వసతుల కల్పనకు కూడా చర్యలు కొనసాగుతున్నాయని చెప్పారు. సత్తుపల్లి నియోజ కవర్గానికి రాష్ట్రవ్యాప్తంగా ఉన్న మంచి పేరును మరింత పెంచేలా అభివృద్ధి కార్యక్రమాలను కొనసాగిస్తామని, రాష్ట్ర ప్రభుత్వం లేదా కేంద్ర ప్రభుత్వం ద్వారా ఏ అవకాశం వచ్చినా ముందుగా సత్తుపల్లి నియోజకవర్గానికి తీసుకురావడానికి కట్టుబడి ఉంటానని మంత్రి తుమ్మల స్పష్టం చేశారు.కార్యక్రమంలో సత్తుపల్లి ఎమ్మెల్యేమట్టా రాగమయి దయానంద్ మాట్లాడుతూ, డిసిసిబి బ్యాంక్ ప్రయివేట్ బ్యాంకుల కంటే తక్కువ వడ్డీకే ఋణాలందిస్తున్నట్లు తెలిపారు. రైతులు సకాలంలో తీసుకున్న రుణాలు తిరిగి చెల్లించాలన్నారు. రైతులకు ఎన్ని రకాల రుణాలు వస్తాయో అధికారులు అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో డిసిఓ గంగాధర్, ఏసీపీ వసుంధర యాదవ్, బ్యాంక్ సిఇఓ ఎన్. వెంకట ఆదిత్య, డిజిఎం ఎం. సర్వేశ్వర రావు, ఎజిఎం బి. చందర్ రావు, మేనేజర్ ఎం. అనిత, కల్లూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ బాగం నీరజ, కల్లూరు మునిసిపల్ చైర్మన్ ఎం. మోహన్, ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

మీడియా టుడే

మంగళవారం, జూన్ 30, 2026

# గోపిశెట్టి నాగేశ్వరరావుకు నివాళులు

మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :



ఖమ్మం నగరానికి చెందిన గోపిశెట్టి నాగేశ్వరరావు అకాల మరణంకు చింతిస్తూ వారి ఇంటికి వెళ్ళి నివాళులు అర్పించిన మున్నూరు కాపు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మరియు జిల్లా కాంగ్రెస్ నాయకులు శెట్టి రంగారావు, మాజీ కార్పొరేటర్ రాపర్తి శరత్ కుమార్, నాళం సతీష్ తదితరులు.తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షులుగా రెండు పర్యాయాలు పనిచేసిన గోపీశెట్టితో సుదీర్ఘ అనుబంధాన్ని గుర్తు చేసుకున్న శెట్టి రంగారావు అనంతరం వారి కుమారులు ప్రసాద్, అశోక్,సంతోష్ లతో మాట్లాడి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియచేసారు.

# వ్యభిచార గృహంపై పోలీసుల మెరుపు దాడి

మీడియా టుడే ప్రతినిధి



నిజామాబాద్ జిల్లా జూన్ 29 : నిజామాబాద్? నగరంలోని రూరల్? పోలీస్?స్టేషన్? పరిధిలో వ్యభిచార గృహంపై పోలీసులు మెరుపుదాడి చేశారు. ఈ క్రమంలో పలువురిని అదుపులోకి తీసుకున్నారు. రూరల్? ఎస్.హెచ్?.ఓ శ్రీనివాస్? తెలిపిన వివరాల ప్రకారం.రూరల్ పీఎస్? పరిధిలోని హౌసింగ్ బోర్డు కాలనీలో గల ఓ ఇంట్లో వ్యభిచారం జరుగుతోందనే పక్కా సమాచారం మేరకు పోలీసులు దాడి చేశారు. ఈ సందర్భంగా నిర్వాహకులను అదుపులోకి తీసుకున్నారు. అలాగే ఓ మహిళ, పురుషుడిని సైతం పట్టుకున్నారు. విచారణలో నిందితులు నాలుగు నెలలుగా అద్దె ఇంట్లో రహస్యంగా వ్యభిచారం నిర్వహిస్తున్నట్లు, హైదరాబాద్‌కు చెందిన బ్రోకర్ ద్వారా మహిళలను ఇక్కడికి రప్పిస్తున్నట్లు తేలింది.ఈ కేసులో ప్రధాన నిందితులు ఇద్దరితో పాటు విటుడిని అరెస్టు చేయగా, బాధిత మహిళను రక్షించి సంబంధిత నిబంధనల ప్రకారం చర్యలు చేపట్టారు. బాధిత మహిళను న్యాయమూర్తి ఎదుట హాజరు పర్చడం జరిగిందన్నారు. హైదరాబాద్‌కు చెందిన బ్రోకర్ ప్రస్తుతం పరారీలో ఉండగా, ఆమె కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయని ఎస్?.హెచ్?.ఓ వివరించారు. వ్యభిచార గృహం నిర్వాహకులపై గతంలో నగరంలోని ఐదో టౌన్?లో వ్యభిచారానికి సంబంధించిన కేసు నమోదైనట్లు నిందితులు ఒప్పుకున్నారు. ఈ మేరకు నిజామాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# జనరిక్ మందులపై అపోహలు వద్దు

**- అవగాహనే ఆరోగ్యానికి ఆయుధం**

**సీనియర్ ఫార్మసిస్ట్ ( స్.చిన్న )**



**మందమర్రి రూరల్, జూన్ 29,మీడియా టుడే.**

మన దేశంలో ప్రతి సంవత్సరం వైద్య చికిత్సలపై కోట్ల రూపాయలు ఖర్చవుతున్నాయి. ముఖ్యంగా మధుమేహం, రక్తపోటు, గుండె జబ్బులు, థైరాయిడ్ వంటి దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడేవారు ప్రతినెలా మందుల కోసం అధిక మొత్తంలో డబ్బు వెచ్చించాల్సి వస్తోంది. అయితే, ఇదే చికిత్సను చాలా తక్కువ ఖర్చుతో పొందే అవకాశం ఉన్నప్పటికీ, చాలామంది ప్రజలు జనరిక్ మందులపై ఉన్న అపోహల కారణంగా వాటిని వినియోగించడానికి వెనుకంజ వేస్తున్నారు.జనరిక్ మందులు అంటే ఏమిటి?ఒక ఔషధాన్ని మొదటిసారి కనుగొన్న ఔషధ కంపెనీ దానికి పేటెంట్ హక్కులు పొందుతుంది. ఆ కాలం పూర్తయ్యాక, అదే ఔషధంలోని అదే యాక్టివ్ ఇంగ్రిడియెంట్ , అదే మోతాదు , అదే నాణ్యత, అదే ప్రభావం కలిగిన మందులను ఇతర కంపెనీలు కూడా తయారు చేయవచ్చు. వీటినే జనరిక్ మందులు అంటారు.అంటే, రోగాన్ని తగ్గించే అసలు ఔషధ పదార్థం ఒకటే. మారేది కేవలం కంపెనీ పేరు, ప్యాకింగ్, బ్రాండ్ పేరు మాత్రమే.చాలామంది "బ్రాండెడ్ మందులే మంచి ఫలితాలు ఇస్తాయి, జనరిక్ మందులు బలహీనంగా ఉంటాయి" అని భావిస్తారు. కానీ ఇది నిజం కాదు.బ్రాండెడ్ మందు అయినా, జనరిక్ మందు అయినా రెండింటిలోనూ ఉండే ప్రధాన ఔషధ పదార్థం ఒకటే. అందువల్ల వైద్యపరంగా రెండూ సమానంగా పనిచేస్తాయి. ప్రభుత్వ నాణ్యత ప్రమాణాలను పాటించిన తర్వాతే మార్కెట్లోకి విడుదల అవుతాయి.చాలామందికి వచ్చే ప్రధాన సందేహం -- "మంచి మందు అయితే ఇంత తక్కువ ధర ఎలా ఉంటుంది?"దీనికి కారణాలు ఇవి:1).భారీ ప్రకటనల ఖర్చు ఉండదు.2).డాక్టర్లకు మార్కెటింగ్ ఖర్చులు ఉండవు.3).ఆకర్షణీయమైన ప్యాకింగ్‌పై అధిక వ్యయం చేయరు.4).కొత్తగా ఔషధాన్ని కనిపెట్టడానికి అయ్యే పరిశోధన ఖర్చు ఉండదు.5).బ్రాండ్ విలువ కోసం అదనపు ధర వసూలు చేయరు.అందువల్ల అదే మందు 70--80 శాతం వరకు తక్కువ ధరలో లభిస్తుంది. నాణ్యతపై భయపడాల

# ఘనంగా శ్రీ ఫిజియోథెరపీ డాక్టర్ భరద్వాజ్ పుట్టినరోజు వేడుకలు

మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :



గత నాలుగు సంవత్సరాలుగా పేద ప్రజలకు వైద్య సేవలు అందిస్తూ తన తాత పాలేరు ఎమ్మెల్యే మాజీ కత్తుల శాంతయ్య,ఆశయ సాధన కోసం తను నిరంతరం పేద ప్రజలకు ఉచిత సేవలు అందిస్తానని , చిన్న పెద్ద అనే తేడా లేకుండా ప్రతి ఒక్కరుకు తనకు తోచిన విధంగా వైద్య రంగంలోనే కాకుండా పిల్లల చదువుల కోసం తన వంతు కృషి చేస్తానని వారి బంగారు భవిష్యత్తుకు నేను నా శశక్తుల ఆర్థిక ఎసులుబాటును అందిస్తాను,అదేవిధంగా పేద విద్యార్థులకు మరియు బడుగు బలహీన వర్గాల పేద ప్రజలతోపాటు అంగవైకల్యం కలిగిన వ్యక్తులకు ఫ్రీగా ఫిజియోథెరపీ సేవలు అందిస్తానని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో హాస్పటల్ సిబ్బంది, బాలు, వెంకటేష్, సురేష్, రఘు, వర్షిని, రమ్య,మరియు తోటి డాక్టర్లు పాల్గొన్నారు.

# సాయి నగర్ కాలనీలో ఓటర్ జాబితా పక్షాలన పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ

**మీడియా టుడే అచ్చంపేట (జూన్ 29):**



అచ్చంపేట పట్టణంలోని సాయి నగర్ కాలనీలో ఎస్ఐఆర్ (సార్) ప్రక్రియలో భాగంగా సోమవారం నిర్వహించిన ఓటరు జాబితా ప్రక్షాళన కార్యక్రమంలో నాగర్‌కర్నూల్ జిల్లా డీసీసీ అధ్యక్షులు, అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ పాల్గొన్నారు.ఈ సందర్భంగా బూత్ లెవల్ అధికారులు ( బి ఎల్ ఓ లు), బూత్ లెవల్ ఏజెంట్లు (బి ఎల్ ఎ లు) అలాగే ప్రజలకు పలు కీలక సూచనలు చేశారు. ఓటరు జాబితా ప్రక్షాళనను పారదర్శకంగా, నిబంధనలకు అనుగుణంగా నిర్వహించాలని అధికారులకు సూచించారు. అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటరు జాబితాలో నమోదు కావాలని, అనర్హుల పేర్లను తొలగించే ప్రక్రియను నిష్పక్షపాతంగా చేపట్టాలని పేర్కొన్నారు.ప్రజలు తమ ఓటరు వివరాలను తప్పనిసరిగా పరిశీలించుకోవాలని, అవసరమైన మార్పులు, చేర్పులు, తొలగింపుల కోసం సంబంధిత అధికారులను సంప్రదించాలని ఎమ్మెల్యే సూచించారు.ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత విలువైనదని, ప్రతి అర్హుడూ తన ఓటు హక్కును కాపాడుకునేలా అప్రమత్తంగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో అధికారుకు బి ఎల్ ఏ లు, నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

# ఐటీడీఏ పీఓ రాహుల్ సేవలు ఆదర్శప్రాయం

**- గిరిజనాభివృద్ధికి విశేష కృషి చేసిన అధికారి: ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు**

**- అందరి సహకారంతోనే విజయాలు సాధ్యమయ్యాయి: ఐటీడీఏ పీఓ బి. రాహుల్**




**భద్రాచలం,జూన్ 27 (మీడియా టుడే):**

గిరిజనుల అభ్యున్నతిని లక్ష్యంగా చేసుకుని అంకితభావంతో పనిచేసిన ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ సేవలు ఆదర్శప్రాయమని భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు అన్నారు.సోమవారం ఐటీడీఏ సమావేశ మందిరంలో నిర్వహించిన ఐటీడీఏ పీఓ బి. రాహుల్ రెండేళ్ల పాలన విజయోత్సవ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.గత రెండేళ్లలో గిరిజన ప్రాంతాల్లో విద్య, వైద్యం, వసతి, క్రీడలు, సంస్కృతి, జీవనోపాధి రంగాల్లో పలు వినూత్న కార్యక్రమాలు అమలు చేసి అభివృద్ధికి కొత్త దిశను చూపారని కొనియాడారు. పరిపాలన అంటే కేవలం కార్యాలయాలకే పరిమితం కాకుండా ప్రజల జీవితాల్లో మార్పు తీసుకురావడమేనని రాహుల్ నిరూపించారని పేర్కొన్నారు.గిరిజన సంస్కృతిని పరిరక్షిస్తూ, ఆధునిక విద్య, ఉపాధి అవకాశాల వైపు గిరిజన యువతను నడిపించడంలో ఆయన చేసిన కృషి ప్రశంసనీయమన్నారు. గిరిజన సంక్షేమానికి చేపట్టిన కార్యక్రమాలకు రాష్ట్ర, జాతీయ స్థాయిలో గుర్తింపు రావడం భద్రాచలం ప్రాంతానికి గర్వకారణమని తెలిపారు.అందరి సహకారంతోనే విజయాలు – పిఓ రాహుల్...ఈ సందర్భంగా ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ మాట్లాడుతూ, గత రెండేళ్లలో సాధించిన విజయాలు ఒక్కరి కృషి వల్ల సాధ్యమైనవి కాదని, ప్రజాప్రతినిధులు, అధికారులు, ఉద్యోగులు, ఉపాధ్యాయులు, గిరిజన ప్రజల సహకారంతోనే సాధ్యమయ్యాయని అన్నారు.గిరిజన విద్యార్థుల విద్యా ప్రమాణాలు పెంచేందుకు 'ఉద్దీపకం' వర్క్‌బుక్ కార్యక్రమాన్ని అమలు చేయడం వల్ల విద్యార్థుల్లో అభ్యసన సామర్థ్యం గణనీయంగా పెరిగిందని తెలిపారు. కెరీర్ గైడెన్స్ కార్యక్రమాల ద్వారా విద్యార్థులకు ఉన్నత విద్య, ఉద్యోగ అవకాశాలపై అవగాహన కల్పించామని చెప్పారు.క్రీడా రంగంలో గిరిజన విద్యార్థులను ప్రోత్సహించి రాష్ట్ర, జాతీయ స్థాయిలో గుర్తింపు వచ్చేలా చర్యలు తీసుకున్నామని తెలిపారు. ట్రైబల్ మ్యూజియాన్ని ఆధునీకరించి లక్షన్నర మందికి పైగా సందర్శకులను ఆకర్షించామని, దాని అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం నుంచి రూ.1 కోటి నిధులు మంజూరయ్యాయని పేర్కొన్నారు.కోయ గిరిజనుల ఇలవేల్పుల చరిత్రను భావితరాలకు అందించేందుకు ప్రత్యేక గ్రంథాన్ని రూపొందించామని, గిరిజన రైతులు, మహిళా సంఘాల ఉత్పత్తులకు మార్కెట్ కల్పించేందుకు ప్రారంభించిన భద్రగిరి మార్ట్ నేడు గిరిజన కుటుంబాలకు ఆర్థిక భరోసాగా నిలుస్తోందని చెప్పారు. అనంతరం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు ఐటీడీఏ పీఓ రెండేళ్ల ప్రగతిని ప్రతిబింబించే పోస్టర్‌ను ఆవిష్కరించారు. రెండేళ్ల సేవలను పురస్కరించుకుని కేక్ కట్ చేసి రాహుల్‌కు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, భద్రాచలం సర్పంచ్ పూనెం కృష్ణ, ఐటీడీఏ యూనిట్ అధికారులు, వివిధ శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

# వర్షాల నేపథ్యంలో రైతు ఆశీర్వాద సభ వాయిదా

**-డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు.**

**-రైతు భరోసా పంపిణీ అనంతరం ఘనంగా రైతు ఆశీర్వాద సభ నిర్వహిస్తాం.**

**-రైతు సంక్షేమంలో తెలంగాణ రాష్ట్రం దేశానికే ఆదర్శం. వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు.**



**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :-**

ఇందిరమ్మ ప్రజా ప్రభుత్వం చేపడుతున్న రైతు సంక్షేమ, ప్రజా కార్యక్రమాలను మెచ్చి వరణ దేవుడు కరుణించాడని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. ఈనెల 30న చింతకాని మండలం జగన్నాథపురం లో నిర్వహించనున్న రైతు ఆశీర్వాద సభ సభా ప్రాంగణాన్ని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, పోలీస్ కమీషనర్ సునీల్ దత్, వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ లతో కలిసి డిప్యూటీ సీఎం సోమవారం పరిశీలించారు. అనంతరం డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు మీడియాతో మాట్లాడాతూ,వాతావరణ పరిస్థితులు, వర్షాల కారణంగా ఈ నెల 30న ఖమ్మం జిల్లా చింతకాని మండలం మత్కేపల్లి క్రాస్ రోడ్, జగన్నాథపురం గ్రామంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరవనున్న రైతు ఆశీర్వాద సభను వాయిదా వేస్తున్నట్లు ప్రకటించారు. రైతులు, ప్రజలు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉండాలనే ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు అన్నారు. వారం రోజులుగా కురుస్తున్న వర్షాలతో సభా ప్రాంగణం పూర్తిగా బురదమయంగా మారిందని, ప్రస్తుత పరిస్థితుల్లో లక్షలాది మంది రైతుల సమక్షంలో సభ నిర్వహించడం సాధ్యం కాదని తెలిపారు.రైతు సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్న ఇందిరమ్మ ప్రజా ప్రభుత్వం రైతుల సౌకర్యాన్ని దృష్టిలో పెట్టుకొని సభను వాయిదా వేస్తోందని పేర్కొన్నారు. తొలుత ప్రారంభోత్సవ సభగా నిర్వహించాలని భావించిన ఈ కార్యక్రమాన్ని, ఇప్పుడు రైతు భరోసా పంపిణీ పూర్తయిన అనంతరం మరింత వైభవంగా 'రైతు ఆశీర్వాద సభ' పేరుతో ముగింపు వేడుకగా నిర్వహిస్తామని డిప్యూటీ సీఎం స్పష్టం చేశారు.వాతావరణ శాఖ నివేదికల ప్రకారం జిల్లాలో జూలై 3 లేదా 4వ తేదీ వరకు వర్షాలు కొనసాగే అవకాశం ఉందని తెలిపారు. రైతులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా మరో వారం రోజుల వాతావరణ పరిస్థితులను సమీక్షించి, పరిస్థితులు అనుకూలిస్తే జూలై 6, 7 లేదా 8వ తేదీల్లో సభ నిర్వహించేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు వెల్లడించారు.ఈ భారీ బహిరంగ సభను విజయవంతం చేసేందుకు స్థానిక మంత్రులు, ప్రజాప్రతినిధులు, జిల్లా అధికార యంత్రాంగం సమన్వయంతో ఏర్పాట్లు కొనసాగిస్తున్నట్లు తెలిపారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా రైతులు, ప్రజలు ఈ సభపై విశేష ఆసక్తి చూపుతున్నారని, వాతావరణం అనుకూలించిన వెంటనే నిర్వహించే రైతు ఆశీర్వాద సభ ప్రజలు ఊహించని స్థాయిలో విజయవంతం అవుతుందని డిప్యూటీ సీఎం విశ్వాసం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ వర్షాల కారణంగా చింతకాని మండలంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొనాల్సిన రైతు ఆశీర్వాద సభను వాయిదా వేసినట్లు తెలిపారు. రైతుల భద్రత, ప్రజల సౌకర్యాన్ని దృష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. వర్షం అడ్డొచ్చినా రైతు సంక్షేమం ఆగదని, రైతు భరోసా నిధుల విడుదలకు సీఎం సిద్ధంగా ఉన్నారని,మంగళవారం హైదరాబాద్‌లోని శిల్పకళా వేదికలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతు భరోసా పథకం నిధులను విడుదల చేస్తారని మంత్రి వెల్లడించారు. అనంతరం రాష్ట్రవ్యాప్తంగా రైతుల ఖాతాల్లో రైతు భరోసా నిధులు జమ చేసే ప్రక్రియ ప్రారంభమవుతుందని తెలిపారు.రైతు భరోసా, రుణమాఫీ అంశాలపై ప్రతిపక్ష నాయకులు అర్థంపర్థం లేని విమర్శలు చేస్తున్నారని మంత్రి అన్నారు. గత ప్రభుత్వం పదేళ్లలో రైతు బంధు కింద రూ. 72 వేల కోట్లు అందించగా, ప్రజా ప్రభుత్వం కేవలం రెండున్నరేళ్లలోనే రైతు భరోసా ద్వారా రూ. 36 వేల కోట్ల సాయం అందించిందని అన్నారు.యూరియా పంపిణీ కోసం రూపొందించిన యాప్ ద్వారా రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఎరువులు అందుతూ ఉన్నాయని, దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణ ప్రభుత్వం అన్ని రకాల పంటలను మద్దతు ధరకు కొనుగోలు చేస్తోందని మంత్రి స్పష్టం చేశారు. వానాకాలం సాగు ప్రారంభమవుతున్న నేపథ్యంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా రైతు భరోసా పథకం కింద కేవలం తొమ్మిది రోజుల్లోనే రూ.9 వేల కోట్లను రైతుల బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తామని తెలిపారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం రైతు సంక్షేమాన్ని అత్యంత ప్రాధాన్యంగా తీసుకుని పనిచేస్తోందని, ఈ పాలనలో తెలంగాణలో రైతు రాజ్యం సాకారమై దేశానికే మార్గదర్శకంగా నిలుస్తుందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, ఆర్ అండ్ బి ఎస్ఇ యాకుబ్, విద్యుత్ శాఖ ఎస్ఇ శ్రీనివాసాచారి, పీఆర్ ఎస్ఇ వెంకట్ రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య, మహబూబాబాద్ జిల్లా వ్యవసాయ అధికారి విజయ చందర్, డిఆర్డీవో శ్రీరామ్, ఖమ్మం ఆర్డీవో శ్రీనివాస్, జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి సునీల్ రెడ్డి, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఉద్యోగుల సేవలు చిరస్మరణీయం

**జిల్లా కలెక్టర్ అంకిత్- పదవీ విరమణ పొందిన నలుగురు ఉద్యోగులకు ఘన సన్మానం**



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో వాసు,జూన్ 29(మీడియా టుడే):**

ప్రజలకు సుదీర్ఘకాలం పాటు అంకితభావంతో, నిబద్ధతతో సేవలందించిన ప్రభుత్వ ఉద్యోగుల సేవలు ఎప్పటికీ చిరస్మరణీయమని జిల్లా కలెక్టర్ అంకిత్ అన్నారు. సోమవారం ఐడీఓసీ కార్యాలయం సమావేశ మందిరంలో పదవీ విరమణ పొందిన సీపీఓ కె. సంజీవరావు, డీవీఏహెచ్ఓ డాక్టర్ వెంకటేశ్వర్లు, హౌసింగ్ శాఖ అసిస్టెంట్ ఇంజనీర్ చి. రమేష్‌బాబు, ఆఫీస్ సబార్డినేట్ అంజనేయులకు ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వేణుగోపాల్‌తో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,పదవీ విరమణ ప్రతి ఉద్యోగి జీవితంలో ఒక ముఖ్యమైన మైలురాయి అని అన్నారు. 30 నుంచి 40 సంవత్సరాల పాటు ప్రభుత్వ సేవలో ప్రజల సంక్షేమం కోసం పనిచేయడం గొప్ప విషయమని, విధి నిర్వహణలో సంపాదించిన అనుభవం, ప్రజల ఆదరణ జీవితాంతం వెంట ఉంటాయని పేర్కొన్నారు. పదవీ విరమణ అనంతరం కూడా సమాజానికి సేవ చేసే అవకాశాలు ఎన్నో ఉన్నాయని, తమ అనుభవాలను ప్రస్తుత ఉద్యోగులతో పంచుకుంటూ మార్గదర్శకులుగా నిలవాలని సూచించారు.అనంతరం జిల్లా కలెక్టర్ అంకిత్, అదనపు కలెక్టర్ వేణుగోపాల్‌లు పదవీ విరమణ పొందిన ఉద్యోగులకు శాలువాలు కప్పి, జ్ఞాపికలు అందజేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పదవీ విరమణ పొందిన ఉద్యోగులు తమ సేవా అనుభవాలను పంచుకుంటూ జిల్లా యంత్రాంగం, సహోద్యోగులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా స్థాయి అధికారులు, వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలి

**జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా**





ప్రజావాణి లో 137 పిర్యాదుల స్వీకరణ.

**మహబూబ్నగర్ మీడియా టుడే ప్రతినిధి:**

ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలిలని జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా అధికారులకు ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా, రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.ఎల్.బి హరిప్రియతో కలిసి అర్జిదారుల నుండి దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా అర్జిదారుల సమస్యలను జిల్లా కలెక్టర్ శ్రద్ధగా విన్నారు. ప్రతి సమస్యను పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని ఆమె అర్జిదారులకు హామీ ఇచ్చారు. జిల్లా అధికారులతో నిర్వహించిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజలు ప్రభుత్వ కార్యాలయాలకు వచ్చినప్పుడు వారి సమస్యలను తీర్చేందుకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. అధికారులు ప్రజల సమస్యలను ఓర్పుగా విని, సాధ్యమైనంత త్వరగా పరిష్కరించాలని ఆదేశించారు. పరిష్కారం లేని సమస్యలైతే అందుకు గల కారణాలను స్పష్టంగా ప్రజలకు వివరించాలని, పారదర్శకంగా వ్యవహరించాలని సూచించారు.ప్రజలకు సంబంధించిన ఫైళ్లను అనవసరంగా పెండింగ్‌లో ఉంచకుండా నిర్దేశిత గడువులో పరిష్కరించాలని, ప్రతి కార్యాలయంలో ఫైళ్ల కదలిక నిరంతరంగా కొనసాగాలని ఆదేశించారు. ప్రజా ఫిర్యాదులు, ప్రజావాణి దరఖాస్తులు, గ్రీవెన్స్ పోర్టల్‌లో పెండింగ్‌లో ఉన్న అంశాలను అధికారులు ఎప్పటికప్పుడు సమీక్షించి త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. జూలై 1న నిర్వహించే ప్రత్యేక ప్రజావాణి కార్యక్రమంలో పోలీసు, వైద్య, పౌర సరఫరాలు, హౌసింగ్, మున్సిపల్, విద్యుత్, ఉపాధి, రెవెన్యూ తదితర శాఖల అధికారులు ఉదయం 10.30 గంటలకు సంబంధిత తహసీల్దార్ కార్యాలయాల్లో తప్పనిసరిగా హాజరుకావాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ ప్రజావాణిలో మున్సిపల్, పంచాయతీరాజ్, జిల్లా సంక్షేమం, వ్యవసాయం, పౌరసరఫరాల శాఖ, భూ సర్వే రికార్డుల శాఖ, గృహ నిర్మాణం, రోడ్డు రవాణా, పోలీస్, విద్యుత్ శాఖ, విద్య, వైద్యం, అటవీ, గ్రామీణ అభివృద్ధి, తదితర శాఖలకు సంబంధించిన మొత్తం 137 వినతులను అధికారులు స్వీకరించారు.ఈ కార్యక్రమంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.ఎల్.బి. హరిప్రియ, అసిస్టెంట్ కలెక్టర్ అండర్ ట్రైనీ సాయి శివాని, భూ సేకరణ ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్ రామ్ రెడ్డి, డి.ఆర్.ఓ ఎ.నిర్మల, జడ్.పి.సి.ఈ.ఓ, ఇంచార్జి డి.పి.ఓ వెంకటరెడ్డి, డి.ఆర్.డి.ఓ నరసింహులు, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజనం పథకాన్ని ఏర్పాటు చేయాలి

### యు ఎస్ ఎఫ్ ఐ రాష్ట్ర నాయకులు ఎండి సయ్యద్

**మీడియా టుడే అచ్చంపేట (జూన్ 29):**



అచ్చంపేట పట్టణ కేంద్రంలో యుఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో బాలికల జూనియర్ కళాశాలలో తనిఖీలో భాగంగా విద్యార్థుల సమక్షంలో యుఎస్ఎఫ్ఐ రాష్ట్ర నాయకులు ఎండి సయ్యద్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేయాలని. వారు డిమాండ్ చేశారు. అదేవిధంగా దూర ప్రాంతం నుంచి వస్తున్న విద్యార్థులకు మధ్యాహ్నము పూట టిఫిన్ బాక్సులు తెచ్చుకోలేక ఇబ్బందులు పడుతున్న పేద విద్యార్థులకు న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు. అదేవిధంగా జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేస్తే పేద విద్యార్థులకు న్యాయం చేకూర్చినట్లు అవుతుందని వారు ప్రభుత్వాన్ని కోరారు. పేద విద్యార్థులే ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చేరి చదువుకుంటారని కాబట్టి వారికి తగు సౌకర్యాలు కల్పించాలని వారు అన్నారు. అదేవిధంగా విద్యార్థులకు మౌలికమైన వసతులు కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు వెంటనే అధికారులు స్పందించి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో తనిఖీ చేసి. పేద విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం ఏర్పాటు అయ్యేలా కృషి చేయాలని వారు అధికారులను కోరారు ఈ కార్యక్రమంలో యు ఎస్ఎఫ్ఐ అచ్చంపేట నాయకులు లడ్డు, వాసుదేవ్, విజయలక్ష్మి, అశ్విని, నిఖిత, మరియు కళాశాల విద్యార్థినిలు పాల్గొన్నారు.

# ఘనంగా ఏరువాక పూర్ణిమ వేడుకలు

**ఆలయాల చుట్టూ ఎడ్లతో ప్రదక్షిణలు చేసిన రైతులు**

**భూమాత, పశువులకు ప్రత్యేక పూజలు.**

**సమృద్ధిగా వర్షాలు కురిసి పంటలు బాగా పండాలని ప్రార్థనలు**



**నారాయణఖేడ్, జూన్ 29:**
నారాయణఖేడ్ నియోజకవర్గ వ్యాప్తంగా రైతులు సోమవారం ఏరువాక పూర్ణిమ పండుగను భక్తిశ్రద్ధలతో, ఉత్సాహంగా జరుపుకున్నారు. వ్యవసాయానికి ఆధారమైన ఎడ్లను శుభ్రంగా కడిగి, రంగురంగుల రంగులతో అలంకరించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామ దేవాలయాల చుట్టూ ఎడ్లతో ప్రదక్షిణలు చేస్తూ సంప్రదాయ పద్ధతిలో పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులు భూమాతకు, పశువులకు పూజలు చేసి, ఈ ఏడాది సమృద్ధిగా వర్షాలు కురిసి పంటలు బాగా పండాలని ప్రార్థించారు. పాడి పరిశ్రమతో పాటు వ్యవసాయ రంగం అభివృద్ధి చెందాలని, రైతుల కుటుంబాల్లో సుఖసంతోషాలు నెలకొనాలని ఆకాంక్షించారు. గ్రామాల్లో ఏరువాక పూర్ణిమ సందర్భంగా సంప్రదాయ వేడుకలు, రైతుల సందడి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. చిన్నారులు, మహిళలు కూడా వేడుకల్లో పాల్గొని పండుగ వాతావరణాన్ని మరింత శోభాయమానం చేశారు. రైతులు ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకుంటూ ఆనందోత్సాహాల మధ్య ఏరువాక పండుగను జరుపుకున్నారు.

# ప్రజావాణికి 122 ఫిర్యాదులు


**నిజామాబాదు జూన్29 (మీడియా టుడే ప్రతినిధి):**



ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులను ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 122 ఫిర్యాదులు అందాయి. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు, అదనపు కలెక్టర్లు కిరణ్ కుమార్,భుజంగరావు, ట్రైనీ కలెక్టర్ సురేష్, డీఆర్ఓ గీత, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, జిల్లా పరిషత్ సీఈఓ సాయాగౌడ్, డీపీఓ శ్రీనివాస్, డీఆర్డీఓ సాయన్నలకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. ఫిర్యాదులను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. అన్ని శాఖల అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలని అన్నారు. వేసవి సెలవుల అనంతరం విద్యా సంస్థలు తిరిగి ప్రారంభం అయిన నేపథ్యంలో మండల ప్రత్యేక అధికారులు, మండల విద్యాధికారులు క్షేత్రస్థాయిలో విధిగా సందర్శిస్తూ సౌకర్యాలను పరిశీలించాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఉమామహేశ్వర పుణ్యక్షేత్రంలో డ్రగ్స్‌కు వ్యతిరేక 5కే రన్ విజయవంతం

**మీడియా టుడే అచ్చంపేట (జూన్ 29):**




నల్లమల్ల రన్నర్స్ ఆధ్వర్యంలో సోమవారం డ్రగ్స్ వ్యతిరేక 5కే విజయవంతంగా ముగిసింది డ్రగ్స్ పై అవగాహన కార్యక్రమం లో చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని, డ్రగ్స్ కు బానిస కాకుండా ఆరోగ్యాన్ని జీవితాన్ని ఎంచుకోవాలని, పిలుపునిచ్చారు ప్రతి ఒక్కరు నిత్యం ఆరోగ్యానికి కోసం నడక లేదా పరుగు అలవాటు చేసుకోవాలని డ్రగ్స్ కు నో చెప్పాలని సూచించారు. ఆరోగ్యకరమైన జీవితానికి పెంచుకోవాలని సందేశం ప్రజలకు ఇచ్చారు.

# జిల్లా ఓపెన్ స్కూల్ కోఆర్డినేటర్ నియామకం రద్దు చేయాలి

### ప్రభుత్వ యాజమాన్య అర్హత కలిగిన స్కూల్ అసిస్టెంట్ చేత కోఆర్డినేటర్ పోస్ట్ ని భర్తీ చేయాలని జిటిఏ డిమాండ్

**మహబూబ్నగర్ మీడియా టుడే ప్రతినిధి:**





జిల్లా ఓపెన్ స్కూల్ కోఆర్డినేటర్ నియామకం రద్దుచేసి ప్రభుత్వ యాజమాన్యంలోని అర్హత కలిగిన ఉపాధ్యాయుని కోఆర్డినేటర్ గా నియమించాలని గవర్నమెంట్ టీచర్ అసోసియేషన్ డిమాండ్ చేశారు. ప్రస్తుతం ఓపెన్ జిల్లా ఓపెన్ స్కూల్ కోఆర్డినేటర్ గా పనిచేస్తున్న (టాస్) శివయ్య నియామకం ప్రభుత్వ ఉత్తర్వులు మరియు హైకోర్టు తీర్పునకు పూర్తిగా వ్యతిరేకమని ప్రభుత్వ ఉపాధ్యాయ సంఘం కమిటీ సభ్యులు నాగరాజు, సాజిద్ హుస్సేన్ మరియు రఘురాం రెడ్డిలు ఆరోపించారు. ఈ సూచనలని పరిగణలోకి తీసుకొని అక్రమంగా నియమితులైన ఎం శివయ్యను తొలగించి ప్రభుత్వ యాజమాన్యంలో పనిచేస్తున్న అర్హత కలిగిన స్కూల్ అసిస్టెంట్ చేత ఈ కోఆర్డినేటర్ పదవిని భర్తీ చేయవలసిందిగా ప్రభుత్వ ఉపాధ్యాయుల సంఘం డిమాండ్ చేస్తూ సోమవారం రోజు ప్రజావాణిలో కలెక్టర్కు ఫిర్యాదు చేశారు

# ఉపాధి హామీ పనిలో అవినీతి ఆరోపణలు

### అధికారుల లోపమే అంటున్న ప్రజలు



**చిలుకూరు,జూన్ 29 (మీడియా టుడే ప్రత్యేక కథనం) -:**
చిలుకూరు మండలం రామాపురం గ్రామంలో ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న గ్రామ ప్రజలు మాట్లాడుతూ గ్రామంలో గ్రామీణ ఉపాధి హామీ పని పథకంలో పనిచేస్తున్న ప్రజలకు వారం రోజులు పని చేయించుకుని ఐదు రోజులే పని దినాలు కట్టిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అలాగే గ్రామంలో రాజకీయ నాయకులకు పని చేయకపోయినా మాస్టర్ వస్తుంది అటెండెన్స్ పడుతుంది.డబ్బులు వస్తున్నాయని పలువురు ప్రజాప్రతినిధులు ప్రజలు అనుకుంటున్నారు. ఏమి తెలియని అమాయకులను కష్టం చేయించుకుని రాజకీయ నాయకులకు పని చేయకపోయినా మాస్టర్ వేస్తున్నారని గ్రామంలో గుసగుసలు వినిపిస్తున్నాయి. ఇదేమిటని ప్రశ్నిస్తే నెక్స్ట్ పని దినాలు పెట్టడం కూడా మానేస్తున్నారని కొందరు ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఇది ఇలాగా ఉంటే కొందరు ప్రజాసంఘాల నాయకులు మాట్లాడుతూ అసలు గ్రామంలో సరైన మేటి లేదని చట్టపరంగా ఉపాధి హామీ పనిలో ఫీల్డ్ అసిస్టెంట్ గా బీసీలకు దక్కాలి కానీ అధికార పార్టీ నాయకుల అండతో కొందరి సపోర్ట్ తో అధికార పార్టీ నాయకుడైన ఒక లీడర్ కు వొప్పు చెప్పటంపై ప్రజలు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాజకీయంగా ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఉపాధి హామీ పని పథకంలో రాజకీయ కోణాలు చూపిస్తున్నారని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు .ఇప్పటికైనా మండలా ధికారులు జిల్లా స్థాయి అధికారులు గ్రామ ప్రజలు పొలిటికల్ లీడర్లు అందరూ గ్రామ ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని పర్మినెంట్ ఉపాధి హామీ పని మేటిని ఏర్పాటు చేయాలని ప్రజలకు సకాలంలో డబ్బులు అందేలాగా పని దినాలు కల్పించే లాగా సర్వ తీసుకోవాలని గ్రామ ప్రజలు ఈవిధ సంఘాలు పార్టీ నాయకులు కోరుతున్నారు.

# మర్యాద ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో స్కూల్ బ్యాగుల పంపిణీ కార్యక్రమం

### పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ.

**మీడియా టుడే అచ్చంపేట (జూన్ 29):**
అచ్చంపేట నియోజకవర్గం ఉప్పునుంతల మండల కేంద్రంలో గల ప్రభుత్వ పాఠశాలలో చదువుకుని అమెరికాలో స్థిరపడిన (మర్యాద శ్రీనివాస్ రెడ్డి, మర్యాద రుక్మారెడ్డి) మర్యాద ఫౌండేషన్ తరపున పాఠశాలలకు సహాయ సహకారాలు అందించాలనే ఉద్దేశంతో ఉప్పునుంతల గ్రామ పంచాయతీ పరిధిలోని ప్రాథమిక పాఠశాలల విద్యార్థులకు 200 స్కూల్ బ్యాగులనుస్థానిక ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ చేతుల మీదుగా మర్యాద ఫౌండేషన్ కో-ఆర్డినేటర్ కృష్ణారెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేను గత 2 సంవత్సరాలుగా విద్యార్థులు అందరికీ స్కూల్ బ్యాగులు మరియు బూట్లు పంపిణీ చేయడం జరుగుతుందని తెలియజేశారు. అనంతరం ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ మాట్లాడుతూ మర్యాద ఫౌండేషన్ కోఆర్డినేటర్ కృష్ణారెడ్డి నీ తన సొంత ఊర్లో చదువుకొని ఉన్నత శిఖరాలకు చేరుకునే తన తల్లి మరియు తమ గ్రామంలో చదువుకున్న పాఠశాల రుణం తీర్చుకున్నందుకు ఎమ్మెల్యే వారిని ప్రత్యేకంగా అభినందించారు ఇలాంటి సేవా కార్యక్రమాలు ఒక ఉప్పునుంతల మండల కేంద్రంలో కాకుండా పరిసరాల ప్రాంతాల్లో కూడా చేయాలని కృష్ణారెడ్డి కి ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో డిసిసి ఉపాధ్యక్షులు కట్ట అనంత రెడ్డి, డిసిసి ప్రధాన కార్యదర్శి మల్ రెడ్డి వెంకట్ రెడ్డి, మండల అధ్యక్షులు కర్నె లక్ష్మీనారాయణ, మాజీ ఎంపీపీ అరుణ నరసింహారెడ్డి గారు, గ్రామ సర్పంచ్ చింతగలా శ్రీనివాసులు ఎంఈఓ జే శ్రీనివాస్ రెడ్డి, ప్రజా ప్రతినిధులు అధికారులు, ఉపాధ్యాయులు, ప్రజా ప్రతినిధులు, విద్యార్థులు, ప్రజలు పాల్గొన్నారు.



# గ్రామ పంచాయతీ కార్యాలయ నిర్మాణంలో విద్యుత్ చౌర్యం

### సింగిల్ ఫేజ్ లైన్‌కు నేరుగా వైర్లు.. కాంట్రాక్టర్ తీరుపై గ్రామస్థుల ఆగ్రహం



**మెదక్ జిల్లా మీడియా టుడే జూన్ 29**
మెదక్ జిల్లా, రామాయంపేట:మెదక్ జిల్లా రామాయంపేట మండలం వెంకటాపూర్ (ఆర్) గ్రామంలో నిర్మాణంలో ఉన్న గ్రామ పంచాయతీ కార్యాలయ భవన పనుల్లో విద్యుత్ చౌర్యం జరుగుతోందనే ఆరోపణలు స్థానికంగా చర్చనీయాంశంగా మారాయి. ప్రభుత్వ భవనం నిర్మాణం కోసం విద్యుత్ శాఖ నుంచి తాత్కాలిక కనెక్షన్ తీసుకోకుండా, సింగిల్ ఫేజ్ విద్యుత్ లైన్‌కు నేరుగా వైర్లు తగిలించి నిర్మాణ పనులకు విద్యుత్ వినియోగిస్తున్నట్లు గ్రామస్థులు ఆరోపిస్తున్నారు.గ్రామంలోని విద్యుత్ స్తంభం వద్ద నుంచి నేరుగా వైర్లు తీసి మిక్సర్ మిషన్లు, ఇతర నిర్మాణ పరికరాలకు విద్యుత్ సరఫరా చేస్తున్నారని స్థానికులు చెబుతున్నారు. విద్యుత్ శాఖ అనుమతి లేకుండా ఈ విధంగా విద్యుత్ వినియోగించడం విద్యుత్ చౌర్యం కిందకు వస్తుందని, అయినప్పటికీ సంబంధిత కాంట్రాక్టర్ ఎలాంటి భయం లేకుండా బహిరంగంగానే పనులు కొనసాగిస్తున్నారని విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఒకవైపు విద్యుత్ బిల్లులు చెల్లించకపోతే సామాన్య ప్రజల కనెక్షన్లను వెంటనే తొలగించే అధికారులు, ప్రభుత్వ నిర్మాణ పనుల్లో జరుగుతున్నట్లు ఆరోపణలు ఉన్న ఈ అక్రమ విద్యుత్ వినియోగంపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని గ్రామస్థులు ప్రశ్నిస్తున్నారు. ప్రభుత్వ నిధులతో నిర్మిస్తున్న భవనానికి చట్టబద్ధమైన విద్యుత్ కనెక్షన్ తీసుకోవాల్సిన బాధ్యత కాంట్రాక్టర్‌పై ఉన్నప్పటికీ, నిబంధనలను ఉల్లంఘిస్తూ పనులు చేపడుతున్నారని ఆరోపిస్తున్నారు.ఇలాంటి అక్రమ విద్యుత్ వినియోగం వల్ల ప్రభుత్వానికి ఆదాయ నష్టం కలగడంతో పాటు, షార్ట్‌సర్క్యూట్ లేదా విద్యుత్ ప్రమాదాలు జరిగే అవకాశం కూడా ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వెంటనే విద్యుత్ శాఖ అధికారులు ఘటనపై విచారణ జరిపి, అక్రమాలు జరిగినట్లు తేలితే సంబంధిత కాంట్రాక్టర్‌పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, భవిష్యత్తులో ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు చేపట్టాలని గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు.

# నేటి యువతరం అంతయ్యను ఆదర్శంగా తీసుకోవాలి

### డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మధు

**మీడియా టుడే అచ్చంపేట (జూన్ 29):**
నేటి యువత సింగారం అంతయ్య ను ఆదర్శంగా తీసుకొని ఆయన బాటలు నడవాలని వారు అన్నారు. అచ్చంపేట పట్టణంలో అంతయ్య 30వ వర్ధంతి సందర్భంగా పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో జిల్లా కార్యదర్శి మధు డివైఎఫ్ఐ జెండా ఊపి పట్టణంలో బైక్ ర్యాలీ ప్రారంభించారు. మల్లంకుంట నుంచి ఎస్బిఐ వరకు ర్యాలీ నిర్వహించిన అనంతరం అమరవీరుల స్థూపం దగ్గర సభ నిర్వహించారు. ఈ సభకి డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు శివ శంకర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగాఅంతయ్య చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మాట్లాడుతూ నేటి యువశక్తి అందరూ కూడా అంతాయను ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని వారు అన్నారు. ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలో డివైఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శిగా అంతన్న పని చేశారని వారు గుర్తు చేశారు. అనునిత్యం విద్యార్థులతో కలిసి విద్యార్థి సమస్యలతో పాటు యువజన రంగం సమస్యల పైన పోరాటం చేసిన గొప్ప యోధుడని వారు అన్నారు. యువతరాన్ని కూడగట్టి ఉపాధి అవకాశాల కోసం పోరాటం చేసిన ఘనత అంతయ్య కుఉందని వారు కొనియాడారు. అంతన్న విద్యార్థి ఉద్యమం యువతరం ఉద్యమం నుంచి కూలి ప్రజా కార్మిక పోరాటాలు నిర్వహించారని గుర్తు చేసుకున్నారు. నేటి యువత ప్రజా సమస్యల పైన కాకుండా డ్రగ్స్ కు బానిసై తమ జీవితాన్ని కోల్పోతున్నారని వారు అన్నారు. కన్న తల్లిదండ్రులకు కన్నీలే మిగిలిస్తున్నారని వారు అన్నారు. యువతరం మత్తు కు బానిసై తమ నూరేళ్ల జీవితాన్ని కోల్పోతున్నారని అన్నారు. నేటి యువతరం విద్యార్థి సమస్యలపై యువతర సమస్యలపై ప్రభుత్వంపై తిరుగుబాటు చేసి తమ హక్కులను కాపాడుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు వర్ధన్ సైదులు, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు శంకర్ నాయక్, డివైఎఫ్ఐ నాయకులు రాము శంకర్, రమేష్ నాయక్,రవి నాయక్, తరుణ్,జంగయ్య, వెంకటయ్య, సురేష్, కుర్మయ్య, తదితరులు పాల్గొన్నారు.



# పల్స్ పోలియో సిబ్బందికి ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఆధ్వర్యంలో 400 బిర్యానీ ప్యాకెట్ల పంపిణీ

### వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది సేవలు అమూల్యమైనవి: ఛాంబర్ ఆఫ్ కామర్స్ ప్రతినిధులు

### -దాతృత్వానికి కృతజ్ఞతలు తెలిపిన డీఎంహెచ్ఓ డాక్టర్ రామారావు.



**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :**
ప్రజలకు నిరంతరం వైద్య సేవలు అందించడంలో ప్రభుత్వ వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది పాత్ర ఎంతో అమూల్యమైనదని ఖమ్మం చాంబర్ ఆఫ్ కామర్స్ ప్రతినిధులు కొనియాడారు. జాతీయ పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా ఖమ్మం నగరం వ్యాప్తంగా క్షేత్రస్థాయిలో విధులు నిర్వహిస్తున్న పోలియో సిబ్బంది సేవలను అభినందిస్తూ.. ఛాంబర్ ఆఫ్ కామర్స్ (ఖమ్మం) ఆధ్వర్యంలో సోమవారం నగరంలో 400 మంది ఆరోగ్య శాఖ సిబ్బందికి ఉచితంగా బిర్యానీ ప్యాకెట్లను పంపిణీ చేశారు. ఈ సేవా కార్యక్రమంలో ఛాంబర్ ఆఫ్ కామర్స్ ప్రధాన కార్యదర్శి సోమ నరసింహారావు (జీవై నరేష్), ఉపాధ్యక్షులు బత్తిని నరసింహారావు (బీఎన్), సహాయ కార్యదర్శి బాదే రమేష్ (రవి)లు పాల్గొని సిబ్బందికి ఆహార ప్యాకెట్లను అందజేశారు. పోలియో రహిత సమాజం కోసం ఎండను సైతం లెక్కచేయకుండా పని చేస్తున్న సిబ్బందికి అండగా నిలవడం సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖులు: ఈ పంపిణీ కార్యక్రమంలో చాంబర్ ఆఫ్ కామర్స్ సెంట్రల్ ఈసి సభ్యులు మాటేటి కిరణ్ కుమార్, రాయపూడి రవికుమార్, సుకాసి శేషగిరి రావు, పోట్ల రామనాథం, మాజీ కోశాధ్యక్షులు తుములూరి లక్ష్మీ నరసింహారావు, జంగిలి రమణ, సభ్యులు కల్వకుంట్ల గోపాలరావు పాల్గొన్నారు. వీరితో పాటు టీఎన్జీవోస్ యూనియన్ జిల్లా జాయింట్ సెక్రెటరీ తాళ్లూరి శ్రీకాంత్, టీఎన్జీవోస్ యూనియన్ నగర కార్యదర్శి పోలవరపు ఆంజనేయులు, మెడికల్ ఉద్యోగ సంఘ నాయకులు కృష్ణారావు, వేణుగోపాలరావు, వీరన్న తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

**ధన్యవాదాలు తెలిపిన డీఎంహెచ్ఓ:**
పల్స్ పోలియో సిబ్బందికి అల్పాహారం, భోజన వసతి కల్పించి పెద్దమనసు చాటుకున్న ఖమ్మం ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు కురివెళ్ల ప్రవీణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి సోమ నరసింహారావు మరియు వారి కార్యవర్గానికి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి (డీఎంహెచ్ఓ) డాక్టర్ రామారావు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఇటువంటి సామాజిక సేవా కార్యక్రమాలు సిబ్బందిలో మరింత ఉత్సాహాన్ని నింపుతాయని ఆయన పేర్కొన్నారు.

# ఖోఖో లో స్టేట్ రిప్రజెంటేటివ్ గా పున్నా అభిసాయి ఎంపిక

**మిర్యాలగూడ, జూన్ 29 (మీడియా టుడే):**



మిర్యాలగూడ పట్టణంలోని ప్రకాష్ నగర్ కు చెందిన పున్నా నందిని నరేందర్ దంపతుల కుమారుడు పున్నా అభిసాయి తెలంగాణ కేంద్రీయ విద్యాలయాల తరుపున హైదరాబాద్ రీజియన్ స్థాయిలో జరిగిన ఖోఖో పోటీలలో అత్యుత్తమ ప్రదర్శన కనబరచి స్టేట్ ప్లేయర్ గా ఎంపికయ్యాడు. కొద్ది రోజుల్లో న్యూడిల్లీ లో నిర్వహించనున్న పది రోజుల జాతీయ శిక్షణా శిబిరానికి తెలంగాణ రాష్ట్ర ప్రతినిధిగా అభిసాయి ఎంపిక కావడం గర్వకారణంగా నిలిచింది. ఈ విజయం వెనక అభిసాయి కృషితో పాటు, గౌట్ కాలేజ్ గ్రౌండ్ లో నూకల వేణుగోపాల్ రెడ్డి సహకారంతో నిర్వహించిన సమ్మర్ క్యాంప్ ఖోఖో శిక్షణ కీలక పాత్ర పోషించింది. ఆ శిక్షణ వల్ల పిల్లలు ఆటలో అత్యధిక నైపుణ్యం సాధించగలిగారు. వేణుగోపాల్ రెడ్డి కి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. అభిసాయికి సరైన శిక్షణ అందించిన కేంద్రీయ విద్యాలయం, మిర్యాలగూడ యొక్క పిఈటి, పాఠశాల యాజమాన్యం ఈ విజయంలో భాగస్వాములైనందుకు వారికి ధన్యవాదాలు తెలిపారు. పెదనాన్న పున్నా రాధాకృష్ణ మాట్లాడుతూ అభిసాయి ఈ ఘనత సాధించడం మన కుటుంబానికి గర్వకారణం. ఇంకా పైకి ఎదగాలి, జాతీయ స్థాయిలో మన తెలంగాణ పేరు నిలబెట్టాలని అభినందనలు తెలిపారు. స్థానిక ప్రముఖులు, శ్రేయోభిలాషులు అభిసాయికి శుభాకాంక్షలు అందజేస్తున్నారు.

# 70 అడుగుల లోపే రోడ్డు విస్తరణ చేపట్టాలి

**బాధితులకు పరిహారం అందించి ఆదుకోవాలి**

**ఖేడ్ ఆస్తుల యజమానుల తీర్మానం**

**నారాయణఖేడ్, జూన్ 29:**



ఖేడ్ పట్టణంలో రోడ్డు విస్తరణను ఇరువైపులా 35 అడుగుల చొప్పున మొత్తం 70 అడుగుల లోపే చేపట్టాలని, ఆస్తులు కోల్పోయే బాధితులకు తగిన పరిహారం అందించాలని రహదారికి ఇరువైపుల ఉన్న వ్యాపార, నివాస గృహాల యజమానులు డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం పట్టణంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన సమావేశంలో తీర్మానం చేశారు.జాతీయ రహదారుల శాఖ అధికారులు 50 అడుగుల చొప్పున మొత్తం 100 అడుగుల మేర మార్కింగ్ చేసి, మున్సిపల్ అధికారులు నోటీసులు జారీ చేయడంపై సమావేశంలో ఆందోళన వ్యక్తం చేశారు. ప్రతిపాదిత విస్తరణ వల్ల సుమారు 70 భవనాలు, వెయ్యికి పైగా ప్రజలు తీవ్రంగా నష్టపోయే అవకాశం ఉందని పేర్కొన్నారు.రోడ్డు విస్తరణను 70 అడుగుల లోపే పరిమితం చేసి, అవసరమైతే అడ్డుగా ఉన్న కట్టలు, డివైడర్లను తొలగించడం ద్వారా సమస్యను పరిష్కరించాలని సూచించారు. అలాగే వ్యాపారులు, చిన్నచిన్న దుకాణదారులు, నివాస గృహాల యజమానులు తమ జీవితకాల సంపాదనను కోల్పోయే పరిస్థితి రాకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ అంశంపై తమ సమస్యలను వివరించేందుకు త్వరలో ఎంపీ సురేష్ షెట్కార్ను కలిసి విజ్ఞప్తి చేయాలని సమావేశంలో ఏకగ్రీవంగా తీర్మానించారు. అలాగే రోడ్డు విస్తరణ వల్ల ప్రభావితమయ్యే వారికి న్యాయమైన పరిహారం అందించి ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.

# గోదాం సిసి రోడ్ల నిర్మాణానికి 16కోట్ల 50 లక్షల నిధులు

**భైంసా జూన్ 29 మీడియా టుడే జిల్లా ప్రతినిధి:**



నియోజకవర్గంలోనీ ఉన్న గ్రామాలకు 40 గోదాముల నిర్మాణానికి ,దానితో పాటు సిసి రోడ్లకు 16కోట్ల 50 లక్షల రూపాయల నిధులు మంజూరైనట్లు ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ తెలియచేశారు. గత వారం రోజుల క్రితం 35 గోదాములు, సిసి రోడ్ల నిర్మాణానికి 27 కోట్లు ఇవ్వడం జరిగిందాని ఎమ్మెల్యే అన్నారు.రైతులకు ఇబ్బందులు కలవకుండా ఉపాధి హామీ పథకంలో ప్రతి గ్రామానికి గోదాముల నిర్మాణం చేపట్టడమే లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. సోమవారం ప్రభుత్వం నిధులు విడుదల చేసిందని, పనులను త్వరలోనే ప్రారంభిస్తామన్నారు. గతంలో ఎన్నడు లేని విధంగా రెండున్నర సంవత్సరాల కాలంలో సీసీ రోడ్లు డ్రైనేజీల నిర్మాణం చేపట్టడం జరిగిందని, ప్రస్తుతం మహిళా సమైక్య భవనాల నిర్మాణం, అంగన్వాడీ భవనాలు, పాఠశాలలకు ప్రహరీ గోడలు, గోదాముల నిర్మాణం, కమ్యూనిటీ క్యాటి ల్ షెడ్ ల నిర్మాణం జరుగుతుందన్నారు. గ్రామ సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేయడమే తన ధ్యేయమన్నారు.

# రాజ శ్యామల హోమంలో పాల్గొన్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

**- మాజీ కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు**

**- డివిజన్ ప్రజల సుఖ సంతోషాల కోసం హోమం నిర్వహణ**

**- పెద్ద సంఖ్యలో పాల్గొన్న బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు**

**ఉప్పల్, జూన్ 29 (మీడియా టుడే ప్రతినిధి):**



న్యూ రాఘవేంద్ర నగర్‌లోని రేణుక ఎల్లమ్మ దేవాలయంలో మాజీ కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్ ఆధ్వర్యంలో రాజ శ్యామల హోమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్ శాంతి మాట్లాడుతూ నాచారం డివిజన్ కార్పొరేటర్‌గా పది సంవత్సరాలు సేవ చేసే అవకాశం కల్పించిన డివిజన్ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షిస్తూ ఈ హోమం నిర్వహించినట్లు పేర్కొన్నారు.కార్యక్రమంలో నాచారం, హెచ్ఎంటీ నగర్ డివిజన్లకు చెందిన బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, ప్రముఖులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో భక్తులు పాల్గొన్నారు.

# జిల్లా రవాణా శాఖ అధికారిగా బాధ్యతలు స్వీకరించిన బి శ్రీనివాస్

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి మీడియా టుడే జూన్ 29**



జిల్లా రవాణాశాఖఅధికారిగా సోమవారంబాధ్యతలు స్వీకరించిన బి.శ్రీనివాస్ ఐడిఓసి కార్యాలయంలో జిల్లాకలెక్టర్ రాహుల్ శర్మను కలిసి మొక్కను అందించారు.ఆర్టీఓగా విధులు నిర్వహిస్తున్న వెంకన్న ఈ నెల 22న జరిగిన లారీ ప్రమాదంలో మృతి చెందారు. దీనితో ఖాళీగా ఉన్న ఆర్టిఓ పోస్టులో బి.శ్రీనివాస్ ను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

# ప్రజావాణి వినతులకు సత్వర పరిష్కారం చూపాలి

**జిల్లా కలెక్టర్ అంకిత్**



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో వాసు,జూన్ 29(మీడియా టుడే):**

ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అంకిత్, అదనపు కలెక్టర్ వేణుగోపాల్‌తో కలిసి ప్రజల నుంచి వినతులు, ఫిర్యాదులను స్వీకరించారు. భూ సమస్యలు, రెవెన్యూ అంశాలు, సంక్షేమ పథకాలు, ఉపాధి, గృహ నిర్మాణం, మౌలిక సదుపాయాలకు సంబంధించిన సమస్యలను ప్రజలు కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు.ప్రతి వినతిని పరిశీలించిన కలెక్టర్, సమస్యల స్వభావాన్ని బట్టి సంబంధిత శాఖల అధికారులకు వెంటనే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. తక్షణమే పరిష్కరించగల సమస్యలను ఆలస్యం చేయకుండా పరిష్కరించాలని, మిగిలిన వాటిని నిర్దేశిత గడువులో పూర్తి చేసి బాధితులకు న్యాయం జరిగేలా చూడాలని సూచించారు. ప్రజావాణి ప్రజల సమస్యల పరిష్కారానికి సమర్థవంతమైన వేదికగా ఉండాలని, వినతులను కేవలం నమోదు చేయడం కాకుండా పరిష్కారానికి కార్యాచరణ రూపొందించాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు.ప్రజావాణిలో అందిన కొన్ని వినతులు:చంద్రుగొండ మండలం రుద్రంపూర్ గ్రామానికి డబుల్ బెడ్‌రూమ్, ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని గ్రామస్థులు చేసిన వినతిని ఎంపీడీవోకు ఎండార్స్ చేశారు. పాల్వంచకు చెందిన యానబోయిన మౌనిక ఫార్మసిస్ట్ ఉద్యోగం కల్పించాలని చేసిన వినతిని జిల్లా ఉపాధి కల్పనాధికారికి పంపించారు. అశ్వాపురం మండలం మొండికుంటలో రూ.1.50 కోట్లతో చేపట్టిన డ్రైనేజీ పనులు పూర్తి చేయాలని గ్రామ సర్పంచ్ చేసిన ఫిర్యాదుపై ఆర్ అండ్ బి అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. బూర్గంపహాడ్‌కు చెందిన జక్కం శ్యామ్ భూ వారసత్వ నమోదు కోసం చేసిన దరఖాస్తును తహసీల్దార్‌కు ఎండార్స్ చేయగా, మణుగూరు చట్టపల్లిలో అనుమతులు లేకుండా నిర్మిస్తున్న బహుళ అంతస్తుల భవనాలపై చర్యలు తీసుకోవాలని వచ్చిన ఫిర్యాదును ఐటీడీఏ ప్రాజెక్టు అధికారికి పంపించారు. కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## "సూద్ -- ఫర్హా "ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రభుత్వ

# ఎస్సీ బాలుర హాస్టల్ (బి)లో స్కూల్ బ్యాగుల పంపిణీ

**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :**

"సూద్ -ఫర్హా 'ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఖమ్మం నగరంలోని ప్రభుత్వ షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ బాలుర హాస్టల్ (బి) లో 9వ, 10వ తరగతి విద్యార్థులకు ఉచితంగా స్కూల్ బ్యాగులను పంపిణీ చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మిస్సెస్ ఇండియా 2021 ఫస్ట్ రన్నర్-అప్ ఎం.ఏ. ఫర్హా విద్యార్థులకు స్వయంగా స్కూల్ బ్యాగులను అందజేశారు. అనంతరం విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ, విద్యే జీవితాన్ని ఉన్నత శిఖరాలకు తీసుకెళ్లే అత్యంత శక్తివంతమైన సాధనమని, ప్రతి విద్యార్థి క్రమశిక్షణతో చదివి ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని జీవితంలో విజయం సాధించాలని సూచించారు.అలాగే సినీ నటుడు సోనూ సూద్ స్ఫూర్తితో సూద్ ఌ ఫర్హా ఫౌండేషన్ ద్వారా విద్యార్థుల విద్యాభివృద్ధికి అవసరమైన వివిధ రకాల సహాయ సహకారాలను అందిస్తున్నామని తెలిపారు. విద్యార్థులు విద్యకు సంబంధించిన ఎలాంటి సమస్యలను ఎదుర్కొన్నా తమ దృష్టికి తీసుకువస్తే, ఫౌండేషన్ తరపున సాధ్యమైనంత మేరకు సహాయం అందించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఫర్హా ఫిట్ ఇండియా అంబాసిడర్ గా వ్యవహరిస్తున్నారు. సామాజిక సేవా కార్యక్రమాల్లో విశేషంగా సేవలందిస్తూ యువతకు ఆదర్శంగా నిలుస్తున్నారు.ఈ సందర్భంగా విద్యార్థులు సినీ నటుడు సోనూ సూద్ జన్మదినాన్ని పురస్కరించుకుని ఆయనకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. తమకు స్కూల్ బ్యాగులను అందించి ప్రోత్సహించిన ఎం.ఏ. ఫర్హా కి, సూద్ ఌ ఫర్హా ఫౌండేషన్ ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ సైనిక ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి అరుణ్ కుమార్, హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ కోటపాటి రుక్మారావు, యోగ గురువు పిసివి స్వామి, నాలుగో తరగతి సిబ్బంది శంకర్, తిరుపతిరావు, ఫౌండేషన్ ప్రతినిధులు, హాస్టల్ సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




# ఓటరు జాబితా సవరణ ప్రక్రియలో ప్రతి అర్హుడైన ఓటరు పేరు నమోదు కావాలి

**ఓటరు జాబితాపై ప్రజల్లో అపోహలు తొలగించాలి - టీపీసీసీ అధ్యక్షులు ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్**



**నిజామాబాదు జూన్29 (మీడియా టుడే ప్రతినిధి):**

నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ నియోజకవర్గంలోని నందిపేట మండలంలో నిర్వహించిన టీపీసీసీ ఆధ్వర్యంలో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ బి స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) పై బూత్ లెవల్ ఏజెంట్ల ,బీఎల్ఏలు అవగాహన సదస్సుకు టీపీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ హాజరైనారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఓటరు జాబితా సవరణ ప్రక్రియలో ప్రతి అర్హుడైన ఓటరు పేరు నమోదు కావడంతో పాటు అనర్హుల పేర్లు తొలగించేలా బీఎల్ఏలు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. ఎన్నికల సంఘం నిబంధనలకు అనుగుణంగా ప్రజలకు పూర్తి అవగాహన కల్పిస్తూ, ఓటర్లలో ఎలాంటి అపోహలు తలెత్తకుండా చూడాలని అన్నారు.ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత విలువైనదని, ప్రతి అర్హుడి పేరు ఓటరు జాబితాలో ఉండేలా క్షేత్రస్థాయిలో బీఎల్ఏలు చురుకుగా పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రజలకు అవసరమైన సమాచారం అందిస్తూ, సవరణ ప్రక్రియను విజయవంతం చేయడంలో పార్టీ శ్రేణులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి, ఎమ్మెల్యే భూపతి రెడ్డి, మేయర్ ఉమారాణి, డీసీసీ అధ్యక్షులు నగేష్ రెడ్డి, నాయకులు వినయ్ రెడ్డి, తాహెర్ బిన్ తదితరులు పాల్గొన్నారు.

# అధికారుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలి

**ఐఎన్‌టీయూసీ- రిలే నిరాహార దీక్షలకు మద్దతు ప్రకటించిన ఐఎన్‌టీయూసీ నాయకులు**

**మణుగూరు, జూన్ 29 (మీడియా టుడే):**

సింగరేణి వ్యాప్తంగా కోల్ మైన్స్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కొనసాగుతున్న అధికారుల రిలే నిరాహార దీక్షలకు ఐఎన్‌టీయూసీ మద్దతు ప్రకటించింది. ఐఎన్‌టీయూసీ సెక్రటరీ జనరల్, మినిమమ్ వేజెస్ అడ్వైజర్ డా. జనక్ ప్రసాద్ ఆదేశాల మేరకు ఈ మద్దతును తెలియజేసినట్లు నాయకులు వెల్లడించారు.ఈ సందర్భంగా మణుగూరు ఏరియా ఐఎన్‌టీయూసీ వైస్ ప్రెసిడెంట్ వి. కృష్ణంరాజు మాట్లాడుతూ, సింగరేణి అధికారులు కోరుతున్న పే అప్‌గ్రేడేషన్ అమలు చేయడంతో పాటు గత రెండు సంవత్సరాలకు సంబంధించిన ప్రొడక్షన్ రిలేటెడ్ పే ను వెంటనే చెల్లించడం పూర్తిగా న్యాయమైన డిమాండ్లేనని అన్నారు. యాజమాన్యం ఆలస్యం చేయకుండా వెంటనే అధికారులతో చర్చలు జరిపి సమస్యలను పరిష్కరించాలని కోరారు.2025--26 ఆర్థిక సంవత్సరంలో సింగరేణి నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాలను పూర్తిస్థాయిలో సాధించలేకపోయిందని, ప్రస్తుతం అధికారులు చేపట్టిన ఆందోళనలను నిర్లక్ష్యం చేస్తే 2026--27 ఆర్థిక సంవత్సరంలో కూడా ఉత్పత్తిపై ప్రతికూల ప్రభావం పడే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. సంస్థ ప్రయోజనాలు, ఉత్పత్తి పెరుగుదల దృష్ట్యా అధికారుల న్యాయమైన డిమాండ్లను తక్షణమే పరిష్కరించాలని ఐఎన్‌టీయూసీ తరఫున విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో ఐఎన్‌టీయూసీ బ్రాంచ్ సెక్రటరీ అబ్దుల్ రవూఫ్, జాయింట్ సెక్రటరీలు పుసులూరి రామారావు, జీవరత్నం, పీకే ఓసీ-2 ఫిట్ సెక్రటరీ మల్లికార్జున్, ఎంఎన్‌జీ ఓసీ ఫిట్ సెక్రటరీ ఇంతియాజ్ పాషా, కేపీయూజీ ఫిట్ సెక్రటరీ రామకృష్ణ, ఏరియా వర్క్‌షాప్ ఫిట్ సెక్రటరీ జంపాల శ్రీనివాస్, ఆర్గనైజింగ్ సెక్రటరీ దశరథ్, ఎస్ అండ్ డి సెక్షన్ ఇన్‌చార్జ్ తిరుపతి, మైన్స్ కమిటీ సభ్యుడు ఎస్. వెంకన్న, మెకానికల్ ఫోర్‌మెన్ వరుణ్ తదితరులు పాల్గొన్నారు.




# హెచ్ఎంటీ నగర్‌లో కోటి పది లక్షలతో సిమెంటు రోడ్ల నిర్మాణం పూర్తి

**- మరో 60 లక్షల నిధులతో రోడ్డు పనులకు ప్రణాళిక**

**- కాలనీ అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తున్నామని సాయిజెన్ శేఖర్ వెల్లడి**

**- పనులను పరిశీలించిన కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు**



**ఉప్పల్, జూన్ 29 (మీడియా టుడే ప్రతినిధి):**

హెచ్ఎంటీ నగర్ కాలనీలో సిమెంటు రోడ్ల నిర్మాణ పనులు వేగంగా కొనసాగుతున్నాయి. ఇప్పటికే రూ.70 లక్షల వ్యయంతో సిమెంటు రోడ్ల నిర్మాణ పనులు పూర్తికాగా, తాజాగా రూ.40 లక్షల వ్యయంతో చేపట్టిన పనులు పూర్తయ్యాయి. దీంతో మొత్తం రూ.కోటి పది లక్షల విలువైన సిమెంటు రోడ్ల నిర్మాణం పూర్తయినట్లు బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సాయిజెన్ శేఖర్ తెలిపారు.హెచ్ఎంటీ నగర్‌లో రూ.40 లక్షల వ్యయంతో చేపట్టిన కొత్త సిమెంటు రోడ్డు పనులను కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులతో కలిసి సాయిజెన్ శేఖర్ పరిశీలించారు. కాలనీ అభివృద్ధికి అవసరమైన మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నట్లు తెలిపారు.మరో రూ.60 లక్షల విలువైన సిమెంటు రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరయ్యాయని, త్వరలోనే టెండర్ ప్రక్రియ పూర్తి చేసి పనులు ప్రారంభిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాలనీ ప్రధాన కార్యదర్శి రామ్ కోటేశ్వరరావు, ఉపాధ్యక్షుడు యాదగిరి రెడ్డి, బాల్‌రెడ్డి, కట్ట బుచ్చన్న గౌడ్, మక్బూల్, వీర వాసు, రఫీక్, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# నూతన జిల్లా పోలీస్ కార్యాలయ నిర్మాణ పనులను పరిశీలించిన ఎస్పీ రోహిత్ రాజు



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో వాసు,జూన్ 29(మీడియా టుడే):**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పాల్వంచ సమీపంలోని నవభారత్ ప్రాంతంలో నిర్మాణంలో ఉన్న జిల్లా పోలీస్ కార్యాలయ భవనాన్ని, ఎస్పీ క్యాంప్ కార్యాలయాలను జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ సందర్శించి నిర్మాణ పనులను పరిశీలించారు.ఈ సందర్భంగా సంబంధిత అధికారులు, ఇంజినీర్లతో మాట్లాడిన ఎస్పీ గారు నిర్మాణ పనులను నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా, నిర్ణీత గడువులో పూర్తి చేయాలని ఆదేశించారు. అన్ని శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేసి నిర్మాణ ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు.భవనంలో ఏర్పాటు చేయనున్న కార్యాలయ గదులు, భద్రతా ఏర్పాట్లు తదితర అంశాలపై అధికారులకు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, ఎస్బి 2 ఇన్స్పెక్టర్ బి. శ్రీనివాస్, ఆర్ ఌ బీ శాఖ ఇంజినీర్లు పాల్గొన్నారు.

# ప్రత్యేక ఆకర్షణగానప్రజా పాలన 99 రోజుల ప్రగతి ప్రణాళిక ఛాయాచిత్ర ప్రదర్శన

## జిల్లా పౌర సంబంధాల శాఖ సేవలు ప్రశంసనీయం

## మెదక్ జిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్

**మెదక్ జిల్లా మీడియా టుడే జూన్ 29**



ప్రజావాణి సందర్భంగా సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో ప్రజాపాలన 99 రోజుల ప్రగతి ప్రణాళిక వివిధ శాఖల సంక్షేమ వారోత్సవాల కార్యక్రమాల విజయవంతంగా పూర్తి చేసుకున్న సందర్భంగా జిల్లా పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చాయ చిత్ర ప్రదర్శనను జిల్లా కలెక్టర్ ప్రతిమసింగ్ , అదరపు కలెక్టర్ నగేష్ ఇతర జిల్లా అధికారులు వీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజాపాలన 99 రోజుల ప్రగతి ప్రణాళిక విజయవంతంగా జిల్లాలో సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు అత్యంత చెరువు చేయాలని ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక మెదక్ జిల్లాలో అధికారులు ప్రజలు భాగస్వామ్యంతో విజయవంతంగా నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమాలను ఛాయాచిత్రాల రూపంలో ప్రజలు వీక్షించేందుకు ఈ చిత్ర ప్రదర్శన ప్రతి సోమవారం ఏర్పాటు చేయడం జరుగుతుందని కలెక్టర్ వివరించారు.

# ఘనంగా ఏరువాక పౌర్ణమి వేడుకలు

**నడిగూడెం, జూన్ 29(మీడియా టుడే)-:**



మండల పరిధిలోని కరివిరాల అవాస గ్రామం వెంకట్రాంపురం లో సోమవారం సిరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏరువాక పౌర్ణమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా నాగలి కట్టి, తొలకరి దుక్కి దున్నారు. ఈ ఏడాది వర్షాలు బాగా కురవాలని, పంటలు బాగా పండాలని గో పూజలు నిర్వహించారు. పలువురు రైతులకు సన్మానం చేశారు. ఈ కార్యక్రమం లో గ్రామ సర్పంచ్ మారోజు పార్వతమ్మ, వార్డు సభ్యురాలు కైగూరి శాంతమ్మ, సిరి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ మొలుగూరి గోపయ్య (గోపి )రైతులు వెంకటాచారి, రాఘవయ్య, పసణాల నాగయ్య,చిత్తలూరి శ్రీనివాసరావు, ధనియాకుల కృష్ణ మూర్తి, కైగురి మల్లయ్య, లింగయ్య, లక్ష్మయ్య, భద్రయ్య, సైదయ్య, రాంబాబు, లింగయ్య, గురవయ్య పాల్గొన్నారు.


# అధికారుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలి: ఎమ్మెల్యే కూనంనేని.



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో వాసు,జూన్ 29(మీడియా టుడే):**
సింగరేణి అధికారుల న్యాయమైన డిమాండ్లను యాజమాన్యం, ప్రభుత్వాలు వెంటనే పరిష్కరించాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు డిమాండ్ చేశారు. అఖిల భారత బొగ్గుగనుల అధికారుల సంఘం (ఏఐసీఓఏ) సింగరేణి శాఖ ఆధ్వర్యంలో కొత్తగూడెంలోని సింగరేణి ప్రధాన కార్యాలయం ఎదుట చేపట్టిన అధికారుల నిరసన దీక్షా శిబిరాన్ని సోమవారం ఆయన సందర్శించి సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ రాత్రింబవళ్లు శ్రమిస్తూ సింగరేణి సంస్థను లాభాల బాటలో నడిపిస్తున్న అధికారుల పట్ల యాజమాన్యం నిర్లక్ష్య వైఖరి అవలంబించడం సరికాదన్నారు. అధికారుల పే రివిజన్, అలవెన్సులు, ఇతర పెండింగ్ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కోరారు. లాభాల్లో వాటా, మెరుగైన వైద్య సదుపాయాలు కల్పించడం యాజమాన్యం బాధ్యత అని పేర్కొన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అధికారుల సమస్యలపై వెంటనే స్పందించాలని, లేకుంటే సీపీఐ ఆధ్వర్యంలో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్.కే. సాబీర్ పాషా, కొత్తగూడెం మేయర్ మూడ్ గణేష్, నాయకులు వంగ వెంకట్, జె. గట్టయ్య, కిష్టాఫర్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ఉంది మోరీలు లేవు ప్రజల అవస్థలు

**జగదేవపూర్: జూన్29,(మీడియా టుడే)**



సిద్దిపేట జిల్లా కలెక్టర్ ప్రజావాణిలో వట్టిపల్లి నుంచి స్వాలాపూర్ వరకు బీటీ రోడ్డు నిర్మించినప్పటికీ మోరీలు ఏర్పాటు చేయకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఉప సర్పంచ్ నాగరాజు, వార్డు సభ్యుడు రాములు, గ్రామస్తులు సురేష్, సుధాకర్ వినతిపత్రం అందజేశారు. ఇటీవల కురిసిన వర్షానికి గ్రామపంచాయతీ కార్యాలయం సమీపంలో, రెండు రహదారుల వద్ద నీరు నిలిచి రాకపోకలకు అంతరాయం ఏర్పడిందని, వర్షపు నీరు ఇండ్లలోకి చేరి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. వెంటనే మోరీలు నిర్మించి సమస్యను శాశ్వతంగా పరిష్కరించాలని కలెక్టర్‌ను కోరారు.

# ప్రభుత్వానికి - ప్రజలకు మధ్య వారధి మీడియా

## జిల్లాలోని వర్కింగ్ జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డుల పంపిణీ..

## రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్, జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్



**జగిత్యాల మీడియా టుడే- జూన్ 29**
ప్రజలకు ప్రభుత్వ విధానాలు, సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను చేరవేయడంలో మీడియా కీలకమైన వారధిగా పనిచేస్తుందని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. సోమవారం జగిత్యాల కలెక్టరేట్ లో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లాలోని వర్కింగ్ జర్నలిస్టులకు 2026-28 సంవత్సరమునకు గాను అక్రిడిటేషన్ నూతన అక్రిడేషన్ కార్డులను మంత్రి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్, జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్, జిల్లా పౌర సంబంధాల అధికారి వి. శ్రీధర్, విలేకరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రజాస్వామ్య వ్యవస్థలో మీడియా నాలుగో స్థంభమని, ప్రజల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకురావడంతో పాటు ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు చేరవేయడంలో మీడియా పాత్ర అత్యంత కీలకమని పేర్కొన్నారు. వాస్తవాలను నిష్పాక్షికంగా ప్రజలకు అందిస్తూ సమాజాభివృద్ధికి జర్నలిస్టులు చేస్తున్న సేవలు ప్రశంసనీయమని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం జర్నలిస్టుల సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తోందని, వారి సంక్షేమం కోసం అనేక చర్యలు చేపడుతోందని మంత్రి తెలిపారు. అక్రిడిటేషన్ కార్డులు జర్నలిస్టుల విధి నిర్వహణలో ఎంతో ఉపయోగపడతాయని, బాధ్యతాయుతమైన వార్తలతో ప్రజల విశ్వాసాన్ని మరింత పెంచాలని కోరారు. జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ మాట్లాడుతూ ప్రజల ఆకాంక్షలను ప్రభుత్వానికి, ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజలకు చేరవేయడంలో మీడియా వారధిగా నిలుస్తోందన్నారు. జిల్లాలో అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో జర్నలిస్టులు అందిస్తున్న సహకారం అభినందనీయమని పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూప్రభుత్వ సమాచారాన్ని ప్రజలకు వేగంగా, పారదర్శకంగా చేరవేయడంలో మీడియా పాత్ర ఎంతో కీలకమని అన్నారు. జర్నలిస్టులు వాస్తవాలను ధృవీకరించి బాధ్యతాయుతమైన వార్తలను అందించాలని సూచించారు. జిల్లా యంత్రాంగం తరపున మీడియాకు ఎల్లప్పుడూ అవసరమైన సహకారం అందిస్తామని తెలిపారు. అనంతరం మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ జిల్లాలోని వర్కింగ్ జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డులను అందజేశారు.

# స్థానికులపై ట్రాఫిక్ చలాన్ల భారం తగ్గించాలి

- ఉప్పల్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్‌కు వినతిపత్రం అందజేసిన ఇర్షాద్ ఖాన్
- వరంగల్ హైవే డైవర్షన్‌తో ఇబ్బందులు పడుతున్న ప్రజలు
- తప్పుదారి చలాన్లపై పునరాలోచించాలని ట్రాఫిక్ శాఖకు విజ్ఞప్తి



**ఉప్పల్, జూన్ 29 (మీడియా టుడే ప్రతినిధి):**
వరంగల్ హైవే ట్రాఫిక్ డైవర్షన్ కారణంగా పిస్తా హౌస్ నుంచి మండే మార్కెట్ వరకు రోడ్డుపై స్థానిక ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను పరిష్కరించాలని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు ఇర్షాద్ ఖాన్ (ఉప్పల్ ఖాన్) కోరారు. ఈ మేరకు సోమవారం ఉప్పల్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ నాగరాజుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఇర్షాద్ ఖాన్ మాట్లాడుతూ పిస్తా హౌస్-- మండే మార్కెట్ మార్గంలో సెయింట్ మార్ఫ్స్ హైస్కూల్, లిటిల్ ఫ్లవర్ హైస్కూల్ వంటి విద్యాసంస్థలు ఉన్నాయని తెలిపారు. పాఠశాలలకు వెళ్లే విద్యార్థుల తల్లిదండ్రులు ట్రాఫిక్ డైవర్షన్ల కారణంగా కొన్ని మార్గాల్లో ప్రయాణించాల్సి వస్తోందని, అయితే వారికి రూ.1,200 నుంచి రూ.1,400 వరకు తప్పుదారి చలాన్లు విధిస్తున్నారని పేర్కొన్నారు. కొంతమంది తల్లిదండ్రులకు వారానికి రెండు నుంచి నాలుగు చలాన్లు పడుతూ రూ.4 వేల నుంచి రూ.5 వేల వరకు జరిమానా భారం పడుతోందని తెలిపారు. ప్రజలు ఉద్దేశపూర్వకంగా ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించడం లేదని, సరైన మార్గదర్శకాలు లేకపోవడం, డైవర్షన్ల కారణంగానే ఈ పరిస్థితి ఏర్పడిందని అన్నారు. స్థానిక ప్రజల సమస్యలను దృష్టిలో ఉంచుకుని తప్పుదారి చలాన్ల విధింపును పునఃపరిశీలించాలని, స్పష్టమైన ట్రాఫిక్ సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని, ప్రజలకు సరైన మార్గనిర్దేశం చేయాలని, పాఠశాల విద్యార్థుల తల్లిదండ్రులకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని ట్రాఫిక్ శాఖను కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు స్థానికులు పాల్గొన్నారు.

# మర్ల మైసమ్మ ఆలయ అభివృద్ధికి రూ.60 వేల విరాళం

- ఆలయ గర్భగుడి ప్రాంగణంలో బేతంచెర్ల బండల పనులకు ఆర్థిక సహాయం
- ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి చేతుల మీదుగా నిధుల అందజేత
- దాత గుడి మధుసూదన్ రెడ్డిని అభినందించిన ఆలయ కమిటీ



**ఉప్పల్, జూన్ 29 (మీడియా టుడే ప్రతినిధి):**
చిలుకానగర్‌లోని మర్ల మైసమ్మ ఆలయ అభివృద్ధికి గుడి మధుసూదన్ రెడ్డి రూ.60 వేల ఆర్థిక సహాయం అందించారు. ఆలయ గర్భగుడి ప్రాంగణంలో భక్తుల సౌకర్యార్థం బేతంచెర్ల బండలు వేయించే పనులకు ఈ నిధులను వినియోగించనున్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని గుడి మధుసూదన్ రెడ్డి అందించిన రూ.60 వేల మొత్తాన్ని ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. ఆలయ అభివృద్ధికి సహకరిస్తున్న దాత సేవలను ఎమ్మెల్యే అభినందించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, గుడి మధుసూదన్ రెడ్డిని శాలువాలతో సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. ఆలయ అభివృద్ధి, భక్తుల సౌకర్యాల కోసం దాతలు, ప్రజాప్రతినిధులు సహకరించడం అభినందనీయమని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక ప్రజాప్రతినిధులు, భక్తులు, కాలనీ పెద్దలు పాల్గొన్నారు.

# జూలై 24వ తేదీ వరకు ఇంటింటి సర్వే

## నిర్దేశిత కార్యచరణ ప్రకారం ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ చేపట్టాలి

## రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి



**నిజామాబాదు జూన్29 (మీడియా టుడే ప్రతినిధి):**
భారత ఎన్నికల సంఘం నిర్దేశిత కార్యాచరణ ప్రకారం ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ చేపట్టాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అన్నారు. సోమవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల ఎన్నికల అధికారులు, ఈ.ఆర్.ఓ.లు, ఎ.ఈ.ఆర్.ఓ.లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి మాట్లాడుతూ, నిర్దేశిత కార్యాచరణ ప్రకారం ఎన్యుమరేషన్ ఫారాల పంపిణీ, సేకరణ, వివరాల నమోదు ప్రక్రియను సమర్థవంతంగా చేపట్టాలని తెలిపారు. జూలై 24వ తేదీ వరకు ఇంటింటి సర్వే నిర్వహించి ప్రతి అర్హులైన ఓటరుకు ఎన్యూమరేషన్ ఫారాలను పంపిణీ చేసి, పూరించిన తర్వాత సేకరించాలని, ఫారాల పంపిణీ ప్రక్రియను జూలై 1వ తేదీ నాటికి పూర్తి చేసి ప్రతి రోజూ పురోగతి నివేదికలను సమర్పించాలని తెలిపారు. ప్రతి బూత్ స్థాయి అధికారి తమ పరిధిలోని ఓటర్ల వివరాలను క్షేత్రస్థాయిలో ధృవీకరించి, ఒకే కుటుంబానికి చెందిన ఓటర్లు ఒకే పోలింగ్ కేంద్రంలో నమోదై ఉండేలా చర్యలు తీసుకోవాలని, ఒకటి కంటే ఎక్కువ చోట్ల ఓటరుగా నమోదు కావడం చట్టరీత్యా శిక్షార్హమని ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. పేర్లు, ఇంటిపేర్లు, మహిళల వివాహానంతర ఇంటిపేరు మార్పులు వంటి వ్యత్యాసాలను పరిశీలించి వివరాలు స్పష్టంగా నమోదు చేయాలని తెలిపారు. రాజకీయ పార్టీల ప్రతినిధులతో నిరంతర సమన్వయం కొనసాగిస్తూ బూత్ స్థాయి అధికారుల జాబితాలు, పోలింగ్ కేంద్రాల వివరాలు అందుబాటులో ఉంచాలని, రాజకీయ పార్టీలు నియమించిన బూత్ లెవల్ ఏజెంట్లతో తరచూ సమావేశాలు నిర్వహించి ఓటరు జాబితాకు సంబంధించిన సమస్యలను పరిష్కరించాలని తెలిపారు. ప్రతి శనివారం జిల్లా స్థాయిలో, ప్రతి వారం నియోజకవర్గ స్థాయిలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలతో సమావేశాలు నిర్వహించాలని సూచించారు. బూత్ స్థాయి అధికారులు బి.ఎల్.ఓ. యాప్‌ను తప్పనిసరిగా వినియోగించాలని, ఎం.ఎస్.ఎస్. వాలంటీర్లు, ఎన్.సి.సి. క్యాడెట్లు, పదవీ విరమణ పొందిన ఉద్యోగులు, స్థానిక స్వచ్ఛంద సంస్థల సహకారాన్ని వినియోగించుకోవాలని, గిరిజన, సరిహద్దు ప్రాంతాలలో స్థానిక భాష తెలిసిన హెల్పింగ్ హ్యాండ్స్‌ను నియమించాలని తెలిపారు. ఎన్యూమరేషన్ ఫారాలు సేకరించిన అనంతరం ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం ప్రక్రియ పూర్తి అయిన స్టిక్కర్‌ను ప్రతి ఇంటికి అతికించాలని, ఫారాల పూరణ, సమర్పణపై ప్రజల్లో విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ, జిల్లాలో ఎస్ఐఆర్ ప్రక్రియ వేగవంతంగా కొనసాగుతోందని తెలిపారు. ఇప్పటికే 72శాతం ఎన్యూమరేషన్ ఫారంల పంపిణీ పూర్తయ్యిందని అన్నారు. జిల్లాలో మొత్తం 14,39,734 మంది ఓటర్లకు గాను 10,33,033 మంది ఓటర్లకు ఫారంల పంపిణీ జరిగిందని, మరో రెండు మూడు రోజులలో మిగతా 4,06,701 మంది ఓటర్లకు కూడా ఫారాలు పంపిణీ చేసేలా చర్యలు తీసుకున్నామని తెలిపారు. అర్బన్ ఏరియాలోనూ ఎస్ఐఆర్ అమలును వేగవంతం చేస్తామన్నారు. బీఎల్ఓ లు ఇంటింటికి తిరిగి ఫారంలు అందజేస్తున్నారని, ఈ.ఆర్.ఓ లు, ఏఈఆర్ఓ లు క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ జరుపుతున్నారని అన్నారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో, బీఎల్ఏలతో క్రమం తప్పకుండా సమావేశాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ వి.భుజంగరావు, ఆర్మూర్ సబ్ కలెక్టర్ అభిగ్యాన్ మాల్వియ, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, బోధన్ ఆర్డీఓ విజయలక్ష్మి, ఎన్నికల విభాగం పర్యవేక్షకుడు బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

# పార్టీ బలోపేతంలో బీఎల్ఏల పాత్ర కీలకం

## ఓటరు జాబితాపై బీఎల్ఏలు అప్రమత్తంగా ఉండాలి - ప్రతి బూత్‌లో పార్టీని మరింత బలోపేతం చేయాలి

## బీఆర్ఎస్ పార్టీ బీఎల్ఏలకు ఐడీ కార్డులు అందజేసిన మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మా దేవేందర్ రెడ్డి.



**మెదక్ జిల్లా మీడియా టుడే జూన్ 29**
బూత్ స్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేయడంలో బీఎల్ఏల పాత్ర ఎంతో కీలకమని,ఓటరు జాబితాపై ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండి, అర్హులైన ప్రతి ఓటరు పేరు నమోదు అయ్యేలా బాధ్యతాయుతంగా పనిచేయాలని మాజీ డిప్యూటీ స్పీకర్, టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు యం.పద్మ దేవేందర్ రెడ్డి బిఎల్ఏలకు సూచించారు. సోమవారం మెదక్ పట్టణంలోని బీఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో మెదక్ పట్టణానికి చెందిన బీఎల్ఏలకు ఐడీ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ప్రజాస్వామ్యంలో ఓటరు జాబితా అత్యంత కీలకమైందని, దానిని ఎప్పటికప్పుడు పరిశీలించి లోపాలు లేకుండా చూడాల్సిన బాధ్యత బీఎల్ఏలపై ఉందన్నారు. ఎన్నికల సంఘం చేపట్టే ప్రతి కార్యక్రమంపై పూర్తి అవగాహనతో పనిచేస్తూ, అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటరు జాబితాలో నమోదు అయ్యేలా,అనర్హుల పేర్లు తొలగించేలా అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను తెలుసుకుని పార్టీ దృష్టికి తీసుకెళ్లాలని, పార్టీ కార్యక్రమాలను ఇంటింటికీ చేరవేయడంలో సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. పార్టీ కార్యకర్తలు, నాయకుల మధ్య సమన్వయంతో పనిచేస్తే సంస్థాగతంగా పార్టీ మరింత బలోపేతం అవుతుందన్నారు. రానున్న ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని ప్రతి బూత్‌పై ప్రత్యేక దృష్టి సారించాలని,ఓటరు జాబితా సవరణ ప్రక్రియలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావు ఇవ్వొద్దని సూచించారు. ప్రతి బీఎల్ఏ తనకు కేటాయించిన బూత్‌లో నిరంతరం ప్రజలతో మమేకమై పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మెదక్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ అకిరెడ్డి.కృష్ణారెడ్డి, బిఆర్ఎస్ పార్టీ కన్వీనర్ కౌన్సిలర్ మామిళ్ళ ఆంజనేయులు,కౌన్సిలర్లు జుబెర్ అహ్మద్,బట్టి ఉదయ్, మ్యాదరి. దీపక్ కుమార్,మాజీ కౌన్సిలర్ లు మాయ. మల్లేశం,బీమరి కిషోర్, పార్టీ బిఎల్ఏలు తదితరులు పాల్గొన్నారు.

# వర్షాభావ పరిస్థితులను అధిగమించేందుకు ఆయిల్‌పామ్ తోటల్లో అంతర పంటల సాగు చేపట్టాలి

### -జిల్లా ఉద్యాన పట్టు పరిశ్రమల అధికారి గడ్డం శ్యాం ప్రసాద్

పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,జూన్ 29(మీడియా టుడే)



పెద్దపల్లి జిల్లాలోని ఆయిల్‌పామ్ రైతులు ఈ సంవత్సరం వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని పంటల వైవిధ్యీకరణ కు ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా ఉద్యాన పట్టు పరిశ్రమల అధికారి గడ్డం శ్యాం ప్రసాద్ సూచించారు.ఆయన మాట్లాడుతూ, వాతావరణ మార్పులు ఎల్‌నినో ప్రభావం కారణంగా ఈ ఖరీఫ్‌లో వర్షపాతం సాధారణ స్థాయికి తగ్గే అవకాశం ఉందని వాతావరణ నిపుణులు అంచనా వేస్తున్నారని తెలిపారు. ఇలాంటి పరిస్థితుల్లో రైతులు కేవలం వర్షాలపై ఆధారపడకుండా, ఆయిల్‌పామ్ తోటల్లో అంతర పంటల సాగు ద్వారా అదనపు ఆదాయం పొందడంతో పాటు వ్యవసాయంలో ప్రమాదాన్ని తగ్గించుకోవచ్చన్నారు .ఆయిల్‌పామ్ నాటిన తొలి మూడు సంవత్సరాల వరకు మొక్కల మధ్య ఖాళీ స్థలాన్ని సమర్థవంతంగా వినియోగించుకొని కూరగాయల పంటలు, బంతి, చామంతి వంటి పూల పంటలు, పసుపు, అరటి, బొప్పాయి, అల్లం వంటి ఉద్యాన పంటలను సాగు చేయడం ద్వారా రైతులు తక్కువ కాలంలోనే ఆదాయం పొందవచ్చని తెలిపారు. ఈ విధానం భూమి సారాన్ని మెరుగుపరచడంతో పాటు కలుపు మొక్కల నియంత్రణకు, నేలలో తేమ నిల్వ ఉండేందుకు, కుటుంబ పోషకాహార భద్రతకు కూడా దోహదపడుతుందని పేర్కొన్నారు.2026--27 ఆర్థిక సంవత్సరంలో ఉద్యాన శాఖ రైతులకు పలు ప్రభుత్వ పథకాల ద్వారా విస్తృతంగా ప్రోత్సాహకాలు అందజేస్తోందని ఆయన తెలిపారు. ఏం ఐ డి ఎచ్ పథకం కింద కూరగాయల సాగుకు నాణ్యమైన మొక్కలను ఉచితంగా అందించడంతో పాటు మల్చింగ్ షీట్లపై సబ్సిడీ, అరటి, బొప్పాయి, పసుపు వంటి ఉద్యాన పంటల సాగుకు ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు వివరించారు.అలాగే ఎన్ ఏం ఈ ఓ ఆయిల్ ఫామ్ పథకం కింద ఆయిల్‌పామ్ సాగు విస్తరణకు సబ్సిడీ, మొక్కల సరఫరా, నిర్వహణ సహాయం అందించబడుతోందన్నారు. ఆర్ కె వై పిడిఎంఎస్ పథకం ద్వారా డ్రిప్ ఇరిగేషన్ ఏర్పాటుకు సబ్సిడీ కల్పించడం ద్వారా నీటిని 40--60 శాతం వరకు ఆదా చేయడంతో పాటు ఎరువుల వినియోగ సామర్థ్యం పెరిగి పంట దిగుబడులు మెరుగుపడతాయని తెలిపారు.వాతావరణ అనిశ్చిత పరిస్థితుల్లో రైతులు ఒకే పంటపై ఆధారపడకుండా ఆయిల్‌పామ్‌తో పాటు అంతర పంటలను సాగు చేయడం ద్వారా నెలవారీ నగదు ప్రవాహం పొందవచ్చని, దీర్ఘకాలంలో ఆయిల్‌పామ్ స్థిరమైన ఆదాయాన్ని అందించే పంటగా నిలుస్తుందని పేర్కొన్నారు.అందువల్ల పెద్దపల్లి జిల్లాలోని రైతులందరూ ఉద్యాన శాఖ అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకొని పంటల వైవిధ్యీకరణను చేపట్టి తమ ఆదాయాన్ని పెంచుకోవాలని జిల్లా ఉద్యాన పట్టు పరిశ్రమల అధికారి గడ్డం శ్యాం ప్రసాద్ విజ్ఞప్తి చేశారు. ఇందుకు సంబంధించి పూర్తి వివరాల కోసం సమీప ఉద్యాన శాఖ కార్యాలయం లేదా మండల ఉద్యాన అధికారులను సంప్రదించాలని సూచించారు

# సమర్థవంతమైన ఘన వ్యర్థాల నిర్వహణ

### పర్యావరణ పరిరక్షణకు, పరిశుభ్రతకు ఇది అత్యంత ముఖ్యం.

### జిల్లాలో సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ నియమాలు-2026ను సమర్థవంతంగా అమలు చేయాలి

మెదక్ జిల్లా మీడియా టుడే జూన్ 29



సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో వ్యర్థాలు నిలువ చేసేందుకు డస్ట్ బిన్స్ ఏర్పాటు ప్రారంభించిన కలెక్టర్.సమర్థవంతంగా ఘన వ్యర్థాల నిర్వహణ అమలు చేసేందుకు అధికారులతో ప్రజలందరూ భాగస్వాములై విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్ అధికారులకు సూచించారు.సోమవారం సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా పంచాయతీ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లాలో సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ నియమాలు-2026 కలెక్టరేట్ కార్యాలయం నుంచి ప్రారంభమైంది సోమవారం కలెక్టరేట్లో వ్యర్థాలు నిలువ చేసేందుకు డబ్బలను ఏర్పాటు చేశారు. కలెక్టర్ ప్రారంభించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకుపరిశుభ్రతకు ఆరోగ్యవంతమైన వాతావరణం కల్పించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి ఈ కార్యక్రమం పై ప్రజల్లో చైతన్యపరిచి సత్ఫలితాల దిశగా ముందుకు పోవాలన్నారు. వ్యర్థాలను తడి చెత్తను గ్రీన్ డబ్బాలో, పొడి చెత్తను బ్లూ డబ్బాలో, సానిటరీ చెత్తను రెడ్ డబ్బాలో, హానికరమైన చెత్తను బ్లాక్ డబ్బాలలో విడదీసి, వేరువేరుగా తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.సుప్రీంకోర్టు ఆదేశాలు, రాష్ట్ర ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా ఘన వ్యర్థాల నిర్వహణను శాస్త్రీయ పద్ధతిలో చేపట్టాలని కలెక్టర్ స్పష్టం చేశారు. గ్రామాలు, పట్టణాల్లో తడి, పొడి వ్యర్థాలను వేరు చేసి సేకరించే విధానాన్ని కచ్చితంగా అమలు చేయాలని, ఇంటింటి చెత్త సేకరణ, రవాణా, ప్రాసెసింగ్ ప్రక్రియలను నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. బహిరంగ ప్రదేశాల్లో చెత్త పారవేయడం, చెత్తను కాల్చివేయడాన్ని పూర్తిగా అరికట్టాలని ఆదేశించారు. గ్రామ పంచాయతీలు, మున్సిపాలిటీల పరిధిలో చెత్త పేరుకుపోయే ప్రాంతాలను గుర్తించి ప్రత్యేక కార్యాచరణతో సమస్యను పరిష్కరించాలన్నారు. అపార్ట్మెంట్లు, పరిశ్రమలు, వాణిజ్య సముదాయాలు, విద్యాసంస్థలు, ఫంక్షన్ హాళ్లను బల్ వేస్ జనరేటరుగా గురించి, నిబంధనల ప్రకారం ముందుకు పోవాలన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్, డి ఆర్ ఓ అంబదాస్ రాజేశ్వర్, జడ్పీ సీఈఓ ఎల్లయ్య, డిపిఓ యాదయ్య, డి ఆర్ డి ఓ పి డి శ్రీనివాసరావు, , డీఎఫ్ఓ జోజి ఇతర శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నిర్ణీత గడువులోపు గణన ఫారాల పంపిణీ పూర్తి చేయాలి

### తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుధర్శన్ రెడ్డి, ఐఏఎస్

### వీడియో కాన్ఫరెన్స్ కి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు

ములుగు జిల్లా జూన్29(మీడియా టుడే)




ఓటరు జాబితా ప్రత్యేక సంక్షిప్త సవరణ కార్యక్రమంలో భాగంగా గణన ఫారాల పంపిణీని నిర్ణీత గడువులోపు పూర్తి చేయాలని తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుధర్శన్ రెడ్డి, ఐఏఎస్ జిల్లా ఎన్నికల అధికారులను ఆదేశించారు.సోమవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుధర్శన్ రెడ్డి, ఐఏఎస్, జిల్లా ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సమావేశానికి ములుగు జిల్లా నుంచి జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు హాజరయ్యారు.ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి మాట్లాడుతూ, గణన ఫారాలను బూత్ స్థాయి అధికారులు మాత్రమే పంపిణీ చేయాలని స్పష్టం చేశారు. ఎట్టి పరిస్థితుల్లోనూ అనధికార వ్యక్తులతో గణన ఫారాలను పంపిణీ చేయకూడదని తెలిపారు.బూత్ స్థాయి అధికారులు తప్పనిసరిగా ఇంటింటికి వెళ్లి గణన ఫారాలను పంపిణీ చేయాలని, ప్రతి అర్హత కలిగిన ఓటరు తన ఫారాన్ని తప్పనిసరిగా సమర్పించేలా అవగాహన కల్పించాలని సూచించారు.గణన ఫారాన్ని సమర్పించిన ఓటర్ల వివరాలు మాత్రమే ముసాయిదా ఓటరు జాబితాలో కొనసాగించబడతాయని స్పష్టం చేశారు.సంబంధిత అధికారులు నిర్ణీత గడువులోపు ఇంటింటికీ వెళ్లి గణన ఫారాల పంపిణీని పూర్తి చేయడంతో పాటు ప్రజలకు పూర్తి స్థాయిలో అవగాహన కల్పించాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఎన్నికల నమోదు అధికారి ఆర్డీవో కృష్ణవేణి, సహాయ ఎన్నికల నమోదు అధికారి తహసీల్దార్ విజయభాస్కర్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# నిర్దేశిత కార్యచరణ ప్రకారం ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ చేపట్టాలి

### రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి



మెదక్ జిల్లా మీడియా టుడే జూన్ 29

భారత ఎన్నికల సంఘం నిర్దేశిత కార్యాచరణ ప్రకారం ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ చేపట్టాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అన్నారు. సోమవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల ఎన్నికల అధికారులు, ఈ.ఆర్.ఓ.లు, ఎ.ఈ.ఆర్.ఓ.లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి మాట్లాడుతూ నిర్దేశిత కార్యచరణ ప్రకారం ఎన్యుమరేషన్ ఫారాల పంపిణీ, సేకరణ, వివరాల నమోదు ప్రక్రియను సమర్థవంతంగా చేపట్టాలని తెలిపారు. జూలై 24వ తేదీ వరకు ఇంటింటి సర్వే నిర్వహించి ప్రతి అర్హులైన ఓటరుకు ఎన్యూమరేషన్ ఫారాలను పంపిణీ చేసి, పూరించిన తర్వాత సేకరించాలని, ఫారాల పంపిణీ ప్రక్రియను జూలై 1వ తేదీ నాటికి పూర్తి చేసి ప్రతి రోజూ పురోగతి నివేదికలను సమర్పించాలని తెలిపారు. ప్రతి బూత్ స్థాయి అధికారి తమ పరిధిలోని ఓటర్ల వివరాలను క్షేత్రస్థాయిలో ధృవీకరించి, ఒకే కుటుంబానికి చెందిన ఓటర్లు ఒకే పోలింగ్ కేంద్రంలో నమోదై ఉండేలా చర్యలు తీసుకోవాలని, ఒకటి కంటే ఎక్కువ చోట్ల ఓటరుగా నమోదు కావడం చట్టరీత్యా శిక్షార్హమని ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. పేర్లు, ఇంటిపేర్లు, మహిళల వివాహానంతర ఇంటిపేరు మార్పులు వంటి వ్యత్యాసాలను పరిశీలించి వివరాలు స్పష్టంగా నమోదు చేయాలని తెలిపారు. రాజకీయ పార్టీల ప్రతినిధులతో నిరంతర సమన్వయం కొనసాగిస్తూ బూత్ స్థాయి అధికారుల జాబితాలు, పోలింగ్ కేంద్రాల వివరాలు అందుబాటులో ఉంచాలని, రాజకీయ పార్టీలు నియమించిన బూత్ లెవల్ ఏజెంట్లతో తరచూ సమావేశాలు నిర్వహించి ఓటరు జాబితాకు సంబంధించిన సమస్యలను పరిష్కరించాలని తెలిపారు. ప్రతి శనివారం జిల్లా స్థాయిలో, ప్రతి వారం నియోజకవర్గ స్థాయిలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలతో సమావేశాలు నిర్వహించాలని సూచించారు. బూత్ స్థాయి అధికారులు బి.ఎల్.ఓ. యాప్‌ను తప్పనిసరిగా వినియోగించాలని, ఎం.ఎస్.ఎస్. వాలంటీర్లు, ఎం.సి.సి. క్యాడెట్లు, పదవీ విరమణ పొందిన ఉద్యోగులు, స్థానిక స్వచ్ఛంద సంస్థల సహకారాన్ని వినియోగించుకోవాలని, గిరిజన, సరిహద్దు ప్రాంతాలలో స్థానిక భాష తెలిసిన హెల్పింగ్ హ్యాండ్స్‌ను నియమించాలని తెలిపారు. ఎన్యూమరేషన్ ఫారాలు సేకరించిన అనంతరం ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం ప్రక్రియ పూర్తి అయిన స్టిక్కర్‌ను ప్రతి ఇంటికి అతికించాలని, ఫారాల పూరణ, సమర్పణపై ప్రజల్లో విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు.జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ ప్రతి ఈ.ఆర్.ఓ., ఎ.ఈ.ఆర్.ఓ. క్షేత్రస్థాయిలో నిరంతరం పర్యటిస్తూ పనులను పర్యవేక్షించి, ప్రతి ఎన్యూమరేషన్ ఫారంపై సంబంధిత ఓటరు సంతకం ఉండేలా బూత్ స్థాయి అధికారులు నిర్ధారించేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. విధుల సమయంలో ప్రతి బూత్ స్థాయి అధికారి తప్పనిసరిగా గుర్తింపు కార్డు ధరించాలని, కొత్తగా నియమితులైన బూత్ స్థాయి అధికారులకు సంబంధిత ఈ.ఆర్.ఓ.లు వెంటనే గుర్తింపు కార్డులు జారీ చేసేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. జిల్లాలో శాసనసభ నియోజకవర్గాలకు సంబంధించి బూత్ స్థాయి అధికారులకు శిక్షణ కార్యక్రమాలు విజయవంతంగా పూర్తయ్యాయని, ఎన్యూమరేషన్ ఫారాలు, బి.ఎల్.ఓ. కిట్లు, ప్రచార సామగ్రి పంపిణీ పూర్తి చేయబడి, ఇంటింటి సర్వే కొనసాగుతోందని తెలిపారు. జిల్లాలో హెల్ప్‌డెస్క్‌లు ఏర్పాటు చేసి ప్రజలకు అవసరమైన సహాయాన్ని అందించడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ జిల్లా రెవెన్యూ అధికారి అంబదాస్ రాజేశ్వర్ , నర్సాపూర్ ఆర్డీవో రామకృష్ణ ఎన్నికల విభాగ సూపరిండెంట్ గఫార్ ఈ.ఆర్.ఓ.లు, ఎ.ఈ.ఆర్.ఓ.లు, ఎన్నికల విభాగం అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రూ. 2.40 కోట్లతో పెద్దబొంకూరు హైలెవల్ వంతెన

### రూ. 12 కోట్లతో నిట్టూరు నుంచి కాచాపూర్ వరకు నూతన బీటీ రోడ్డు

### రూ. 40 లక్షలతో పెద్దకలవల శివాలయంలో అభివృద్ధి కార్యక్రమాలు

### అభివృద్ధి పథంలో పెద్దపల్లి నియోజకవర్గం - అభివృద్ధి విషయంలో రాజీ పడేది లేదు..

### ప్రభుత్వ విప్, పెద్దపల్లి శాసనసభ్యులు శ్రీ. చింతకుంట విజయరమణ రావు..

పెద్దపల్లి జిల్లా ప్రతినిధి, జూన్ 29(మీడియా టుడే )



పెద్దపల్లి మండలం పెద్దబొంకూరు గ్రామంలో రూ.2.40 కోట్లతో నూతనంగా నిర్మించిన హై లెవెల్ వంతెన మరియు రూ.12 కోట్లతో నూతనంగా నిర్మాణం చేపట్టిన నిట్టూరు నుండి కాచాపూర్ వరకు నూతన బీటీ రోడ్డు ను స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించిన ప్రభుత్వ విప్, పెద్దపల్లి శాసనసభ్యులు శ్రీ. చింతకుంట విజయరమణ రావు . పెద్దపల్లి మండలం పెద్దకల్వల గ్రామంలోని జ+ఖీ నిధులతో శివాలయంలో రూ. 40 లక్షలతో నూతన రాజగోపురం మరియు అర్చకుల వసతి గృహ నిర్మాణానికి ప్రభుత్వ విప్ విజయరమణ రావు గారు స్థానిక నాయకులతో కలిసి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ.. పెద్దపల్లి నియోజకవర్గం అభివృద్ధి పథంలో దూసుకుపోతోందని కోట్ల రూపాయల నిధులతో నియోజకవర్గం గతంలో ఎన్నడూలేని విధంగా అభివృద్ధి చెందుతుందని అన్నారు. పెద్దబొంకూరు నుండి కొలనూరు మీదుగా ఇతర ప్రాంతాలకు వెళ్ళే ప్రయాణికుల సౌకర్యార్థం అలాగే పెద్దబొంకూరు గ్రామ ప్రజల రవాణా ఇబ్బందులను గుర్తించి రూ. 2.40 కోట్లతో నూతన హై లెవెల్ వంతెన నిర్మించడం జరిగిందని వర్షాకాలంలో రాకపోకలకు ఇబ్బందిగా మారకుండా ఉండేందుకు వంతెన నిర్మించడం జరిగిందని అలాగే పెద్దపల్లి మండలం నిట్టూరు నుండి కాచాపూర్ వరకు మండలాలను అనుసంధానం చేస్తూ రూ. 12 కోట్లతో నిర్మించిన నూతన బిటి రోడ్డును సోమవారం రోజున ప్రారంభించుకోవడం జరిగిందని గ్రామాల నుండి మండల కేంద్రాలకు మరియు మండలాల నుండి పెద్దపల్లి జిల్లా కేంద్రానికి వెళ్ళే ప్రయాణికులను దృష్టిలో ఉంచుకొని రవాణా సౌకర్యాన్ని మెరుగుపరిచే విధంగా నూతనంగా రోడ్లను నిర్మాణం చేపట్టడం జరుగుతుందని గుర్తు చేశారు. పెద్దపల్లి నియోజకవర్గంలో గతంలో ఎన్నడూలేని విధంగా నూతన బస్ డిపో, బైపాస్ రోడ్డు, ప్రభుత్వ ఆసుపత్రి ఆధునీకరణ, నూతన పోలీస్ స్టేషన్లు, పెద్దపల్లి మరియు సుల్తానాబాద్ మున్సిపాలిటీల అభివృద్ధి, అమృత్ పథకం, హై లెవెల్ వంతెనలు, డబల్ లైన్ల రోడ్లు, సెంట్రల్ లైటింగ్లు మరియు అనేక రకమైన అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతున్నామని గుర్తు చేశారు. గత పాలకులు పెద్దపల్లి నియోజకవర్గాన్ని కూని చేసినప్పటికీ దళాశవరీగా కాంగ్రెస్ ప్రభుత్వ హయంలో అభివృద్ధి చేస్తున్నామని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతు రుణమాఫీ, రైతు భరోసా, రెండు వందల యూనిట్ల ఉచిత విద్యుత్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, మహిళకు వడ్డీలేని రుణాలు, గ్యాస్ సిలిండర్ సబ్సిడీ మరియు అనేక రకాల సంక్షేమ పథకాలను ప్రజలకు అందిస్తుందని తెలిపారు. రానున్న రోజుల్లో నిట్టూరు నుండి వెంకటరావుపల్లి మధ్యలో వంతెన నిర్మాణం చేపడతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఢ బి అధికారులు, పలు గ్రామాల సర్పంచులు, ఉపసర్పంచ్లు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు మరియు తదితరులు పాల్గొన్నారు.

# మళ్లీ తెరపైకి కొమ్మాల ప్రోటోకాల్ వివాదం!

### ఆలయ ఈవో, దేవాదాయ శాఖ అధికారుల తీరుపై సర్పంచ్ ఘాటు వ్యాఖ్యలు

### జిల్లా అధికారులు స్పందించాలని డిమాండ్

మీడియా టుడే న్యూస్,గీసుకొండ,జూన్ 29



మండలం లోని కొమ్మాల గ్రామ పరిధిలోని ప్రసిద్ధ శ్రీ లక్ష్మీనరసింహ స్వామి దేవస్థాన అధికారుల వైఖరిపై స్థానిక మహిళా సర్పంచ్ కన్నెబోయిన యమున ప్రవీణ్ తీవ్ర ఆగ్రహం, ఆవేదన వ్యక్తం చేశారు.దేవస్థానంలోజరుగుతున్న అధికారిక కార్యక్రమాల్లో ప్రోటోకాల్‌ను పూర్తిగా మంటగలుపుతూ, స్థానిక ప్రజా ప్రతినిధులను తీవ్రంగా నిర్లక్ష్యం చేస్తున్నారని ఆమె మండిపడ్డారు.ఈ మేరకు కొమ్మాల గ్రామ పంచాయతీ ఆవరణలో ఉప సర్పంచ్,వార్డు సభ్యులు,గ్రామస్థులతో కలిసి సోమవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడారు.ఖర్చులన్నీ గ్రామ పంచాయతీవి.. సమాచారం మాత్రం ఇవ్వరా ?.ఈ సందర్భంగా సర్పంచ్ యమున ప్రవీణ్ మాట్లాడుతూ కొమ్మాల జాతర, ఆలయ ఉత్సవాల సమయంలో లక్షలాదిగా తరలివచ్చే భక్తులకు అవసరమైన అన్ని రకాల మౌలిక సదుపాయాలను గ్రామ పంచాయతీ నిధులతోనే ఏర్పాటు చేస్తున్నామని స్పష్టం చేశారు.వీధి దీపాలు అమర్చడం,పారిశుధ్య కార్యక్రమాలను నిరంతరం నిర్వహించడం,భక్తుల తాగునీటి సదుపాయం కొరకు ప్రత్యేకంగా మోటార్లు బిగించడం,చేతి పంపుల మరమ్మతులు చేయడం వంటి ఎన్నో పనులను తాము గ్రామ పంచాయతీ నుండి బాధ్యతగా చేస్తున్నామన్నారు. ఇంత జరుగుతున్నా,కనీస సమాచారం కూడా ఇవ్వకుండా సర్పంచ్‌ను,పాలక వర్గాన్ని పక్కన పెట్టడం,గ్రామ ప్రజలను,స్థానిక స్వపరిపాలన వ్యవస్థను నిలువునా అవమానించడమేనని ఆమె తీవ్రంగా ధ్వజమెత్తారు.

**ఆహ్వాన పత్రికలో పేరు కరువు:**

జూలై 2వ తేదీ నుండి 5వ తేదీ వరకు ఆలయంలో అత్యంత వైభవంగా జరగబోయే నూతన ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన మహోత్సవ ఆహ్వాన పత్రికలో స్థానిక సర్పంచ్ అయిన నా పేరును కనీసం ముద్రించకపోవడం అధికారుల నిర్లక్ష్య వైఖరికి అద్దం పడుతోందని అన్నారు.పరకాల నియోజకవర్గ శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి కి ఆహ్వాన పత్రిక అందించేందుకు వెళ్లే సమయంలోనూ స్థానిక సర్పంచ్‌కు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా దాటవేయడం వెనుక ఉన్న అంతర్యమేమిటో ఆలయ ఈవో సమాధానం చెప్పాలన్నారు.

**ఎమ్మెల్యే మందలించినా మారని తీరు:**

గత మార్చి నెలలో జరిగిన ఆలయ బ్రహ్మోత్సవాల సందర్భంలోనూ ఇదే విధంగా ప్రోటోకాల్ పాటించకపోవడంతో,ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ఆలయ అధికారులను తీవ్రంగా మందలించారు. అయినప్పటికీ అధికారుల తీరులో ఎలాంటి మార్పు రాకపోవడం వెనుక ఎవరి అండదండలు ఉన్నాయో జిల్లా యంత్రాంగం తేల్చాలన్నారు.

**మహిళ అనే నెపంతో అవమానాలు:**

గ్రామ ప్రథమ పౌరురాలినైన నా పట్ల ఆలయ అధికారులు వ్యవహరిస్తున్న నిర్లక్ష్య వైఖరిపై స్థానిక ఎమ్మెల్యేకి, అలాగే దేవాదాయ శాఖ ఉన్నతాధికారులకు లిఖితపూర్వకంగా పిర్యాదు చేస్తానని సర్పంచ్ స్పష్టం చేశారు.

**జిల్లా అధికారులు తక్షణమే స్పందించాలి!**

ప్రజాస్వామ్య యుతంగా ఎన్నికైన ఒక మహిళా సర్పంచ్‌ను పదే పదే అవమానిస్తూ, నిబంధనలను ఉల్లంఘిస్తున్న ఆలయ ఈవో ప్రసాద్,అలాగే దేవాదాయ శాఖ ఉన్నతాధికారుల తీరుపై వరంగల్ జిల్లా కలెక్టర్,ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి శాఖాపరమైన విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోవాలని సర్పంచ్,గ్రామ పాలకవర్గం డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బట్ట మేకల శివకుమార్,వార్డ్ మెంబర్లు యశ్వంత్ తంగళ్ళపల్లి,గుల్లపల్లి నవీన,ఈర్ల అనుష,మండల రవి,బట్ట మేకల కోమల,బస్కే మణి, బస్కే రాణి, గ్రామస్థులు ఎడ్ల బాబు,కన్నెబోయిన ప్రవీణ్,ఈర్ల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## కన్నాయిగూడెం సర్పంచుల ఫోరం

# అధ్యక్షురాలిగా పీరీల స్వప్న ఏకగ్రీవం

### గ్రామ అభివృద్ధే లక్ష్యంగా కృషి చేస్తాం: - ప్రతి గ్రామంలో ప్రతివాడలో అభివృద్ధి కనబడాలి

### సర్పంచుల నూతన అధ్యక్షురాలు పీరిల స్వప్న - కన్నాయిగూడెం సర్పంచుల ఫోరంలో కొత్త శకం ప్రారంభం. ములుగు జిల్లా

కన్నాయిగూడెం,జూన్29(మీడియా టుడే )



ములుగు జిల్లా కన్నాయిగూడెం మండలంలోని సర్పంచులందరు నూతన కమిటీ ఎన్నిక కార్యక్రమం జరిగింది సర్పంచు ఫోరం అధ్యక్షపదవికి పీరిల స్వప్న ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మండలంలోని సర్పంచులు అందరూ ఏకమై ఆమె పేరును ప్రతిపాదించడంతో ఎన్నిక ఏకగ్రీవంగా పూర్తయింది.ఎన్నిక అనంతరం మాట్లాడిన నూతన అధ్యక్షురాలు పీరిల స్వప్న, మండలంలోని ప్రతి గ్రామ పంచాయతీ వాడవాడలా అభివృద్ధి చెందేలా అందరం సమిష్టిగా కృషి చేయాలని సర్పంచులకు పిలుపునిచ్చారు. గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పన, పారిశుద్ధ్యం, తాగునీరు వంటి అంశాలకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని ఆమె అన్నారు. సర్పంచుల ఫోరం వర్కింగ్ ప్రెసిడెంట్ పిరిల సురేష్ మాట్లాడుతూ, గ్రామ అభివృద్ధి అనేది ఒక్క అధ్యక్షురాలి బాధ్యత కాదు. ప్రతి సర్పంచ్ తమ గ్రామాన్ని ఒక కుటుంబంగా భావించి పని చేయాలి. యువతకు ఉపాధి అవకాశాలు, వ్యవసాయానికి ఆధునిక సహాయం, డిజిటల్ లైబ్రరీలు, క్రీడా మైదానాల అభివృద్ధి మన ప్రధాన ఎజెండా. ప్రతి గ్రామంలో పచ్చదనం పెంచి, చెత్త రహిత గ్రామాలుగా తీర్చిద్దడం కోసం ఫోరం తరపున ప్రత్యేక చర్యలు తీసుకుంటాం. అధ్యక్షురాలు పీర్ల స్వప్న గారి నాయకత్వంలో మన మండలంలోని అన్ని గ్రామాలు అభివృద్ధిలో ముందు వరుసలో నిలిచేలా అందరం కలిసి పని చేద్దాం" అని పిలుపునిచ్చారు.ప్రభుత్వ పథకాలు ప్రతి ఇంటికీ చేరేలా చర్యలు తీసుకుంటామని, అధికారులతో సమన్వయం చేసుకుని అభివృద్ధి పనులను వేగవంతం చేస్తామని పీర్ల స్వప్న స్పష్టం చేశారు. సర్పంచులందరి సహకారంతో మండలాన్ని రాష్ట్రంలోనే ఆదర్శ మండలంగా తీర్చిదిద్దుతామని ఆమె విశ్వాసం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచుల ఫోరం ఉపాధ్యక్షులు తిప్పనపల్లి లక్ష్మయ్య. ప్రధాన కార్యదర్శి అంబాల సౌజన్యం. కోశాధికారి అల్లెం అనిత. వర్కింగ్ ప్రెసిడెంట్ పిరిల సురేష్. కార్యవర్గ సభ్యులు జాడి రాంబాబు. చింత చంద్రయ్య. కోరం నరసయ్య. పొడెం నర్సింగరావు. ఆగ్గ రోజా. కుర్సం రమాదేవి. పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

**జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ సిహెచ్ మహేందర్ జి.**



**ములుగు కలెక్టరేట్ జూన్29(మీడియా టుడే)**
ప్రజావాణిలో ఫిర్యాదుదారులు అందించిన అర్జీలను సత్వరమే వేగంగా పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ సిహెచ్ మహేందర్ జి అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ సిహెచ్ మహేందర్ జి ఫిర్యాదుదారుల నుంచి అర్జీలను స్వీకరించారుప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 81 దరఖాస్తులు రాగా వాటిలో ఇందిరమ్మ ఇండ్లకు 18,పెన్షన్ లకు 09, భూ సమస్యలు 26 ఇతర శాఖలకు సంబంధించినవి 28 దరఖాస్తులు అందాయి.ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి ద్వారా అందిన ప్రతి వినతిని ప్రాధాన్యంగా తీసుకుని,నిర్దిష్ట కాలపరిమితిలో పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, ఆర్డీవో కృష్ణవేణి,డిఆర్ఓ రవి కుమార్,అన్ని శాఖల జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు..

# ఎన్ఎన్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు చేయూత

**ఎన్ఎన్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ నాయిని నవీన్ రెడ్డి**

**యాచారం,జూన్ 29(మీడియా టుడే)**



ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు ఎన్ఎన్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పాఠశాల బ్యాగులను పంపిణీ చేశారు.మండల పరిధిలోని చౌదర్ పల్లి,యాచారం, నందివనపర్తి, అయ్యవారి గూడెం,సింగారం గ్రామాల పాఠశాలలకు ఫౌండేషన్ వ్యవస్థాపకులు నవీన్ రెడ్డి విద్యార్థులకు బ్యాగులు అందజేసి, విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత లక్ష్యాలను సాధించాలని సూచించారు.ఈ సందర్భంగా నవీన్ రెడ్డి మాట్లాడుతూ... పేద, మధ్యతరగతి విద్యార్థులకు విద్యాభివృద్ధి కోసం తమ ఫౌండేషన్ ఎల్లప్పుడూ సహకారం అందిస్తుందని తెలిపారు. విద్యార్థులకు అవసరమైన సహాయాన్ని అందించడం తమ బాధ్యతగా భావిస్తున్నామని పేర్కొన్నారు.పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు ఎన్ఎన్ఆర్ ఫౌండేషన్ సేవలను అభినందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లు మస్కు అనిత శరణం,రాజు, రాయికంటి విజయ్ కుమార్,వెంకటేష్, కృష్ణ,ఎన్ఎన్ఆర్ యువసేన నాయకులు కొమ్ము సురేష్, అమీర్ పేట రాజు,మద్దూరి కృష్ణా రేడ్డి, ప్రభాస్,అల్తాఫ్, శివ, జశ్వంత్ తదితరులు పాల్గొన్నారు

# ప్రతి కార్యకర్త పార్టీ బలోపేతానికి కృషి చేయాలి

**నర్సంపేట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కత్తి కిరణ్**



**మీడియా టుడే న్యూస్,నర్సంపేట, జూన్ 29**
మండల పరిధిలోని దాసరిపల్లి గ్రామంలో పార్టీ గ్రామ కమిటీని సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు మండల పార్టీ అధ్యక్షుడు కత్తి కిరణ్,పెండ్యాల మధు ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించి గ్రామ కమిటీని ఏర్పాటు చేశారు.గ్రామ పార్టీ అధ్యక్షుడిగా ముద్దం రాజేందర్,వర్కింగ్ ప్రెసిడెంట్ గా మేకల రాజు,ప్రధాన కార్యదర్శిగా లింకాల మల్లేష్ లను ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు కత్తి కిరణ్ మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త అంకితభావంతో పనిచేయాలని సూచించారు.రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ,అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లి అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ ఫలాలు అందేలా కృషి చేయాలని అన్నారు.గ్రామ స్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేస్తూ ప్రజలకు అందుబాటులో ఉండాలని,కార్యకర్తలే పార్టీకి వెన్నెముకని పేర్కొన్నారు. నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులు పార్టీ ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తూ గ్రామాభివృద్ధికి తోడ్పడతామని తెలిపారు.ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు కొమురయ్య,వర్కింగ్ ప్రెసిడెంట్ కోరే మల్లేష్,ఉపాధ్యక్షులు వలుగుబెల్లి రామిరెడ్డి,వాంకుడోత్ స్వామి,వల్లాల కోటి,నరిగే కొమరయ్య,రాంబాబు,శ్రీనివాస్ ,ఆదిరెడ్డి,తిరుపతి రెడ్డి, బాలు,సభ్యులు వాంకుడోత్ రాజు, బిక్షపతి,సాంబయ్య, రాజాలు,కర్ణాకర్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, కార్యకర్తలు,యువ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# హిందువులకు ఉర్దూ నేర్పించడంపై భారీగా ర్యాలీ



**మీడియా టుడే ప్రతినిధి నిజామాబాద్ జిల్లా జూన్ 29 :**
ఆర్మూర్ పట్టణంలో హిందూ సంఘాలు, బిజెపి నాయకులు సోమవారం నిర్వహించిన నిరసన ర్యాలీ ఉద్రిక్త పరిస్థితుల నడుమ కొనసాగింది. ఇటీవల కొటార్మూర్‌లోని భరత్ చంద్ర పాఠశాలలో హిందూ విద్యార్థులకు ఉర్దూ బోధించడం, నమాజ్ నేర్పిస్తున్నారనే ఆరోపణలపై బిజెపి, హిందూ సంఘాలు ఈ నిరసన ర్యాలీకి పిలుపునిచ్చాయి. ర్యాలీలో పాల్గొనేందుకు హైదరాబాద్ నుంచి ఆర్మూర్‌కు వస్తున్న ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డిని పోలీసులు భిక్కనూర్ టోల్‌ప్లాజా వద్ద అడ్డుకుని కామారెడ్డికి తరలించారు. అనంతరం ఆయనను కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకట రమణా రెడ్డి క్యాంపు కార్యాలయానికి తీసుకెళ్లారు.ఉదయం 8 గంటలకు ప్రారంభం కావాల్సిన నిరసన ర్యాలీ ఆలస్యంగా మధ్యాహ్నం 12 గంటల తర్వాత ప్రారంభమైంది. ఆర్మూర్ అంబేద్కర్ చౌరస్తా నుంచి హిందూ సంఘాలు, బిజెపి నాయకులు భారీ సంఖ్యలో ర్యాలీ చేపట్టగా, పోలీసులు వారిని అడ్డుకునేందుకు ప్రయత్నించారు. దీంతో అక్కడ ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఈ ర్యాలీలో బిజెపి జిల్లా అధ్యక్షుడు దినేష్ కులచారి పాల్గొని కార్యకర్తలను ఉద్దేశించి ప్రసంగించారు. హిందూ విద్యార్థులకు ఉర్దూ బోధించడం, నమాజ్ నేర్పిస్తున్నారనే ఆరోపణలపై నిరసన వ్యక్తం చేస్తే పోలీసులు అడ్డుకోవడం ఏమిటని ప్రశ్నించారు. అలాగే ఇటీవల పిప్రి గ్రామంలో జరిగిన అగ్నిప్రమాద ఘటనపై కూడా ఆయన పోలీసుల తీరును విమర్శించారు. ఈ సందర్భంగా ఆయన చేసిన కొన్ని వ్యాఖ్యలు తీవ్ర ఆగ్రహభరితంగా ఉండగా అవి ఉద్రిక్తతలు దారి తీసే అవకాశాలు ఉన్నందున పోలీసులు రాలిని అడ్డుకోవడాన్ని నిరసిస్తూ హిందూ సంఘాలు బిజెపి నాయకులు ఆర్మూర్ ఏసిపి కార్యాలయం ఎదుట ఆందోళన చేపట్టారు. భరత్ చంద్ర పాఠశాలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ఎం ఈ ఓ కార్యాలయాన్ని ముట్టడించి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో కంచెట్టి గంగాధర్, యామాద్రి భాస్కర్, కలిగోట్ గంగాధర్, నూతల శ్రీనివాస్ రెడ్డి, కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

# కొత్తగూడెం విద్యా హబ్‌గా మారబోతోంది: ఎమ్మెల్యే కూనంనేని

**- యంగ్ ఇండియా స్కూల్.. విద్యా రంగంలో నూతన అధ్యాయం.**

**నిర్మాణ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించిన ఎమ్మెల్యే.**



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో వాసు,జూన్ 29(మీడియా టుడే):**
ప్రపంచ స్థాయి ప్రమాణాలతో నిర్మిస్తున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ కొత్తగూడెం నియోజకవర్గానికి కీర్తి పతాకగా నిలుస్తుందని, దీని ద్వారా కొత్తగూడెం జిల్లా కేంద్రం విద్యా హబ్‌గా అవతరిస్తుందని కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు.సోమవారం యంగ్ ఇండియా సమీకృత గురుకుల పాఠశాల నిర్మాణ పనులను అధికారులు, ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించిన అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు.ప్రభుత్వం అన్ని వర్గాల విద్యార్థులకు ఒకే క్యాంపస్‌లో నాణ్యమైన విద్య అందించాలనే లక్ష్యంతో ఈ ప్రాజెక్టును చేపట్టడం అభినందనీయమన్నారు. రూ.200 కోట్ల అంచనా వ్యయంతో 25.475 ఎకరాల విస్తీర్ణంలో 5.38 లక్షల చదరపు అడుగుల నిర్మాణ విస్తీర్ణంతో అకడమిక్ బ్లాక్, బాలురు--బాలికల హాస్టళ్లు, డైనింగ్ హాల్, కిచెన్, సిబ్బంది నివాస గృహాలు నిర్మిస్తున్నట్లు తెలిపారు.వచ్చే విద్యాసంవత్సరంలోనే ఈ పాఠశాలను అందుబాటులోకి తీసుకురావడమే లక్ష్యంగా పనులు వేగంగా సాగుతున్నాయని చెప్పారు.అత్యాధునిక విద్యా సౌకర్యాలు..పాఠశాలలో ఇంగ్లీష్ మీడియం బోధనతో పాటు డిజిటల్ స్మార్ట్ క్లాస్‌రూమ్స్, కంప్యూటర్ సెంటర్లు, సైన్స్ ల్యాబ్స్, 5 వేలకుపైగా పుస్తకాలతో డిజిటల్ లైబ్రరీ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. విద్యార్థుల శారీరక, మానసిక వికాసం కోసం 200 మీటర్ల రన్నింగ్ ట్రాక్, క్రికెట్ గ్రౌండ్, వాలీబాల్, బాస్కెట్‌బాల్, కబడ్డీ కోర్టులు ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు.పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యత ఇస్తూ సీవరేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్, సౌర--పవన విద్యుత్ వ్యవస్థలు, రెయిన్‌వాటర్ హార్వెస్టింగ్ సౌకర్యాలు కూడా కల్పిస్తున్నట్లు చెప్పారు.నియోజకవర్గంలో అభివృద్ధి పనులు...నియోజకవర్గంలో రవాణా సౌకర్యాల మెరుగుదల కోసం రోడ్లు, బ్రిడ్జీలు, అండర్ బ్రిడ్జీలు, ఓవర్ బ్రిడ్జీలు, ఔటర్ రింగ్ రోడ్ల నిర్మాణం కొనసాగుతోందని, మరికొన్ని పనులకు ఇప్పటికే పరిపాలనా అనుమతులు లభించాయని తెలిపారు. అన్ని కులాల వారికి 17 కమ్యూనిటీ హాళ్లు మంజూరయ్యాయని, భవిష్యత్తులో ఎయిర్‌పోర్టు, అంతర్జాతీయ క్రికెట్ స్టేడియం, క్రీడా మైదానాలు, జిమ్ వంటి ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టులు కూడా ఏర్పాటు కానున్నాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె. సాబీర్ పాషా, మేయర్ మూడ్ గణేష్, కమిషనర్ సుజాత, డీఈవో వాసంతి, వివిధ శాఖల అధికారులు, కార్పొరేటర్లు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# భారీ వర్షాలు, విపత్తు నిర్వహణ లో ముందస్తు ప్రణాళికతో సిద్ధంగా ఉండాలి

**వరదల సమయంలో ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా ముందస్తు చర్యలు పకడ్బందీగా చేపట్టాలి.**

**వరద ప్రభావిత ప్రాంతాల్లో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని చర్యలు చేపట్టాలి.**

**జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు.**

**ములుగు జిల్లా జూన్29(మీడియా టుడే)**
వర్షాకాలంలో సంభవించే భారీ వర్షాలు, ఆకస్మిక వరదలు, విపత్తు పరిస్థితులను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు జిల్లా యంత్రాంగం ముందస్తుగా పూర్తి స్థాయిలో సిద్ధంగా ఉండాలని జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు అన్నారు.
సోమవారం జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు, ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్ తో కలిసి జిల్లా స్థాయి అధికారులతో భారీ వర్షాలు, ఆకస్మిక వరదలు, విపత్తు నిర్వహణ పై సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు మాట్లాడుతూ వరద ప్రభావిత ప్రాంతాలలోని కుటుంబాలను ముందుగానే గుర్తించి వారికి మూడు నెలలకు సరిపడే రేషన్ బియ్యాన్ని జూలై నెలలోనే అందుబాటులో ఉంచాలని, గ్రామాల పరిధిలో ముంపునకు గురయ్యే గృహాలను పంచాయతీ కార్యదర్శులు ముందుగానే గుర్తించి జాబితా సిద్ధం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. గర్భిణీ స్త్రీలు, వృద్ధులు, ముందస్తుగా గుర్తించి వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు చర్యలు సిద్ధంగా ఉంచాలని సూచించారు.జిల్లాలోని లోతైన లో లెవెల్ కల్వర్టులు, వాగులు, గోదావరి నది పరివాహక ప్రాంతాలు, ప్రమాదకర మార్గాలను ముందుగానే గుర్తించి నిరంతరం పర్యవేక్షించాలని, వర్షాలు కురిసే సమయంలో స్థానిక రెవెన్యూ అధికారులు క్షేత్రస్థాయి పరిస్థితులను అంచనా వేస్తూ ప్రజలకు ప్రమాద హెచ్చరికలు జారీ చేయాలని తెలిపారు. ఆకస్మికంగా నీటి ప్రవాహాలు పెరిగే ప్రాంతాల్లో పోలీస్ శాఖ, రెవెన్యూ శాఖ, స్థానిక సంస్థల సిబ్బంది సమన్వయంతో పని చేస్తూ రవాణాకు అంతరాయం కలగకుండా, ప్రజలు ప్రమాదాలకు గురికాకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశించారు.వరద ముప్పు ఏర్పడే పరిస్థితుల్లో పునరావాస కేంద్రాలను ముందుగానే గుర్తించి, అక్కడ తాగునీరు, ఆహారం, పారిశుద్ధ్యం, వైద్య సేవలు, బ్లీచింగ్, సున్నం, యాంటీ లార్వా మందులు వంటి అన్ని మౌలిక సదుపాయాలు సిద్ధంగా ఉంచాలని సూచించారు. డీడీఆర్ఎఫ్ బృందాలు మేడారం, ఏటూరు నాగారం ప్రాంతాల్లో సిద్ధంగా ఉండాలని, పడవలు, లైఫ్ జాకెట్లు, నైలాన్ రోప్స్ , ఇతర సహాయక సామగ్రిని అవసరమైన మండల కేంద్రాలలో వికేంద్రీకరణ విధానంలో ముందుగానే అందుబాటులో ఉంచాలని తెలిపారు.అన్ని శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేస్తూ వర్షాకాలంలో ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా అప్రమత్తంగా వ్యవహరించాలని, పరిస్థితులు ఎదురైన వెంటనే జిల్లా, మండల స్థాయి అధికారులు 24 గంటలు అందుబాటులో ఉండాలని కలెక్టర్ స్పష్టం చేశారు. అధికారులు క్షేత్రస్థాయి పర్యటనలు నిర్వహిస్తూ పరిస్థితులను ఎప్పటికప్పుడు సమీక్షించాలని, సమాచార వ్యవస్థ బలోపేతం కోసం ప్రత్యేక కమ్యూనికేషన్ గ్రూపులు ఏర్పాటు చేయాలని, ప్రతి శుక్రవారం నిర్వహించే డ్రై డే కార్యక్రమంలో పారిశుద్ధ్య చర్యలను మరింత సమర్థవంతంగా అమలు చేయాలని, జలపాతాలు ఉధృతంగా ప్రవహించే సమయంలో పర్యాటకులను అనుమతించకుండా తక్షణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఐటిడిఏ పిఓ లెనిన్ వత్సల్ టోప్పో, అదనపు కలెక్టర్లు సిహెచ్ మహేందర్ జి, సంపత్ రావు, ఆర్డీవో కృష్ణవేణి, డి ఆర్ ఓ రవికుమార్, డి.ఎస్.పి రవీందర్, జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.




# సహజీవనం చేస్తున్న మహిళను హత్య చేసిన నిందితుడికి జీవిత ఖైదు

**ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు, ఐపీఎస్**



**మెదక్ జిల్లా మీడియా టుడే జూన్ 29**
శివంపేట్ పోలీస్ స్టేషన్‌లో నమోదైన హత్య కేసులో నిందితుడు వడ్డే రాములు (33), హత్నూర మండలం పాల్పనూరు గ్రామానికి చెందిన వ్యక్తికి జిల్లా ప్రధాన న్యాయస్థానం జీవిత ఖైదు శిక్షతో పాటు రూ.5,000 జరిమానా విధించినట్లు మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు, ఐపీఎస్ తెలిపారు.ఎస్పీ మాట్లాడుతూ.. కొమ్మిరే నర్సమ్మ అలియాస్ రేణుక (30) తన భర్తతో విడిపోయి గత ఆరు సంవత్సరాలుగా సదాశివపేట పట్టణంలోని సిద్ధాపూర్ కాలనీలో తన తల్లిదండ్రులతో పాటు తన ఆరు సంవత్సరాల కుమారుడితో నివాసం ఉంటూ కూలీ పనులు చేసుకుంటూ జీవనం సాగించేదన్నారు.గత ఏడాది కాలంగా ఆమె హత్నూర మండలం పాల్పనూరు గ్రామానికి చెందిన వడ్డే రాములుతో సంగారెడ్డిలో గది అద్దెకు తీసుకుని సహజీవనం చేస్తోందని తెలిపారు. కుటుంబ ఆర్థిక అవసరాల కోసం రేణుక తరచూ డబ్బులు ఇవ్వాలని అడగడంతో ఇద్దరి మధ్య తరచూ గొడవలు జరిగేవని, ఈ క్రమంలో నిందితుడు ఆమెపై దాడులకు కూడా పాల్పడేవాడని పేర్కొన్నారు.2023 ఆగస్టు 23న ఉదయం బయట పనికి వెళ్తున్నానని ఇంట్లో చెప్పి రాములుతో కలిసి వెళ్లిన రేణుక సాయంత్రం వరకు ఇంటికి తిరిగి రాకపోవడంతో కుటుంబ సభ్యులు గాలించినప్పటికీ ఆమె ఆచూకీ లభించలేదన్నారు. మరుసటి రోజు చిన్న గోటిముక్కుల గ్రామ శివారులోని చకరిమెట్ల గుడి ఎదురుగా ఉన్న అటవీ ప్రాంతంలో ఓ మహిళ మృతదేహం ఉన్నట్లు సమాచారం అందగా, అక్కడికి చేరుకున్న తల్లిదండ్రులు ఎల్లయ్య, కిష్టమ్మ మృతదేహాన్ని రేణుకదిగా గుర్తించారని తెలిపారు.దర్యాప్తులో, డబ్బుల విషయంలో తలెత్తిన వివాదాలు మరియు ఇతర వ్యక్తిగత కారణాలతో రేణుకపై కక్ష పెంచుకున్న నిందితుడు ఆమెను హత్య చేయాలని ముందుగానే నిర్ణయించుకుని, అటవీ ప్రాంతానికి తీసుకెళ్లి ఆమె చీరతో గొంతు బిగించి ఊపిరాడకుండా చేసి హత్య చేసినట్లు తేలిందన్నారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు శివంపేట్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఎస్పీ తెలిపారు.ఈ కేసులో అప్పటి దర్యాప్తు అధికారి తూప్రాన్ సీఐ శ్రీధర్ సమగ్ర దర్యాప్తు నిర్వహించి, పూర్తి సాక్ష్యాధారాలను సేకరించి న్యాయస్థానంలో ఛార్జిషీట్ దాఖలు చేశారని తెలిపారు. అనంతరం ప్రస్తుత దర్యాప్తు అధికారి వెంకట రాజా గౌడ్ విచారణలో సాక్షులను సమర్థవంతంగా ప్రవేశపెట్టగా, పబ్లిక్ ప్రాసిక్యూటర్ వెంకటేష్ బలమైన వాదనలు వినిపించారని పేర్కొన్నారు.సమర్పించిన పూర్తి సాక్ష్యాధారాలు, సాక్షుల వాంగ్మూలాలు మరియు ఇతర ఆధారాలను పరిశీలించిన గౌరవ జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీమతి నీలిమ నిందితుడు వడ్డే రాములును దోషిగా నిర్ధారించి జీవిత ఖైదు శిక్షతో పాటు రూ.5,000 జరిమానా విధిస్తూ తీర్పు వెలువరించినట్లు ఎస్పీ తెలిపారు.ఈ కేసులో శివంపేట్ ఎస్ఐ మధుకర్ రెడ్డి, కోర్టు లైజనింగ్ అధికారి ఎస్ఐ విఠల్, కానిస్టేబుల్ రవీందర్ గౌడ్, శివంపేట్ సీడీఓ ఆనంద్, కేసు విచారణలో సహకారం అందించారని పేర్కొన్నారు. నిందితుడికి శిక్ష పడేలా కృషి చేసిన దర్యాప్తు అధికారులు, ప్రజా అభియోజకులు మరియు సహకరించిన పోలీసు అధికారులు, సిబ్బందిని జిల్లా ఎస్పీ అభినందించారు.హత్య వంటి తీవ్రమైన నేరాలకు పాల్పడే వారిపై చట్టం కఠినంగా వ్యవహరిస్తుందని, ప్రతి కేసులో శాస్త్రీయ దర్యాప్తు, పటిష్టమైన సాక్ష్యాధారాలతో బాధితులకు న్యాయం జరిగేలా మెదక్ జిల్లా పోలీసులు నిరంతరం కృషి చేస్తున్నారని ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు తెలిపారు.

# ఖానాపురం మండలంలో చిరుత కలకలం

**ఆయిల్ ఫామ్ తోటలో సంచారం.. సీసీ కెమెరాల్లో స్పష్టంగా రికార్డు**

**అటవీ, రెవెన్యూ, పోలీసు శాఖల సంయుక్త గాలింపు.. చిరుత కోసం జల్లెడ**

**వరంగల్ జిల్లా బ్యూరో జూన్ 29,మీడియా టుడే.**
ఖానాపురం మండల పరిసర ప్రాంతాల్లో రెండు రోజులుగా చిరుత సంచారం స్థానిక ప్రజలను తీవ్ర భయాందోళనకు గురిచేస్తోంది. ఆదివారం తెల్లవారుజామున ఖానాపురం సమీపంలోని ఆయిల్ ఫామ్ తోటలో చిరుత సంచరించింది. సమీపంలోని రైస్ మిల్లుకు అమర్చిన సీసీ కెమెరాల్లో చిరుత తిరుగుతున్న దృశ్యాలు స్పష్టంగా రికార్డవడంతో గ్రామాల్లో ఆందోళన నెలకొంది.



**భారీ అడుగుజాడలు గుర్తించిన ఆయిల్ ఫామ్ యజమాని**
సోమవారం ఉదయం ఆయిల్ ఫామ్ తోటకు వెళ్లిన యజమాని పొలంలో భారీ పరిమాణంలో ఉన్న చిరుత అడుగుజాడలను గుర్తించాడు. వెంటనే గ్రామ సర్పంచ్ దాసరి రమేష్‌తో పాటు అటవీ శాఖ అధికారులకు సమాచారం అందించాడు. సంఘటనా స్థలానికి చేరుకున్న అధికారులు అడుగుజాడలను పరిశీలించి చిరుత సంచరించిన ఆనవాళ్లుగా గుర్తించారు.

**- ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్, డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ రీనా ఆధ్వర్యంలో విస్తృత గాలింపు-**
సమాచారం అందుకున్న వెంటనే అటవీ శాఖ రేంజ్ ఆఫీసర్ నరేష్, డీఆర్ఓ రీనా, అటవీ శాఖ సిబ్బంది, రెవెన్యూ అధికారులు, తహసీల్దార్ (ఎంఆర్వో), పోలీసు శాఖ అధికారులు, గ్రామ సర్పంచ్ దాసరి రమేష్ సంయుక్తంగా అడవి ప్రాంతాలు, ఆయిల్ ఫామ్ తోటలు, పొదలు, వాగులు, వ్యవసాయ క్షేత్రాల్లో విస్తృత గాలింపు చేపట్టారు. చిరుత అడుగుజాడలను అనుసరిస్తూ జంతువు కదలికలను గుర్తించేందుకు ప్రాంతాన్ని జల్లెడ పడుతున్నారు. చిరుతను సురక్షితంగా గుర్తించి అటవీ ప్రాంతంలోకి మళ్లించే దిశగా అధికారులు నిరంతరం నిఘా కొనసాగిస్తున్నారు.

**చిరుత అడుగుజాడలతో గ్రామస్తుల్లో భయం**
చిరుత అడుగుజాడలు పెద్ద పరిమాణంలో కనిపించడం, సీసీ కెమెరాల్లో చిరుత సంచారం నమోదవడంతో ఖానాపురం మండల ప్రజలు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు. రైతులు, కూలీలు, పశువుల కాపరులు పొలాలకు వెళ్లేందుకు వెనుకంజ వేస్తుండగా, చిన్నారులను బయటకు పంపేందుకు తల్లిదండ్రులు భయపడుతున్నారు.

**-ప్రజలకు రేంజ్ ఆఫీసర్ నరేష్ కీలక సూచనలు-**
అటవీ రేంజ్ ఆఫీసర్ నరేష్ మాట్లాడుతూ ప్రజలు అత్యంత అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఉదయం తెల్లవారుజామున బయటకు వెళ్లవద్దని, సాయంత్రం 5 గంటలలోపు వ్యవసాయ పనులు ముగించుకుని ఇళ్లకు చేరుకోవాలని సూచించారు. అడవి ప్రాంతాలు, ఆయిల్ ఫామ్ తోటలు, పొదలు ఉన్న ప్రాంతాలకు ఒంటరిగా వెళ్లకూడదని, చిన్నారులను ఒంటరిగా బయటకు పంపవద్దని, పశువులను మేపేందుకు వెళ్లేవారు గుంపులుగా వెళ్లాలని తెలిపారు.

**పుకార్లను నమ్మొద్దు.. చిరుత కనిపిస్తే వెంటనే సమాచారం ఇవ్వండి**
చిరుత కనిపించినా, కొత్త అడుగుజాడలు లేదా ఇతర ఆనవాళ్లు గుర్తించినా వెంటనే అటవీ శాఖ లేదా పోలీసు అధికారులకు సమాచారం అందించాలని రేంజ్ ఆఫీసర్ నరేష్ కోరారు. ప్రజలు పుకార్లను నమ్మకుండా అధికారుల సూచనలను పాటించాలని, పరిస్థితిపై అటవీ శాఖ నిరంతరం నిఘా కొనసాగిస్తోందని తెలిపారు.

మీడియా టుడే
మంగళవారం, జూన్ 30, 2026

# గురునానక్ విద్యాసంస్థలను సందర్శించిన అమెరికా విద్యావేత్త

ఇబ్రహీంపట్నం, జూన్ 29 (మీడియా టుడే)




ఇబ్రహీంపట్నం సమీపంలోని గురు నానక్ విద్యాసంస్థలు, గురు నానక్ యూనివర్సిటీని అమెరికాకు చెందిన ప్రముఖ పారిశ్రామికవేత్త, ఎశీశ్రా రాటటఅఎవ సంస్థ సీఈఓ సన్నీ రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయనకు సంస్థ యాజమాన్యం ఘన స్వాగతం పలికింది.విద్యార్థులు, అధ్యాపకులతో జరిగిన సమావేశంలో ప్రపంచ నాయకత్వం, వ్యవస్థాపకత, సాంకేతిక ఆవిష్కరణలు, అంతర్జాతీయ అవకాశాలపై తన అనుభవాలను పంచుకున్నారు. విద్యార్థులు కొత్త ఆలోచనలు, నాయకత్వ లక్షణాలు పెంపొందించుకుని ప్రపంచ స్థాయిలో రాణించాలని సూచించారు.ఈ సందర్భంగా గురు నానక్ విద్యాసంస్థల వైస్ చైర్మన్ సర్దార్ గగన్‌దీప్ సింగ్ కోహ్లీ, మేనేజింగ్ డైరెక్టర్ డా. హెచ్.ఎస్. సైనీ సన్నీ రెడ్డి ని ఘనంగా సత్కరించారు.కార్యక్రమంలో యూనివర్సిటీ అధికారులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు. అంతర్జాతీయ ప్రముఖులతో ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థులకు కొత్త అవగాహనను అందిస్తాయని సంస్థ యాజమాన్యం తెలిపింది.

# పాఠశాలలను తనిఖీ చేసిన మున్సిపల్ కమిషనర్

మెదక్ జిల్లా మీడియా టుడే జూన్ 29



ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ మెదక్ పట్టణంలో గల వివిధ ప్రభుత్వ పాఠశాలల పనితీరును పర్యవేక్షించేందుకు ప్రత్యేక అధికారులను నియమించినారు. అందులో భాగంగా, జిల్లా కలెక్టర్ మెదక్ మున్సిపల్ కమిషనర్ వై నవీన్ ని మెదక్ పట్టణంలో గల తెలంగాణ మైనార్టీ బాలికల గురుకుల పాఠశాలకు ప్రత్యేక అధికారిగా నియమించినారు. ఈ సందర్భంగామెదక్ మున్సిపల్ కమిషనర్ వై.నవీన్ సోమవారం నాడు పట్టణంలోని తెలంగాణ మైనార్టీ బాలికల గురుకుల పాఠశాలను సందర్శించి అక్కడ విద్యార్థులు హాజరు పట్టికను పరిశీలించి, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు తో మాట్లాడి పాఠశాల పనితీరును విచారించారు. తర్వాత, స్టోర్ రూమ్ లో గల వివిధ వంట సామాగ్రిని తనిఖీ చేసి వస్తువుల కాల పరిమితి ని మరియు నాణ్యతను గమనించి పాఠశాలలో శానిటేషన్ మెయింటెనెన్స్ ను పరిశీలన చేసినారు. మరియు తరగతి గదులను సందర్శించి విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యల గురించి తెలుసుకొని, విద్యార్థులు వారి గోల్స్ ను ఎలా చేరుకోవాలో సూచనలు ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ తో పాటు శానిటేషన్ మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# మహాజన నేత ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మంద కృష్ణ మాదిగని కలసిన యాదాద్రి భువనగిరి జిల్లా దండోరా ప్రధాన నాయకత్వం

**జూలై 7న ఎమ్మార్పీఎస్ 32వ ఆవిర్భావ వేడుకలు యాదాద్రి భువనగిరి జిల్లాలో ఘనంగా నిర్వహించాలని నాయకత్వానికి పిలుపునిచ్చిన మంద కృష్ణ మాదిగ**

మీడియా టుడే, జూన్29/ఆలేరు నియోజకవర్గ ప్రతినిధి:



ఎమ్మార్పియస్ అధినేత పద్మశ్రీ మంద కృష్ణ మాదిగని హైదరాబాద్ లో వారి నివాసంలో యాదాద్రి భువనగిరి జిల్లా దండోరా ప్రధాన నాయకత్వం మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది.జిల్లాలో అమలు జరుగుతున్న ఉద్యమ కార్యాచరణ, పలు అంశాలపై వివరించడం జరిగింది.ఈ సందర్భంగా మంద కృష్ణ మాదిగ మాట్లాడుతూ జూలై 7న ఎమ్మార్పీఎస్ 32వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు యాదాద్రి భువనగిరి జిల్లాలోని ప్రతి గ్రామంలో ఘనంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు.మంద కృష్ణ మాదిగను కలసిన వారిలో ఎంఎస్పీ రాష్ట్ర కో–ఆర్డినేటర్ ఇంజ వెంకటస్వామి మాదిగ, ఎంఎస్పీ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ,ఎమ్మార్పియస్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు దుబ్బ రామకృష్ణ మాదిగ,ఎంఎస్పీ జాతీయ నాయకులు మంద శంకర్ మాదిగ,ఎమ్మార్పియస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఇటుకల దేవేందర్ మాదిగ తదితరులు ఉన్నారు.

# మున్సిపల్ చైర్పర్సన్ బీజన బాలమణీ భాస్కర్ ని సత్కరించిన పిఎసీఎస్ ఇంచార్జి చైర్మన్ మొగలగాని మల్లేష్

మీడియా టుడే, జూన్29/ఆలేరు నియోజకవర్గ ప్రతినిధి:



యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పిఎసిఎస్ వారోత్సవాల ప్రారంభ కార్యక్రమం సందర్భంగా సోమవారం ఆలేరు మున్సిపల్ చైర్పర్సన్ బీజన బాలమణి భాస్కర్ ను ఆలేరు పిఎసిఎస్ ఇంచార్జ్ చైర్మన్ మొగలగాని మల్లేష్ శాలువాతో సత్కరించారు.సహకార సంఘం బలోపేతానికి తమ వంతు సహకారం అందించాలని ఆయన చైర్మన్ ను కోరారు.

# పెద్దమ్మతల్లి విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి

మీడియా టుడే, జూన్29/ఆలేరు నియోజకవర్గ ప్రతినిధి:



యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం) మండలం తుక్కాపురం గ్రామంలో జరుగుతున్న శ్రీ పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమంలో భాగంగా సోమవారం రోజు పెద్దమ్మ తల్లిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన మాజీ ప్రభుత్వ విప్,ఆలేరు మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ గొంగిడి సునిత మహేందర్ రెడ్డి మరియు బిఆర్ఎస్ నాయకులు, పెద్దమ్మ తల్లి దేవాలయ నిర్మాణ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# మోత్కూర్ శ్రీచైతన్య స్కూల్ లో పుస్తకాల దందా

మీడియా టుడే,జూన్29/ఆలేరు నియోజకవర్గ ప్రతినిధి:



యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ మున్సిపాలిటీ పరిధిలోని శ్రీచైతన్య స్కూల్ లో పుస్తకాల దందాను నడుపుతున్నారు.అదే పాఠశాల గల్లీలో ఓస్టోర్ లో అమ్ముతున్న పుస్తకాలు.ఆ స్టోర్ ను తనిఖీ చేసిన మోత్కూర్ ఎంఇఓ సత్యనారాయణ. స్కూల్ ప్రిన్సిపాల్ ని ఫోన్లో ఈ స్టోర్ ఎవరిది అని అడగగా ఆస్టోర్ మాదేనంటు సమాధానం. అనంతరం యాజమాన్యం నుండి ఫోన్ రావడంతో అక్కడి నుండి జారుకున్న ఎంఇఓ వివరణ కోసం విలేకర్లు ఫోన్ చేయగా ఏం రాసుకోండంటు సమాధానం.ఆ పుస్తకాల స్టోర్ ను అక్కడి నుంచి తరిలించే ప్రయత్నిస్తున్న స్కూల్ యాజమాన్యం.పిల్లల తల్లిదండ్రులు పుస్తకాలు అడగడంతో లేవు రెండు రోజులు సమయం పడుతుంది అని సమాధానం చెబుతున్న యాజమాన్యం.ప్రైవేటు పాఠశాలలో చదువుకోవడమా !చదువునుకోనడమా! అంటున్న విద్యార్థుల తల్లిదండ్రులు. ప్రభుత్వం అధికారులు ప్రైవేట్ పాఠశాలపైన పూర్తిస్థాయిలో నిఘాను పెట్టి నియంత్రించాలని కోరుతున్న విద్యార్థుల తల్లిదండ్రులు, ప్రజలు.

# బసంతాపురం కాంగ్రెస్ పార్టీ నూతన గ్రామ శాఖ ఎన్నిక



**మీడియా టుడే, జూన్29/ఆలేరు నియోజకవర్గ ప్రతినిధి:** బసంతపురం గ్రామములో ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్పు బీర్ల ఐలయ్య నాయకత్వంలో మండల పార్టీ అధ్యక్షుడు మహేందర్ గౌడ్ ఆధ్వర్యంలో బసంతాపురం సర్పంచ్ మెండు రత్నమాల సత్తిరెడ్డి మరియు బసంతపురం గ్రామ కాంగ్రెస్ ముఖ్య నాయకులు కార్యకర్తలు సమావేశమై ఇట్టి సమావేశంలో బసంతాపురం కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షునిగా మెండు ఉపేందర్ రెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఉపాధ్యక్షుడు గుండ్లపల్లి వినయ్‌మరియు గ్రామ యూత్ కాంగ్రెస్ అధ్యక్షునిగా వడ్లకొండ మహేష్ బాబుని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలుగా మెండు పూలమ్మ భర్త మహేందర్ రెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది .గ్రామ శాఖ వర్కింగ్ ప్రెసిడెంట్ మెండు మధుసూదన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి గందమల్ల బాలకృష్ణ గౌడ్,సెక్రటరీ మెండు సాయి కుమార్ రెడ్డి,సహాయ కార్యదర్శి జంగిటి రవికుమార్, కోశాధికారి మెండు మహేందర్ రెడ్డిలను బసంతాపురం కాంగ్రెస్ నాయకులు మరియు కార్యకర్తలు అందరూ కలిసి ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.ఈ ఎన్నికకు సహకరించిన ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకి మరియు మండల పార్టీ అధ్యక్షుడు మహేందర్ గౌడ్ కి మరియు రాష్ట్ర కిసాన్ సెల్ ప్రధాన కార్యదర్శి బుడిగే పెంటయ్య గౌడ్ కి, మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు రంగా నరేష్ గౌడ్ కి,మార్కెట్ కమిటీ డైరెక్టర్ బాలరాజు గౌడ్ కి, విట్టల్ నాయక్ కి, బసంతాపురం గ్రామ శాఖ తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది.ఈ సందర్భంగా ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి ఎమ్మెల్యే మండల పార్టీ అధ్యక్షులు గ్రామ సర్పంచ్ గ్రామ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు నాపైన నమ్మకంతో నాకు ఇచ్చిన ఈ అధ్యక్ష పదవిని పూర్తి బాధ్యతతో చేపట్టి ఇక ముందు వచ్చే అన్ని ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం మన రాష్ట్రంలో కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం అన్ని విధాల మేము కృషి చేస్తామని తెలియజేస్తున్నామని అన్నారు.

# ఆలేరు మహాత్మా జ్యోతిబా పూలే గురుకుల హాస్టల్‌లో దారుణ పరిస్థితులు

**విద్యార్థుల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న ప్రభుత్వం పిడీఎస్యు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ ఉదయ్**

**మీడియా టుడే, జూన్29/ఆలేరు నియోజకవర్గ ప్రతినిధి:**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణంలోని మహాత్మా జ్యోతిబా పూలే (ఎం.జె.పి.టి.బీ.సి. డబ్ల్యు.ఆర్.) గురుకుల హాస్టల్‌లో నెలకొన్న దారుణ పరిస్థితులను చూసినచో తీవ్ర ఆందోళన కరంగా ఉన్నాయని, పేద, బడుగు, బలహీన వర్గాలకు చెందిన విద్యార్థులు చదువుకునే ఈ హాస్టల్‌లో కనీస మౌలిక వసతులు కూడా లేకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్. ఉదయ్ అన్నారు.ఆలేరు హాస్టల్ ని పరిశీలించి, అక్కడి పరిస్థితులు చూసిన అనంతరం ఉదయ్ మాట్లాడుతూ హాస్టల్ సమస్యల నిలయంగా మారిందని, ముఖ్యంగా మరుగుదొడ్లు పూర్తిగా అపరిశుభ్రంగా మారాయనీ, మరుగుదొడ్లలోకి వెళ్లలేని పరిస్థితి నెలకొందనీ, ఎక్కడ చూసినా మురికి, దుర్వాసన, నిల్వ నీరు కనిపిస్తున్నాయనీ, వాటిని శుభ్రం చేసే సిబ్బంది లేకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారనీ, పరిశుభ్రత లేకపోవడం వల్ల డెంగ్యూ, మలేరియా, వైరల్ జ్వరాలు, చర్మవ్యాధులు, జీర్ణ సంబంధిత వ్యాధులు వచ్చే ప్రమాదం ఉందనీ, ప్రభుత్వం గురుకుల విద్యను దేశంలోనే ఆదర్శంగా తీర్చిదిద్దుతున్నామని గొప్పలు చెప్పుకుంటున్నప్పటికీ, వాస్తవ పరిస్థితులు మాత్రం పూర్తిగా భిన్నంగా ఉన్నాయి. ప్రచారానికి కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్న ప్రభుత్వం విద్యార్థులకు కనీస మరుగుదొడ్ల నిర్వహణకు కూడా నిధులు కేటాయించకపోవడం సిగ్గుచేటు. ప్రతి హాస్టల్‌లో పారిశుద్ధ్య కార్మికులను నియమించి రోజువారీ శుభ్రత నిర్వహించాల్సిన అధికారులు తమ బాధ్యతలను పూర్తిగా విస్మరించారు. జిల్లా అధికారులు, గురుకుల విద్యాసంస్థల అధికారులు క్షేత్రస్థాయిలో తనిఖీలు చేయకపోవడంతో ఇటువంటి దారుణ పరిస్థితులు నెలకొంటున్నాయనీ, ప్రభుత్వం వెంటనే హాస్టల్‌ను పరిశీలించి అన్ని మరుగుదొడ్లను పూర్తిగా శుభ్రం చేయాలనీ, శాశ్వత పారిశుద్ధ్య కార్మికులను నియమించి ప్రతిరోజూ పరిశుభ్రత నిర్వహించాలనీ, హాస్టల్ పరిసరాల్లో బ్లీచింగ్, ఫాగింగ్ చేపట్టి వ్యాధులు వ్యాప్తి చెందకుండా చర్యలు తీసుకోవాలనీ, విద్యార్థులకు పరిశుభ్రమైన తాగునీరు, ఆరోగ్యకరమైన వాతావరణం కల్పించాలనీ, నిర్లక్ష్యం వహించిన సంబంధిత అధికారులపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలనీ, జిల్లా కలెక్టర్, గురుకుల విద్యాసంస్థల అధికారులు హాస్టల్‌ను స్వయంగా సందర్శించి సమస్యలను పరిష్కరించాలనీ, వెంటనే సమస్యలు పరిష్కరించకపోతే విద్యార్థులు, తల్లిదండ్రులతో కలిసి పి.డి.ఎస్.యూ. ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు, ధర్నాలు, ముట్టడి కార్యక్రమాలు చేపడతామని రాష్ట్ర ప్రభుత్వాన్ని మరియు సంబంధిత అధికారులను ఈ సందర్భంగా ఉదయ్ హెచ్చరించారు.



# ప్రియాంకా గాంధీ సంఘటన్ ఆల్ ఇండియా జాతీయ ఉపాధ్యక్షుడిగా దరిపల్లి ప్రవీణ్ కుమార్ నియామకం



**మీడియా టుడే, జూన్29/ఆలేరు నియోజకవర్గ ప్రతినిధి:**
ప్రియాంకా గాంధీ సంఘటన్ ఆల్ ఇండియా (పిజీఎస్ఎఐ)సంస్థ జాతీయ నాయకత్వం, దరిపల్లి ప్రవీణ్ కుమార్ ని జాతీయ ఉపాధ్యక్షుడు(మెయిన్ బాడీ) నేషనల్ వైస్ ప్రెసిడెంట్ గా నియమించిన సందర్భంగా పలువురు రాజకీయ, సామాజిక, విద్యా రంగ ప్రముఖులు హర్షం వ్యక్తం చేశారు.సామాజిక సేవ, విద్యా అభివృద్ధి, వెనుకబడిన వర్గాల సంక్షేమం మరియు ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్న దరిపల్లి ప్రవీణ్ కుమార్ కి ఈ పదవి దక్కడం యాదాద్రి భువనగిరి జిల్లాతో పాటు తెలంగాణ రాష్ట్రానికి గర్వకారణంగా నిలిచింది.ఈ సందర్భంగా దరిపల్లి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ, తనపై విశ్వాసం ఉంచి ఈఅత్యున్నత బాధ్యతను అప్పగించిన ప్రియాంకా గాంధీ సంఘటన్ ఆల్ ఇండియా జాతీయ అధ్యక్షులు మరియు జాతీయ నాయకత్వానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. తనకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ సంస్థ అభివృద్ధి, విస్తరణ కోసం అంకితభావంతో పనిచేస్తానని తెలిపారు."నాపై విశ్వాసం ఉంచి ప్రియాంకా గాంధీ సంఘటన్ ఆల్ ఇండియా (పిజీఎస్ఎఐ) జాతీయ ఉపాధ్యక్షుడు(మెయిన్ బాడీ)గా నియమించిన జాతీయ అధ్యక్షులు కమల్జీత్ సింగ్ కి, జాతీయ నాయకత్వానికి, యువజన విభాగ జాతీయ అధ్యక్షులు ఎస్.ఎం. అరుణ్ కుమార్ కి నా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను."అలాగే దేశవ్యాప్తంగా యువత, మహిళలు, రైతులు, కార్మికులు, వెనుకబడిన వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేస్తూ, సామాజిక న్యాయం, ప్రజాస్వామ్య విలువలు, సమానత్వం మరియు సేవా భావనను మరింత బలోపేతం చేసేందుకు తన వంతు పాత్ర పోషిస్తానని పేర్కొన్నారు. "సంస్థ బలోపేతం -- యువత సాధికారత -- సామాజిక న్యాయం -- ప్రజా సంక్షేమం" నా యొక్క ధ్యేయం అని అన్నారు.కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకత్వం ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు సంస్థను గ్రామ స్థాయి నుండి జాతీయ స్థాయి వరకు మరింత విస్తరించేందుకు ప్రత్యేక కార్యాచరణతో ముందుకు సాగుతానని తెలిపారు.ఈ నియామకంపై రాజకీయ నాయకులు, ప్రజాప్రతినిధులు, సామాజిక కార్యకర్తలు, విద్యావేత్తలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు శ్రేయోభిలాషులు దరిపల్లి ప్రవీణ్ కుమార్ కి శుభాకాంక్షలు తెలియజేశారు.మీ అందరి సహకారం, ఆశీస్సులతో సంస్థ అభివృద్ధికి నా వంతు సేవలను అందిస్తానని ఈ సందర్భంగా హామీ ఇస్తున్నాను అని దరిపల్లి ప్రవీణ్ కుమార్ అన్నారు.

# ఎస్ఐఆర్ ప్రక్రియలో ఒక్క అర్హ ఓటరూ మిగలొద్దు

**జిల్లా కలెక్టర్ అంకిత్- ములకలపల్లిలో ఓటరు జాబితా సవరణ**


**- ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ.**



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో వాసు,జూన్ 29(మీడియా టుడే):**
జిల్లా కలెక్టర్ అంకిత్ సోమవారం ములకలపల్లి మండలంలో పర్యటించి ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమంతో పాటు ములకలపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు.మొదట ఎస్ఐఆర్ కార్యక్రమంలో భాగంగా బూత్ లెవల్ అధికారులు (బీఎల్‌వోలు) ఇంటింటికి వెళ్లి ఫారాలు పంపిణీ చేస్తున్న తీరును క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ప్రతి ఇంటిని తప్పనిసరిగా సందర్శించి అర్హులైన ప్రతి ఓటరికి ఫారాలు అందేలా చూడాలని, ఓటర్ల సందేహాలను నివృత్తి చేస్తూ అవగాహన కల్పించాలని బీఎల్‌వోలకు ఆదేశించారు. దరఖాస్తుల స్వీకరణ, పరిశీలన ప్రక్రియను సమీక్షించిన కలెక్టర్, ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం పూర్తి పారదర్శకతతో ఓటరు జాబితా సవరణ చేపట్టాలని సూచించారు. ఏ ఒక్క అర్హ ఓటరు కూడా జాబితా నుంచి మిగలకుండా చర్యలు తీసుకోవాలని, ప్రజలు కూడా గడువులోగా తమ వివరాలను పరిశీలించి అవసరమైన ఫారాలు సమర్పించాలని విజ్ఞప్తి చేశారు.అనంతరం ములకలపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్ ఇన్‌పేషెంట్, ఔట్‌పేషెంట్ వార్డులు, ప్రసూతి గది, ల్యాబ్, ఫార్మసీ, ఔషధ నిల్వ కేంద్రం, ఆసుపత్రి పరిశుభ్రతను తనిఖీ చేశారు. రోగుల సంఖ్య, మందుల లభ్యత, పరీక్షల నిర్వహణ, సిబ్బంది హాజరును పరిశీలించి అవసరమైన మందులు, పరీక్షా సామగ్రి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. వర్షాకాలంలో డెంగ్యూ, మలేరియా, వైరల్ జ్వరాల నివారణకు వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, ప్రజల్లో పరిశుభ్రత, సీజనల్ వ్యాధుల నివారణపై విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు. ఆసుపత్రిలో నాణ్యమైన వైద్య సేవలు అందించడంలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావులేకుండా బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని వైద్య సిబ్బందిని ఆదేశించారు.

# మాదకద్రవ్యాల రహిత జిల్లాగా భూపాలపల్లిని మార్చడమే అందరూ లక్ష్యంగా తీసుకోవాలి

**జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**



**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి మీడియా టుడే జూన్ 29**
భూపాలపల్లిగా మార్చడమే అందరి లక్ష్యం కావాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ శర్మపిలుపునిచ్చారు. సోమవారం మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో పట్టణంలో డా. బి.ఆర్. అంబేద్కర్ క్రీడా ప్రాంగణం నుండి డా. బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం వరకు నషా ముక్త్ భారత్ ర్యాలీ నిర్వహించారు.ఈ ర్యాలీలో స్థానిక శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణరావుతో కలిసి జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు.?ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ నేటి యువత డ్రగ్స్ వంటి వ్యసనాలకు అలవాటైతే వారి ఉజ్వలమైన జీవితాలు పూర్తిగా నాశనమవుతాయని ఆవేదన వ్యక్తం చేశారు.యువత చెడు మార్గాల వైపు వెళ్లకుండా, శారీరక, మానసిక ఉల్లాసం కోసం క్రీడల్లో విరివిగా పాల్గొనాలని ఆయన సూచించారు. రాష్ట్రంలో డ్రగ్స్ నియంత్రణకు ప్రభుత్వం అత్యంత పటిష్టమైన చర్యలు తీసుకుంటోందని తెలిపారు. జిల్లాలో మాదకద్రవ్యాల నిర్మూలన కోసం పోలీస్,ఎక్సైజ్ శాఖలు సమన్వయంతో పకడ్బందీగా పర్యవేక్షణ చేస్తున్నారని తెలిపారు. లిశాసన సభ్యులుగండ్ర సత్యనారాయణ రావు" మాట్లాడుతూ యువత చెడు మార్గంలో నడిచి తల్లిదండ్రులు పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయొద్దని సూచించారు. జిల్లాలో ఎక్కడైనా డ్రగ్స్ విక్రయాలు జరుగుతున్నట్లైతే పోలీసు, ఎక్సైజ్ శాఖలకు సమాచారం ఇవ్వాలని,అట్టి సమాచారం ఇచ్చిన వ్యక్తుల వివరాలుగోప్యతపాటించనున్నట్లు తెలిపారు. ప్రభుత్వం ఉక్కుపాదంతో అణిచివేసేందుకు డ్రగ్స్ నియంత్రణకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. గంజాయి, గుట్కా, డ్రగ్స్ నిషేధంపై ప్రజలకు విస్తృతంగా అవగహన కల్పించాలని సూచించారు. ఇతర రాష్ట్రాల నుండి మన జిల్లాలోకి మాదక ద్రవ్యాలు రవాణా జరుగకుండా లాటిష్ఠ నియంత్రణ చేయాలని సూచించారు. మత్తు పదార్థాలు విక్రయించే ద్రోహులను తరిమి కొట్టాలని అన్నారు. వ్యాపారులు డ్రగ్స్ వంటి మహమ్మారులను విక్రయిస్తే కఠిన చర్యలతో పాటు పోలీస్ కేసులు నమోదు చేయాలని ఆయన స్పష్టం చేశారు.అనంతరం ఐడిఓసి కార్యాలయంలో ఏర్పాటు చేసిన మాదక ద్రవ్యాల నియంత్రణపై సంతకం చేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, మహిళా సంక్షేమ శాఖ అధికారి మల్లీశ్వరి, ఎక్సైజ్ ఈ ఎస్ కిరణ్, మున్సిపల్ చైర్మన్ బుర్ర కొమురయ్య గౌడ్, మహాదేవపూర్ సీడీపీఓ ఆర్ రాధిక,ఎక్సైజ్ టాస్క్ ఫోర్స్ సిఐ రాజ సమ్మయ్య, ఎస్సై రబ్బాని,కౌన్సిలర్లు, వివిధ శాఖల అధికారులు, విద్యార్థులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## పిడుగుపాటుతో మృతి చెందిన మైసయ్య కుటుంబానికి ఆర్థిక సాయం

**మెదక్ జిల్లా మీడియా టుడే జూన్ 29**



మెదక్ జిల్లా వెల్దుర్తి మండల కేంద్రానికి చెందిన మైసయ్య ఇటీవల పిడుగుపాటుకు గురై మృతి చెందగా, ఆయన కుటుంబాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకులు పరామర్శించారు. టీపీసీసీరాష్ట్ర ప్రధాన కార్యదర్శి నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి ఆవుల రాజిరెడ్డి సహకారంతో రూ.20 వేల ఆర్థిక సహాయాన్ని మైసయ్య కుటుంబానికి అందజేశారు.ఈ సందర్భంగా మాజీ వైస్ ఎంపీపీ సుధాకర్ గౌడ్ మాట్లాడుతూ, నిరుపేద కుటుంబాలకు తాము ఎల్లప్పుడూ అండగా ఉంటామని భరోసా కల్పించారు. పిడుగుపాటుకు గురై మృతి చెందిన మైసయ్య కుటుంబాన్ని ప్రభుత్వం తరఫున ఆదుకునేలా కృషి చేస్తామని, ప్రభుత్వం నుంచి అందాల్సిన ఆర్థిక సహాయం, ఇతర సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.అదేవిధంగా, మాజీ జెడ్పీటీసీ ఆముద ఆంజనేయులు తన వంతు సహాయంగా కింటల్ బియ్యాన్ని అందజేస్తున్నట్లు ప్రకటించారు.ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి మహేష్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ సుధాకర్ గౌడ్, రాష్ట్ర ఫిషర్‌మన్ కార్యదర్శి తలారి మల్లేష్, మాజీ జెడ్పీటీసీ ఆముద ఆంజనేయులు, సొసైటీ డైరెక్టర్ కృష్ణ గౌడ్, సీనియర్ నాయకులు శేఖర్ గౌడ్, యాదగిరి, అరికెలసత్యనారాయణ,జీతయ్యగారికృష్ణ ,తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## బీజేపీ బూత్ అధ్యక్షుల సభకు తరలివెళ్లిన బీజేపీ బూత్ అధ్యక్షులు

**మీడియా టుడే న్యూస్,చెన్నరావు పేట,జూన్ 29**




బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్ ఆధ్వర్యంలో వరంగల్‌లో నిర్వహించనున్న బూత్ అధ్యక్షుల సమావేశానికి చెన్నరావుపేట మండలం నుండి బూత్ అధ్యక్షులు, ముఖ్య నాయకులు భారీ సంఖ్యలో తరలివెళ్లారు.బీజేపీ మండల అధ్యక్షుడు దామెరుప్పుల శేఖర్ నేతృత్వంలో ఈ బూత్ అధ్యక్షుల బృందం వరంగల్‌కు బయలుదేరింది.ఈ సందర్భంగా దామెరుప్పుల శేఖర్ మాట్లాడుతూ..పార్టీ జాతీయ అధ్యక్షులుగా బాధ్యతలు చేపట్టిన తర్వాత తొలిసారిగా వరంగల్ విచ్చేస్తున్న నితిన్ నబిన్ సభను విజయవంతం చేయడానికి ప్రతి బూత్ నుండి కార్యకర్తలు,అధ్యక్షులు ఎంతో ఉత్సాహంతో కదిలారని తెలిపారు.రాబోయే రోజుల్లో పార్టీ బలోపేతానికి, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ జెండా ఎగురవేయడమే లక్ష్యంగా ఈ సమావేశం దిశా నిర్దేశం చేయనుందని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మండల పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన బీజేపీ బూత్ అధ్యక్షులు, పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పల్స్ పోలియో సర్వేను తనిఖీ చేసిన డిప్యూటీ డీఎంహెచ్ఓ

**మెదక్ జిల్లా మీడియా టుడే జూన్ 29**



కౌడిపల్లి మండల వ్యాప్తంగా నిర్వహిస్తున్న రెండో రోజు పల్స్ పోలియో కార్యక్రమాన్ని డిప్యూటీ డీఎంహెచ్ సృజన, జేడీ అరుణ్ తనిఖీ చేశారు. కౌడిపల్లి, చిలిపిచెడ్ మండలాల వ్యాప్తంగా ఇప్పటివరకు ఐదేళ్ల లోపు చిన్నారులు 5,214 మందికి (98 శాతం) పోలియో చుక్కలు అందించినట్లు తెలిపారు. మిగిలిన వారికి కూడా వంద శాతం పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ శ్రీకాంత్, డాక్టర్ ఫర్నజ్ పాల్గొన్నారు

## 30వ తేదీ సాయంత్రం 4 గంటలకు శిల్పకళా వేదికలో రైతు భరోసా పంపిణీ కార్యక్రమం - సీఎం రేవంత్ రెడ్డి

**బాపట్ల కృష్ణమోహన్, మీడియా టుడే, జూన్ 29:**



తెలంగాణ రైతులకు పెట్టుబడి సాయంగా అందించే రైతు భరోసా పంపిణీ సదస్సు హైదరాబాద్ శిల్పకళా వేదికలో జరగనుంది. తొలుత మధిర అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో రైతు ఆశీర్వాద సభ నిర్వహించాలని ప్రభుత్వం భావించినప్పటికీ వర్షాల కారణంగా ఆ కార్యక్రమాన్ని రద్దు చేశారు.ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి సూచనల మేరకు శిల్పకళా వేదికలో రైతు భరోసా పంపిణీ కార్యక్రమం నిర్వహించనున్నారు. అందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు.30వ తేదీ సాయంత్రం 4 గంటలకు ఈ సదస్సు ప్రారంభమవుతుంది. ఇందులో రాష్ట్రవ్యాప్తంగా రైతులు, రైతు వేదికల నుంచి సమావేశంలో పాల్గొంటారు.

## ప్రజావాణి దరఖాస్తులను వెంట వెంటనే పరిష్కరించాలి



**జూన్ 29, 2026-నిర్మల్ జిల్లా మీడియా టుడే రిపోర్టర్ విలాస్**

ప్రజావాణి దరఖాస్తులను వెంటవెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను ఆయన స్వయంగా స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఆయా శాఖల అధికారులు ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి, తక్షణమే స్పందించాలని అధికారులకు సూచించారు. మండలాల వారీగా పెండింగ్లో ఉన్న ప్రజావాణి దరఖాస్తులకు సంబంధించి సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. ప్రజల సమస్యలను సంబంధిత శాఖలు సమన్వయంతో పరిష్కరించేలా పనిచేయాలని సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా, ప్రజలు విద్య, వైద్యం, ఇందిరమ్మ ఇండ్లు, పింఛన్లు, భూ సమస్యలకు సంబంధించి దరఖాస్తులను కలెక్టర్ కు సమర్పించారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో అదనపు (రెవెన్యూ) కిషోర్ కుమార్, డిఆర్ఓ రాథోడ్ రమేష్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతిలో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు లక్ష రూపాయల ఆర్థిక సహాయం అందించిన వాసంతి దేవి చారిటబుల్ ట్రస్ట్




**ఇల్లంతకుంట మండల రిపోర్టర్: మీడియా టుడే, జూన్ 29:**

వాసంతి చారిటబుల్ ట్రస్ట్ ఎస్ వెంకట రామారావు రావు ఎడ్యుకేషనల్ స్కాలర్షిప్ వారి ద్వారా సోమవారం రోజు ఇల్లంతకుంట మండలములోని దాచారం ఉన్నత పాఠశాలలో పాఠశాల ప్రధానోపాధ్యా యులు రాణి అధ్యక్షతన గత సంవత్సరం 2025--26 పదవ,తరగతి లో ఉత్తమ మార్కులతో ఉత్తీర్ణులైన ముగ్గురికి విద్యార్థులకు ఒక లక్ష రూపాయలు(100000) ఆర్థిక సహాయం చేసారు.ప్రథమ స్థానం పొందిన విద్యార్థికి 50.000 వేల రూపాయల బహుమతి .రెండవ స్థానం 30.000 రూపాయలు. మూడవ స్థానం పొందిన విద్యార్థికి 20.000 రూపాయలను అందించిన వాసంతి చారిటబుల్ ట్రస్ట్ ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ కుడుముల రేణుక నాగరాజు మాట్లాడుతూ వారి అమ్మ గారి జన్మదినం సందర్భంగా వాసంతి దేవి చారిటబుల్ ట్రస్ట్ వెంకట రామారావు ఎడ్యుకేషనల్ స్కాలర్షిప్ ద్వారా స్వంత గ్రామానికి ఏదో చెయ్యాలనే సదుద్దేశం తో పాఠశాలకు గత అయిదు సంవత్సరాలుగా విద్యార్థులకు ఆర్థిక సహాయం అందివ్వడం చాలా సంతోషంగా ఉందని అన్నారు మీలాంటి వారు గ్రామానికి ఏదో చెయ్యాలనే సదుద్దేశం చాలా మంచి ఆలోచనని అన్నారు వాసంతి దేవి చారిటబుల్ ట్రస్టుకు గ్రామం తరపున సర్పంచ్ కృతజ్ఞతలు తెలిపారు ప్రధానోపాధ్యాయులు రాణి మాట్లాడుతూ మీరు ఇచ్చినటువంటి ఆర్థిక సహాయం వలన పాఠశాల విద్యార్థుల సంఖ్య పెరిగిందని అన్నారువాసంతి చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు భరత రావు ,శరత్ రావు మాట్లాడుతూ మా తాతయ్య వెంకట రామారావు ఉపాధ్యాయులు గా ఎంతోమంది విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దారని కొనియాడారు మరియు మా తల్లి గారైన వాసంతి దేవి స్వంత గ్రామానికి ఏదో చెయ్యాలనే సదుద్దేశం తో మేము ఇద్దరం కలసి గత అయిదు సంవ్సరాల నుంచి ఎడ్యుకేషన్ స్కాలర్షిప్ ఇవ్వడం జరుగుతుంది అని ఈ సంవత్సరం పాస్ అయి మొదటి స్థానంలో వచ్చిన బర్ల హర్షితకు 50.వేల రూపాయలు అలాగే ద్వితీయ స్థానంలో గజ్జల జస్వంత్ కు 30.వేల రూపాయలు.తృతీయ స్థానం వచ్చిన మారవేణి అక్షితకు 20 వేల రూపాయలు ముగ్గురికి గాను ఒక లక్ష రూపాయలు. అమ్మ వాసంతి దేవి జయంతి నీ పురస్కరించుకుని కుమారులైన మేము,మా కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో ఇవ్వడం జరిగింది అని అన్నారు.విద్యార్థులు ఇట్టి నగదును విద్యకు ఉపయోగించుకుని బాగా చదువుకుని ఉన్నత స్థాయిలో ఎదిగి మన గ్రామానికి ఏదో చెయ్యాలనే సదుద్దేశం ఉంచుకుని మీరు కొంత మంది కి సహాయం అందించాలని అన్నారు వచ్చే సంవత్సరానికి కూడా ఇంతకు మించి బహుమతులు ఇవ్వడం జరుగుతుందని మీరు బాగా చదువుకోని రాష్ట్రంలో మంచి స్థాయిలో మీరు రావాలని అన్నారు ఈకార్యక్రమంలో పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ ముత్యాలు,ఉప సర్పంచ్ అనిత, వార్డు సభ్యులు ,వారి బంధువు కమలాకర్ రావు మరియు ఉపాధ్యాయులు తూముకుంట నరేందర్ రెడ్డి. దావీదు, శ్రీను, ఆనంద్, శ్రీనివాస్ ,సంజీవ్, సురేష్ శ్రావణ్. ఉస్మానియా విద్యార్థి నాయకుడు చంద్రశేఖర్ గ్రామస్తులు విద్యార్థిని విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## మైనర్ బాలికపై లైంగిక దాడి, అపహరణ కేసులో నిందితుడికి 20 సంవత్సరాల జైలు శిక్ష

### ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు, ఐపీఎస్

**మెదక్ జిల్లా మీడియా టుడే జూన్ 29**

మనోహరాబాద్ పోలీస్ స్టేషన్‌లో నమోదైన పోక్సో కేసులో నిందితుడు రాజ్ కిషోర్ (25), ఉత్తరప్రదేశ్ రాష్ట్రానికి చెందిన వ్యక్తికి పోక్సో ప్రత్యేక న్యాయస్థానం 20 సంవత్సరాల కఠిన కారాగార శిక్షతో పాటు రూ.1,000 జరిమానా విధించినట్లు మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు, ఐపీఎస్ తెలిపారు.ఎస్పీ మాట్లాడుతూ.. మనోహరాబాద్ మండల పరిధిలో అద్దెకు ఉంటూ కూలి పనులు చేస్తున్న నిందితుడు ఇంటి యజమాని 15 సంవత్సరాల కుమార్తెతో పరిచయం పెంచుకుని, ప్రేమ పేరుతో ఆమెను నమ్మించి, అనంతరం బలవంతంగా లైంగిక దాడికి పాల్పడ్డాడన్నారు. అనంతరం బాలికను ఇతర రాష్ట్రాలకు తీసుకెళ్లగా, తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు మనోహరాబాద్ పోలీస్ స్టేషన్‌లో మిస్సింగ్ కేసు నమోదు చేసి, వేగవంతమైన దర్యాప్తు చేపట్టి బాలికను సురక్షితంగా రక్షించడంతో పాటు, మనోహరాబాద్ ఎస్ఐ కరుణాకర్ రెడ్డి నిందితుడిపై పోక్సో చట్టం కింద 2023 ఆగష్టు లో కేసు నమోదు చేసినట్లు తెలిపారు.ఈ కేసులో అప్పటి దర్యాప్తు అధికారి తూప్రాన్ డీఎస్పీ యాదగిరి రెడ్డి సమగ్ర దర్యాప్తు నిర్వహించి, పూర్తి సాక్ష్యాధారాలను సేకరించి పటిష్టమైన ఛార్జిషీట్‌ను న్యాయస్థానంలో దాఖలు చేశారని ఎస్పీ తెలిపారు. విచారణ సందర్భంగా పోక్సో ప్రత్యేక పబ్లిక్ ప్రాసిక్యూటర్ బాలయ్య బలమైన వాదనలు వినిపించగా, మనోహరాబాద్ ఎస్ఐ సుభాష్ గౌడ్, లైజనింగ్ ఆఫీసర్ ఎస్ఐ విఠల్, కానిస్టేబుల్ కృష్ణ, సీడీఓ మహిపాల్ రెడ్డి భరోసా లీగల్ అడ్వజర్ శ్వేతా సమన్వయంతో కేసు విచారణలో సహకారం అందించారని పేర్కొన్నారు.సమర్పించిన సాక్ష్యాధారాలు, సాక్షుల వాంగ్మూలాలు మరియు ఇతర ఆధారాలను పరిశీలించిన గౌరవ పోక్సో ప్రత్యేక న్యాయస్థానం న్యాయమూర్తి శ్రీమతి ఆర్.యం. సుభావాలి నిందితుడిని దోషిగా నిర్ధారించి 20 సంవత్సరాల కఠిన కారాగార శిక్షతో పాటు రూ.1,000 జరిమానా విధిస్తూ తీర్పు వెలువరించినట్లు ఎస్పీ తెలిపారు. నిందితుడికి శిక్ష పడడంలో కృషి చేసిన అధికారులను, సిబ్బందిని జిల్లా ఎస్పీ అభినందించారు.మైనర్ బాలికలపై లైంగిక నేరాలకు పాల్పడే వారిని చట్టం ఎంతటికీ ఉపేక్షించదని, ఇలాంటి కేసుల్లో శాస్త్రీయ దర్యాప్తు, పటిష్టమైన సాక్ష్యాధారాలతో నిందితులకు కఠిన శిక్షలు పడేలా మెదక్ జిల్లా పోలీసులు నిరంతరం కృషి చేస్తున్నారని ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు తెలిపారు. అలాగే పిల్లల భద్రత విషయంలో తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలని, పిల్లలతో నిరంతరం సంభాషిస్తూ వారి కదలికలపై తగిన పర్యవేక్షణ ఉంచాలని, ఏవైనా అనుమానాస్పద సంఘటనలు గమనించిన వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు లేదా డయల్-100/112కు సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు.




## భారీ వర్షాలు, వరదల వల్ల ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలి

### జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా.



**జూన్ 29, 2026-నిర్మల్ మీడియా టుడే రిపోర్టర్ విలాస్**

భారీ వర్షాలు, వరదలు సంభవించినపుడు ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా తగు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. భారీ వర్షాలు, వరదల సమయంలో తీసుకోవాల్సిన చర్యలపై కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో సోమవారం సాయంత్రం సంబంధిత అధికారులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వర్షాకాలంలో సంభవించే భారీ వర్షాలు, ఆకస్మిక వరదల నుంచి ముందస్తు జాగ్రత్తల ద్వారా రక్షణ పొందగలుగుతామని అన్నారు. వర్షాకాలం ఎన్డీఆర్ఎఫ్, రెవెన్యూ, పోలీస్, అగ్నిమాపక, పంచాయతీరాజ్, మున్సిపాలిటీ, వైద్యారోగ్య, ఆర్ అండ్ బి శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండడం ద్వారా ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ఉంటుందన్నారు. భారీ వర్షాల సమయంలో సమాచార మార్పిడి అత్యంత కీలకమని వివరించారు. ప్రాజెక్టుల పరివాహక ప్రాంతాలు, చెరువుల కింద ఉన్న ప్రజలకు, లోతట్టు ప్రాంతాల ప్రజలందరికీ వాతావరణ వివరాలు, నీటి మట్టపు వివరాలు ఎప్పటికప్పుడు తెలియజేయాలన్నారు. స్థానిక ప్రజా ప్రతినిధులను సమన్వయం చేసుకోవాలని సూచించారు. కుంగిన రోడ్లు, గుంతలు, ప్రమాదకర ప్రవాహాలు ఉండే ప్రాంతాల్లో హెచ్చరికల బోర్డులు ఏర్పాటు చేసి, ఆవైపు ప్రజలెవరూ వెళ్లకుండా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రాజెక్టు వద్ద పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలన్నారు. ప్రాజెక్టుల గేట్లు ఎత్తేముందు పరిసర ప్రాంతాల ప్రజలకు ముందుగా సమాచారం చేరవేయాలన్నారు. గర్భిణులు, తీవ్ర అనారోగ్య సమస్యలు ఉన్నవారికి తగిన చికిత్సలకొరకు సంబంధిత ఆసుపత్రుల్లోకి తరలించాలన్నారు. వరద ముంపు ప్రమాదం పొంచి ఉండే ప్రాంతాల ప్రజలను వరదలు వచ్చే అవకాశం ఉన్న సమయానికి ముందుగానే సురక్షిత ప్రాంతాలకు తరలించాలని చెప్పారు. రోడ్లు కోతకు గురైతే, విద్యుత్ అంతరాయం కలిగితే ఆ సౌకర్యాల పునరుద్ధరణకు ఆయా శాఖల అధికారులు సిద్ధంగా ఉండాలన్నారు. ముందస్తు రక్షణపై ఎన్డీఆర్ఎఫ్ బృందం విస్తృత కార్యక్రమాలు చేపట్టాలని తెలిపారు. ఈ సమావేశంలో భాగంగా జిల్లా ఎస్పీ జానకి షర్మిల మాట్లాడుతూ, భారీ వర్షాలు, వరద సమయంలో ప్రాజెక్టులు, ప్రమాదకర చెరువుల ప్రాంతాల్లో బారికేడ్లు ఏర్పాటు చేసి, పోలీసు సిబ్బంది బందోబస్తు ద్వారా రక్షణ చర్యలు తీసుకుంటామన్నారు. లోతట్టు ప్రాంతాలకు ప్రజలెవరూ వెళ్లకుండా ఉండేలా పోలీసు శాఖ తరుపున కృషి చేస్తామని వివరించారు. భారీ వర్షాలు, ఆకస్మిక వరదలు సంభవిస్తే రెవెన్యూ, తదితర శాఖల అధికారులతో సమన్వయం చేసుకుంటామని తెలిపారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, డిఆర్ఓ రాథోడ్ రమేష్, ఆర్డీఓ దేవీదాస్, డిఎస్పీ శ్రీనివాస్, ఎన్డీఆర్ఎఫ్ అధికారులు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## హత్యాయత్నం కేసులో ఐదేళ్ల జైలు శిక్ష

**2011 నాటి కేసులో ఐదుగురు నిందితులు దోషులుగా నిర్ధారణ**

**ఒక్కొక్కరికి రూ.10 వేల జరిమానా విధించిన కోర్టు**

**ఉప్పల్ పోలీసుల దర్యాప్తు ఆధారంగా తీర్పు వెలువరించిన న్యాయస్థానం**



**ఉప్పల్, మే (మీడియా టుడే ప్రతినిధి):**

2011లో ఉప్పల్ పోలీస్ స్టేషన్‌లో నమోదైన హత్యాయత్నం కేసులో ఐదుగురు నిందితులకు ఐదేళ్ల కఠిన కారాగార శిక్ష విధిస్తూ కుషాయిగూడలోని రెండో అదనపు సెషన్స్ కోర్టు తీర్పు వెలువరించింది.ఉప్పల్ పోలీస్ స్టేషన్ క్రైమ్ నెం.297/2011లో హత్యాయత్నం, కుట్ర తదితర సెక్షన్ల కింద నమోదైన కేసులో బుడిద కృష్ణ గౌడ్, బాత్కా కృష్ణ యాదవ్, చెట్టి రాము అలియాస్ సూపర్‌వైజర్ రాము, బైరు సహదేవ్, కొత్త రాములను కోర్టు దోషులుగా నిర్ధారించింది.ప్రతి నిందితుడికి ఐదేళ్ల కఠిన కారాగార శిక్షతో పాటు రూ.10 వేల చొప్పున జరిమానా విధించింది. మొత్తం రూ.50 వేల జరిమానా విధిస్తూ ఆదేశాలు జారీ చేసింది.ఈ కేసును అప్పటి సీఐపీ ఆర్. సత్యనారాయణ రాజు (ప్రస్తుతం అదనపు డీసీపీ), అప్పటి ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ పి. లక్ష్మీకాంత రెడ్డి (ప్రస్తుతం ఏసీపీ) దర్యాప్తు చేశారు. కోర్టు విధులను ఆర్. కిరణ్ నిర్వహించగా, అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ సుశీల మయూరి వాదనలు వినిపించారు.

## ప్రజావాణి సమస్యలు సత్వరమే పరిష్కరించాలి



**ఇబ్రహీంపట్నం,జూన్29(మీడియా టుడే)**

జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి (108) ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదు దారుల నుండి సమస్యలను జిల్లా అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) కిరణ్మయి, అదనపు కలెక్టర్ చంద్రారెడ్డి తో కలిసి అర్జీలు స్వీకరించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ కిరణ్మయి మాట్లాడుతూ ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు అందించే వినతులను సంబంధిత శాఖల జిల్లా అధికారులు తక్షణమే పరిష్కరించాలని ఆదేశించారు. అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు .రెవెన్యూ శాఖ--20, ఇతర శాఖలు --88, మొత్తం దరఖస్తులు అందాయి.ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి అనంత రెడ్డి వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ సూపరింటెండెంట్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

# గీతాంజలి పాఠశాలలో అక్రమ పాఠ్యపుస్తకాలు, యూనిఫాం విక్రయాలు వెంటనే నిలిపివేయాలి

**జిల్లా విద్యాశాఖ అధికారులు స్పందించి అక్రమ ఫీజుల దోపిడీకి అడ్డుకట్ట వేయాలి**

**ఫిర్యాదు నేపథ్యంలో స్టోర్‌రూమ్‌కు తాళం వేసిన ఎంఈఓ**




**కొత్తగూడెం : జూన్ 29**
**వినోద్ మీడియా టుడే**

పట్టణంలోని గీతాంజలి పాఠశాల యాజమాన్యం విద్యార్థుల తల్లిదండ్రులపై అదనపు ఆర్థిక భారం మోపుతూ పాఠ్యపుస్తకాలు, యూనిఫాం, షూస్, టై, బెల్ట్ తదితర వస్తువులను పాఠశాల ద్వారానే కొనుగోలు చేయాలని ఒత్తిడి చేయడాన్ని నిరసిస్తూ ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పిడిఎస్‌యూ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సోమవారం నిరసన కార్యక్రమం నిర్వహించింది.ఈ సందర్భంగా పిడిఎస్‌యూ రాష్ట్ర అధ్యక్షుడు కాంపాటి పృథ్వీ, జిల్లా అధ్యక్షుడు బి. వీరభద్రం, జిల్లా కార్యదర్శి మునిగల శివ ప్రశాంత్ మాట్లాడుతూ విద్యను వ్యాపారంగా మార్చి తల్లిదండ్రులను దోపిడీ చేయడం అత్యంత దుర్మార్గమని మండిపడ్డారు.గీతాంజలి పాఠశాలలో ఏడో తరగతి విద్యార్థి నుంచి రూ.95 వేల ఫీజు, పాఠ్యపుస్తకాల పేరుతో మరో రూ.15 వేల వరకు వసూలు చేయడం ఏ నిబంధనల ప్రకారమని ప్రశ్నించారు. కేంబ్రిడ్జ్ కరిక్యులం పేరుతో పేద, మధ్యతరగతి కుటుంబాలను ఆర్థికంగా దోచుకోవడం సిగ్గుచేటని విమర్శించారు. ప్రభుత్వం జారీ చేసిన జి.ఓ. నెం.91 ప్రకారం ఏ పాఠశాల కూడా విద్యార్థులను ఒకే దుకాణం నుంచి పుస్తకాలు, యూనిఫాంలు, షూస్, టై, బెల్ట్ కొనుగోలు చేయాలని బలవంతం చేయకూడదని స్పష్టమైన ఆదేశాలు ఉన్నప్పటికీ, అనేక ప్రైవేట్ పాఠశాలలు నిబంధనలను ఉల్లంఘిస్తూ అక్రమ విక్రయాలు కొనసాగిస్తున్నాయని ఆరోపించారు. ప్రస్తుతం ప్రైవేట్ విద్యాసంస్థలు అధిక ఫీజులతో పాటు పాఠ్యపుస్తకాలు, యూనిఫాంల పేరుతో వేలాది రూపాయల అదనపు భారం తల్లిదండ్రులపై మోపుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యను హక్కుగా భావించి ప్రభుత్వం ఇటువంటి అక్రమాలకు పాల్పడుతున్న విద్యాసంస్థలపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.పిడిఎస్‌యూ ప్రధాన డిమాండ్లుగీతాంజలి పాఠశాలలో అక్రమ పాఠ్యపుస్తకాలు, యూనిఫాం, షూస్, టై, బెల్ట్ అమ్మకాలను వెంటనే నిలిపివేయాలి.జి.ఓ. నెం.91ను కచ్చితంగా అమలు చేయాలి.ప్రైవేట్ పాఠశాలల అక్రమ ఫీజులు, బలవంతపు విక్రయాలపై జిల్లా విద్యాశాఖ అధికారులు ప్రత్యేక తనిఖీలు చేపట్టాలి.తల్లిదండ్రులను బలవంతపు కొనుగోళ్లకు గురిచేసే యాజమాన్యాలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి.విద్యాహక్కు చట్టం (=ఖఉ)ను పకడ్బందీగా అమలు చేయాలి.ప్రభుత్వం వెంటనే స్పందించి చర్యలు తీసుకోకపోతే జిల్లావ్యాప్తంగా పిడిఎస్‌యూ ఆధ్వర్యంలో ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని నాయకులు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యుడు రామ్ చరణ్ పాల్గొన్నారు.

# మూసి పునరుజ్జీవ ప్రాజెక్ట్ తెలంగాణ భవిష్యత్తుకు బలమైన పునాది

**అభివృద్ధి--మానవీయత రెండింటినీ సమన్వయం చేస్తూ ముందుకు సాగుతాం - మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి**

**బాపట్ల కృష్ణమోహన్, మీడియా టుడే, జూన్ 29:**

ఈ రోజు డా. బి.ఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో తెలంగాణ భవిష్యత్తు అభివృద్ధికి, హైదరాబాద్ నగర రూపురేఖలను మార్చే చారిత్రాత్మక మూసి పునరుజ్జీవ ప్రాజెక్ట్ కు అవసరమైన భూ సేకరణ, పునరావాసం తదితర అంశాలపై రెవెన్యూ కార్యదర్శి డి.ఎస్. లోకేశ్ కుమార్, స్టాంప్స్ & రిజిస్ట్రేషన్ ఐజీ రాజీవ్ గాంధీ హనుమంతు, మూసి రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్ ప్రాజెక్ట్ ఎండీ ఈ.వి. నర్సింహారెడ్డి, హెచ్ఎండీఏ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్, హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాల కలెక్టర్లు మరియు సంబంధిత అధికారులతో సమీక్షించడం జరిగింది.హైదరాబాద్‌ను ప్రపంచ స్థాయి నగరంగా తీర్చిదిద్దే లక్ష్యంతో మూసి నదిని పునరుజ్జీవింపజేసి, దాన్ని పర్యాటకం, ఉపాధి, ఆర్థికాభివృద్ధికి కేంద్రంగా మార్చాలన్నది గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి దూరదృష్టి. ఈ ప్రాజెక్ట్ కేవలం ఒక నదీ అభివృద్ధి కార్యక్రమం మాత్రమే కాకుండా, భవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన, సురక్షితమైన, పర్యావరణహితమైన జీవన వాతావరణాన్ని అందించడమే ప్రభుత్వ సంకల్పం.మూసి నది కాలుష్యంతో ఎన్నో దశాబ్దాలుగా ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు, వరదల సమయంలో పరివాహక ప్రాంతాల ప్రజలు ఎదుర్కొంటున్న కష్టాలను దృష్టిలో ఉంచుకొని ఈ ప్రాజెక్ట్ రూపుదిద్దుకుంది. వరద నియంత్రణ, నీటి శుద్ధి, పచ్చదనం పెంపు, రోడ్లు, పార్కులు, వాక్‌వేలు, వినోద కేంద్రాలు ఏర్పాటు ద్వారా మూసి పరివాహక ప్రాంతాలను సరికొత్త జీవన కేంద్రాలుగా మార్చే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు వెళుతోంది.గతంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు స్పష్టం చేసినట్టుగా మూసి ప్రాజెక్ట్ ఎవరికీ వ్యతిరేకంగా కాని,



ఎవరికీ అన్యాయం జరగకుండా ప్రభుత్వం ముందుకు సాగుతోంది. అభివృద్ధి కార్యక్రమాల పేరుతో పేదల జీవితాలు దెబ్బతినకుండా ప్రతి నిర్ణయం మానవీయ కోణంలోనే తీసుకుంటాం.ప్రతిష్టాత్మకమైన ఈ ప్రాజెక్టులో భూ సేకరణ ప్రక్రియలో ప్రజా కోణంలో ఆలోచించి మానవీయ కోణంలో నిర్ణయాలు ఉండాలని అధికారులకు సూచించడం జరిగింది.ఇళ్లు కోల్పోయే కుటుంబాలకు డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు కేటాయించాలని ఇందుకు అవసరమైన కార్యాచరణ రూపొందించి తక్షణమే అమలు చేయాలని అధికారులను ఆదేశించడం జరిగింది.భూములు కోల్పోయే వారికి చట్టబద్ధమైన పరిహారం, అవసరమైన పునరావాసం కల్పించడంలో రాజీ పడొద్దని అధికారులకు సూచిచడం జరిగింది.

# ఏడుపాయల వనదుర్గ అమ్మవారి ఆలయానికి వరాల జల్లు

**12 కాటేజీలు నిర్మాణానికి 7 కోట్ల నిధులు మంజూరు**

**ఎమ్మెల్యే ప్రత్యేక చొరవతో ఆలయానికి మహర్దశ - అమ్మ దయ ఉంటే అన్ని ఉన్నట్టే..: ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్**

**మెదక్ జిల్లా మీడియా టుడే జూన్ 29**

దశాబ్దాల కల అయిన ఏడుపాయల అభివృద్ధిని గత పాలకుల నిర్లక్ష్యపునీడ నుండి ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ దూరదృష్టితో అబివృద్ధి వైపు నడిపిస్తున్నారు.భక్తులు కొంగుబంగారంగా కొలిచే అమ్మవారి ఆలయం నిత్యం భక్తులతో కిటకిటలాడుతోంది అలాంటి అమ్మవారి ఆలయ పరిసరాల్లో కనీస సౌకర్యాలు లేక భక్తులు అనేక అవస్తలు ఎదుర్కొంటున్నారు.విషయం తెలుసుకున్న స్థానిక ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ ఆలయ అభివృద్ధి పై ప్రత్యేక దృష్టి సారించి ఆలయ అభివృద్ధికి వరాల జల్లు కురిపించారు.ఇందులో భాగంగా ఆలయ ప్రాంతంలో కాటేజీల నిర్మాణం కోసం 7 కోట్ల



రూపాయలు మంజూరు చేయించి ఆలయం పట్ల తనకున్న చిత్తశుద్ధిని చాటుకున్నారు.ఈ విషయం టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ ప్రత్యేక కార్యదర్శి వాణి ప్రసాద్ స్వయంగా తెలిపినట్టు తెలిపారు.భవిష్యత్లో ఆలయ అభివృద్ధి కోసం తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని. ప్రజలు ఇప్పుడు అమ్మవారి కరుణతో అభివృద్ధి చూస్తున్నారని, అమ్మ దయ ఉంటే అన్ని ఉన్నట్టే అని ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ తెలిపారు.ప్రజల మద్దతుతో మరెన్నో అబివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని అమ్మ వారిని కోరుకుంటున్నట్టు ఎమ్మెల్యే అబిప్రాయపడ్డారు..

## మార్కుక్ మండల నూతన Si ని సన్మానించిన బిజెపి మండల అధ్యక్షులు సాయిరెడ్డి రాంరెడ్డి

**మర్కుక్ జూన్ 29 మీడియా టుడే**





మార్కుక్ మండలనికి నూతనంగా విచ్చేసి S1 గా బాధ్యతలు చేపట్టిన షేక్ యునాస్ ఆహ్మద్ అలీ ని శాలువాతో సత్కారించి శుభాకాంక్షలు తెలిపిన బిజెపి మండల అధ్యక్షులు సాయిరెడ్డి రాంరెడ్డి మరియు బిజెపి నాయకులు అలాగే మార్కుక్ మండల కేంద్రంలో జులై 1వ తేదీ నుండి జరుగనున్న బొడ్రాయి విగ్రహ మహోత్సవంకు రావాలని కోరారు. వారితో బిజెపి సీనియర్ నాయకులు తోడుపూరి రమేష్ గుప్తా, లక్ష్మారెడ్డి, మాజీ ఎంపీటీసీ శంకర్ రెడ్డి,సంతోష్, రాజు, కొండల్, సంజీవ్ రెడ్డి, బాలకృష్ణ, ప్రవీణ్, సాయి, విక్కీ తదితరులు ఉన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య

**రాయికల్-మీడియా టుడే-జూన్ 29:**



ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందుతుందని వీరాపూర్ సర్పంచ్ దిండిగాల గంగు రామస్వామి గౌడ్ అన్నారు. రాయికల్ మండలం వీరాపూర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో సోమవారం గ్రామ సర్పంచ్ దిండిగాల గంగు-రామస్వామి గౌడ్ తమ మనుమరాలు దిండిగాల వైశికను ఒకటో తరగతిలో, వార్డ్ మెంబర్ నీలి మమత తమ కూతురు నీలి దాక్షాయని 2వ తరగతిలో చేర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య లభిస్తుందని...తల్లిదండ్రులందరూ తమ పిల్లల్ని ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, నాయకులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులను పరిష్కరించాలి

**జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్**

**మెదక్ జిల్లా మీడియా టుడే జూన్ 29**



సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా మెదక్ కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ , అదనపు కలెక్టర్ నగేష్ లు జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. ప్రజావాణి లో 83 దరఖాస్తులను స్వీకరించారు.అందులో భూ భారతి 33, ఇందిరమ్మ ఇండ్లు 14, పెన్షన్లు 4, సాధారణ 32, మొత్తం 83 దరఖాస్తుల స్వీకరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. తక్షణమే ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే దరఖాస్తులను పరిశీలించి పరిష్కరించాలన్నారు.

## ప్రజల్లో ఓటర్ అవగాహన పెంచేందుకు కృషి చేస్తున్న అడ్వకేట్ దేవరుప్పల శ్రీకాంత్

**ఈరోజు సోమవారం అడ్వకేట్ దేవరుప్పల శ్రీకాంత్ కుమ్మర్‌వాడి, అంబర్‌పేట్ అసెంబ్లీ పరిధిలోని బూత్ నం. 26 వద్ద జరుగుతున్న S.I.R ప్రక్రియలో పాల్గొన్నారు. దీూా తో కలిసి ఓటర్ జాబితాను క్షుణ్ణంగా పరిశీలించారు.**




**బాపట్ల కృష్ణమోహన్, మీడియా టుడే, జూన్ 29:**

ప్రజల్లో ఓటర్ అవగాహన పెంచేందుకు మరియు ఎవరి పేరు కూడా విడిచిపోకుండా చూసేందుకు ఆయన కృషి చేస్తున్న అడ్వకేట్ దేవరుప్పల శ్రీకాంత్.ప్రజలకు శ్రీకాంత్ విజ్ఞప్తి మీ బూత్‌లో S.I.R జరుగుతున్నప్పుడు తప్పకుండా పాల్గొనండి. మీ పేరు, మీ కుటుంబ సభ్యుల పేర్లు జాబితాలో ఉన్నాయో లేదో ఒకసారి చెక్ చేసుకోండి. ఓటు మన హక్కు - దాన్ని కాపాడుకుందాం. S.I.R కు సంబంధించిన ఫారమ్‌లు మరియు వివరాల కోసం మీ ప్రాంత దీూా ను లేదా http://www.voters.eci.gov.in వెబ్‌సైట్‌ను సంప్రదించవచ్చు అని ఆయన కోరడం జరిగింది.లిఓటర్ అవగాహన - SPECIAL INTENSIVE REVISION గురించి శ్రీకాంత్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ప్రతి ఓటు విలువైనది. ఓటర్ జాబితాలో పేరు సరిగ్గా ఉండటం ప్రతి పౌరుడి బాధ్యత. అందుకే ఎన్నికల సంఘం ూ్రాజుజ×ూూ ×చీుజుచీూ×ఎజు REVISION - S.I.R ప్రక్రియను చేపడుతుంది. S.I.R లక్ష్యం:1. కొత్త ఓటర్ల నమోదు - 18 సంవత్సరాలు నిండిన యువతకు అవకాశం కల్పించడం2. తప్పిపోయిన పేర్లు చేర్చడం - ఏ కారణం చేతనైనా జాబితాలో లేని వారి పేర్లు చేర్చడం 3. తప్పుడు/డూప్లికేట్ పేర్లు తొలగించడం - జాబితాను స్వచ్ఛంగా ఉంచడం4. చిరునామా మార్పులు సరిచేయడం - ఓటర్ల వివరాలను తాజాగా ఉంచడంఇది పారదర్శకమైన మరియు నమ్మదగిన ఎన్నికల ప్రక్రియకు పునాది. ప్రతి కుటుంబం తమ బూత్ స్థాయిలో దీూా ను కలిసి ఓటర్ జాబితాను తప్పనిసరిగా తనిఖీ చేసుకోవాలి ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు

## వాటర్ ప్లాంట్ ప్రారంభించిన జల్లి సర్పంచ్ యాట సుధాకర్

**మీడియా టుడే న్యూస్,చెన్నారావుపేట,జూన్ 29**



మండలం లోని జల్లి గ్రామంలో బస్టాండ్ వద్ద శ్రీ బాలాజీ వాటర్ ప్లాంట్ ను సర్పంచ్ యాట సుధాకర్ ప్రారంభించారు.వాటర్ తో ప్రజలు ఆరోగ్యంగా ఉండాలని సంపూర్ణమైన శుద్ధి చేసిన వాటర్ అందించాలని సర్పంచ్ యాట సుధాకర్ అన్నారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మెరుగు బాబు,తుమ్మేటి సుధాకర్,నేషనల్ ఉమెన్ రైట్స్ కమిటీ జిల్లా ప్రధాన కార్యదర్శి సంగెం రమేష్,మంచాల బిక్షపతి,భద్రయ్య, న్యూ ఇయర్ రాములు,ఎలకటి కృష్ణ,క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

## బొడ్రాయి ప్రతిష్ఠాపనకుమాజీ మంత్రి హరీష్ రావుకు ఆహ్వానం

**మాజీ ఎఫ్‌డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి**

**మర్కూక్ మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కర్ణాకర్ రెడ్డి**

**మర్కూక్ జూన్ 29(మీడియా టు డే )**



సిద్దిపేట జిల్లా మర్కూక్ మండల కేంద్రంలో జూలై 1 నుంచి 5వ తేదీ వరకు నిర్వహించనున్న బొడ్రాయి ప్రతిష్ఠాపన బోనాల మహోత్సవాలకు హాజరుకావాలని కోరుతూ మాజీ మంత్రి హరీష్ రావుకు మర్కూక్ మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కర్ణాకర్ రెడ్డి, సర్పంచ్ బి రాణి మల్లేష్, ఉపసర్పంచ్ సాయిని మహేష్ ఆధ్వర్యంలో మాజీ ఎఫ్‌డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి, నాయకులతో కలిసి ఆహ్వాన పత్రిక ను అందజేశారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజల తరపున నిర్వహిస్తున్న ఆధ్యాత్మిక వేడుకలకు ముఖ్య అతిథిగా విచ్చేసి కార్యక్రమాలను విజయవంతం చేయాలని వారు విజ్ఞప్తి చేశారు. హరీష్ రావు కార్యక్రమానికి హాజరవుతానని కర్ణాకర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాస్ శ్రీనివాస్,సంతోష్ రెడ్డి,బబ్బురి శ్రీనివాస్ గౌడ్,పాపోల రాజు, సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మల్లంపల్లి మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడిగా ల్యాద శ్యామ్ రావు ఏకగ్రీవ ఎన్నిక

**జేడీ మల్లంపల్లి జూన్ 29,(మీడియా టుడే )**



మల్లంపల్లి మండల నూతన సర్పంచుల ఫోరం అధ్యక్షుడిగా సర్పంచ్ ల్యాద శ్యామ్ రావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సోమవారం మండలంలోని 10 గ్రామ పంచాయతీల సర్పంచులు సమావేశమై ఈ నిర్ణయం తీసుకున్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యక్షులుగా భూపాల్ నగర్ సర్పంచ్ రమణారెడ్డిని, జనరల్ సెక్రెటరీగా రాజు నాయక్‌ను కూడా ఎన్నుకున్నారు. తనపై నమ్మకంతో అధ్యక్షుడిగా ఎన్నుకున్నందుకు సర్పంచులందరికీ ల్యాద శ్యామ్ రావు కృతజ్ఞతలు తెలుపుతూ, మండల అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం ఆత్మ చైర్మన్ కొండం రవీందర్ రెడ్డి, హెల్త్ & మెడికల్ సెల్ వింగ్ చైర్మన్ డాక్టర్ రవిబాబులను సర్పంచులు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ చిట్టి రెడ్డి రామ్ రెడ్డితో పాటు సర్పంచులు అనిత రామ్మోహన్ రెడ్డి, స్వరూప ప్రతాపరెడ్డి, ఆకుల మల్లేష్, వనిత రాజేందర్, భాస్కర్, సంతోష్, కార్తీక్ మరియు నాయకులు కక్కర్ల సాంబయ్య, షాపూర్ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## మహా కుంభాభిషేకంను ఘనంగా ప్రారంభం చేసిన భట్టి విక్రమార్క

**మీడియా టుడే ఎర్రుపాలెం:**



ఎర్రుపాలెం మండలం జమలాపురం శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం నందు సోమవారం జీర్ణోదరణ ధ్వజ ప్రతిష్ట సహిత మహా కుంభాభిషేకమును వేద మంత్రాచరణలతో ఘనంగా ప్రారంభించారు. ఉదయం 7. 10 నిమిషాలకు గోపూజ అనంతరం మంగళ వాయిద్యాలు వేద మంత్ర ఉత్సరణతో వేగశాల ప్రవేశం చేయడం జరిగింది.తదన అనంతరం గణపతి పూజ, ఇతర పూజ కైకరియములు నిర్వహించడం జరిగింది. మహా కుంభాభిషేకం ప్రతిష్ట ఉత్సవములు ప్రారంభంలో భాగంగా తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క నందిని దంపతుల అమృతాస్తములతో జ్యోతి ప్రజ్వలన కార్యక్రమంతో మహా కుంభాభిషేకం ప్రారంభమైనట్లు ఆలయ అధికారులు తెలిపారు.కార్యక్రమంలో ఆలయ కార్య నిర్వహణ అధికారి కొత్తూరు జగన్ మోహన్ రావు, వ్యవస్థాపక ధర్మకర్త ఉప్పల విజయ్ దేవశర్మ, ఆలయ ప్రధాన అర్చకులు ఉప్పల శ్రీనివాస్ శర్మ, వకుళా మాత స్టేడియం నిర్మాణ దాత తుళ్లూరు కోటేశ్వరావు ,ఆలయ సిబ్బంది, గ్రామస్తులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు

## ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు

**భూపాలపల్లి/ గణపురం మీడియా టుడే జూన్ 29**





గణపురం మండలం ధర్మరావుపేట గ్రామంలో సోమవారం ఆకుల సునంద రవి దంపతులకు చెందిన నూతన ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ కార్యక్రమంలో భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు పాల్గొని గృహప్రవేశాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, అర్హులైన నిరుపేద కుటుంబాలకు గృహవసతి కల్పించడమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. ప్రతి పేద కుటుంబానికి సొంత ఇంటి కలను సాకారం చేయడానికి ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా పేద ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని అన్నారు.అనంతరం లబ్ధిదారులు మాట్లాడుతూ,ఇల్లు లేక ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నామని, కాంగ్రెస్ ప్రభుత్వం తమకు గృహవసతి కల్పించి సొంత ఇంటి కలను నెరవేర్చిందని పేర్కొన్నారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు కి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట గృహ నిర్మాణ శాఖ అధికారులు,స్థానిక సర్పంచ్ పూజారీ రాజేందర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మెదక్ ఎంపీ రఘునందన్ రావుకు బొడ్రాయి ప్రతిష్ట మహోత్సవ ఆహ్వాన పత్రిక అందజేత

**మండల బిజెపి అధ్యక్షుడు రామ్ రెడ్డి - ఉపాధ్యక్షుడు తాడూరి మహేష్ గౌడ్**

మర్కూక్ జూన్ 29(మీడియా టు డే )



సిద్దిపేట జిల్లా మర్కూక్ పాములపర్తి గ్రామాలలో బొడ్రాయి ప్రతిష్ట మహోత్సవ నిర్వహిచానున్నారు.ఈ సందర్భంగా బొడ్రాయి ప్రతిష్ట మహోత్సవ నికి రావాలని మర్కూక్ మండల బిజెపి అధ్యక్షుడు రామ్ రెడ్డి ఉపాధ్యక్షుడు తాడూరి మహేష్ గౌడ్ బీజేపీ నాయకులతో కలిసి హైదరాబాద్ లోని వారి నివాసం లో మర్యాదపూర్వాకంగా కలిసి మెదక్ ఎంపీ రఘునందన్ రావు కు బొడ్రాయి ప్రతిష్ట ఆహ్వాన పత్రిక అందజేశారు. తధానంతరం పాములపర్తి నుంచి మర్కూక్ వరకు స్ట్రీట్ లైట్స్ వెయ్యాలని ఎంపీ రఘునందన్ రావును కోరారు.వారు వెంటనే స్పందించి ఎస్సీ తో మాట్లాడడశీ జరిగిందాని తెలిపారు. పలు అభివృద్ధి కోసం ఎంపీ నిధులు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీ రఘునందన్ రావు తెలిపారని అన్నారు. ఈ కార్యక్రమం లో మాజీ ఎంపీటీసీ తాడెం గణేష్, బిజెపి నాయకులు స్వామి గౌడ్ లెంకల సురేష్ శ్రీగిరి పల్లి నితిన్ మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మా దేవేందర్ రెడ్డి

మెదక్ జిల్లా మీడియా టుడే జూన్ 29



మెదక్ మండలం రాజ్ పల్లి గ్రామానికి చెందిన పార్టీ అధ్యక్షులు క్రీస్తు శేషులు ఉడుత. యాదగిరి కుమార్తె భవాని వివాహాశీ పవన్ కళ్యాణ్ తో రాజ్ పల్లి లో కళ్యాణం కమనీయం ఫంక్షన్ హాల్లో సోమవారం జరిగింది. ఈ వివాహానికి మాజీ డిప్యూటీ స్పీకర్ ఎం. పద్మా దేవేందర్ రెడ్డి మండల నాయకులతో కలసి హాజరై వధూవరులకు ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేసి, వారి దాంపత్య జీవితం ఆనందమయం కావాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ మాజీ ఉపాధ్యక్షురాలు యం. లావణ్య రెడ్డి,మెదక్ మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు యం. అంజాగౌడ్, మాజీ ఎంపీపీ కిష్టయ్య,రాజుపల్లి సర్పంచ్ దోతి.నారాయణ, మాజీ వైస్ ఎంపీపీ మార్గం ఆంజనేయులు,నాయకులు యాదగిరి,శ్రీనివాస్ గౌడ్, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## హన్మకొండ బీజేపీ బహిరంగ సభకు తరలివెళ్లిన ఏటూరునాగారం కాషాయ శ్రేణులు

ములుగు జిల్లా ఏటూరునాగారం, జూన్29(మీడియా టుడే)




హన్మకొండలోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజ్ మైదానంలో నిర్వహించిన భారతీయ జనతా పార్టీ (దీజ్పీ) భారీ బహిరంగ సభకు ములుగు జిల్లా ఏటూరునాగారం మండల బీజేపీ శ్రేణులు భారీ సంఖ్యలో తరలివెళ్లారు. బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్ ముఖ్య అతిథిగా హాజరైన ఈ సభను విజయవంతం చేసేందుకు ఏటూరునాగారం మండల అధ్యక్షుడు వినుకొల్లు చక్రవర్తి ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు ప్రత్యేక బస్సులో హన్మకొండకు బయలుదేరారు.ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు వినుకొల్లు చక్రవర్తి మాట్లాడుతూ.. దేశాన్ని, రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు బీజేపీ శ్రేణులు క్షేత్రస్థాయి నుండి బలోపేతం కావాలని పిలుపునిచ్చారు. జాతీయ అధ్యక్షుల సభ విజయవంతం కోసం ఏటూరునాగారం మండల పరిధిలోని గ్రామాల నుండి కదిలివచ్చిన కాషాయ దళానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి ముఖ్య నాయకులు, అనుబంధ సంఘాల ప్రతినిధులు మరియు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## స్పెషల్ ఇంటెన్సివ్ ప్రక్రియపై జిల్లా ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్

**రాష్ట్ర ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి**

భూపాలపల్లి మీడియా టుడే జూన్ 29



: స్పెషల్ ఇంటెన్సివ్ ప్రక్రియ పై మంగళవారం రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అన్ని జిల్లాల ఎన్నికల, సహాయ ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫెరెన్స్ నిర్వహించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ కు ఐడిఓసి కార్యాలయం నుండి జిల్లా ఎన్నికల అధికారి రాహుల్ శర్మ పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి మాట్లాడుతూ జిల్లా స్పెషల్ ఇంటెన్సివ్ ప్రక్రియ 56 శాతం జరిగినట్లు తెలిపారు.జిల్లాలో మొత్తం 2,77,882 మంది ఓటర్లకు గాను 1,43,784. మందికి ఎలక్టోరల్ ఫార్మ్స్ అందగా, వాటిలో 3,249 ఫార్మ్స్ సమర్పించారని తెలిపారు. వీటిలో 3,187 ఫార్మ్స్ బి ఎల్ ఓలద్వారాధృవీకరించబడ్డాయని 2,158 ఫార్మ్స్ మ్యాపింగ్ పూర్తయ్యాయని తెలిపారు. ప్రతి బూత్ స్థాయిలో బి ఎల్ ఓలు ఇంటింటికి వెళ్లి ఫారాలు ఇస్తూ తిరిగి ఓటర్ల నుండి ఫారాలు సేకరించి, సమయానికి ధృవీకరించి, డిజిటైజేషన్ పూర్తి చేస్తున్నారని తెలిపారు. ఏ ఒక్క అర్హుడైన ఓటరు కూడా ఓటరు జాబితాలో నుంచితప్పిపోకుండా ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు.అలాగే అందుబాటులో లేని శాశ్వత చిరునామా మార్పిడి, మరణించిన వారి వివరాలను ఖచ్చితంగా నమోదు చేస్తున్నామని తెలిపారు. అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేస్తూ, ప్రతిరోజు పురోగతిని పర్యవేక్షణ చేస్తున్నారనిజిల్లాలో సర్ కార్యక్రమాన్ని సమర్థవంతంగా పూర్తి చేయడానికి అన్ని శాఖల అధికారులు, సిబ్బంది సమన్వయంతో విధులు నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి రాహుల్ శర్మ తెలిపారు.

## తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ రాజకీయ కమిటీ వైస్ చైర్మన్‌గా జగ్గయ్యగారి శేఖర్ నియామకం



గజ్వేల్ జూన్ 29(మీడియా టు డే )

సిద్దిపేట జిల్లా గజ్వేల్ మండల ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు,నాచారం దేవస్థానం డైరెక్టర్,గజ్వేల్ అయ్యప్ప దేవాలయం ఉపాధ్యక్షులు జగ్గయ్యగారి శేఖర్ కు మరో రాష్ట్ర స్థాయి పదవి వరించింది ఆర్యవైశ్య మహాసభ రాజకీయ కమిటీ రాష్ట్ర ఉపాధ్యకులు గా నియామక పత్రం ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షులు గంప శ్రీనివాస్, సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి సముద్రాల హరినాథ్, గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ రాజమౌళి చేతుల మీదుగా అందజేశారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగ్గయ్యగారి శేఖర్ రాజకీయాల్లో రాణిస్తూ సమాజ సేవలో ముందు వరుసలో ఉంటూ మంచి గుర్తింపు తెచ్చుకున్నారని, ఆర్యవైశ్య మహాసభ ద్వారా అలాగే వాసవి క్లబ్ ద్వారా విశేష సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని వారిని గుర్తించి, ఆర్యవైశ్య మహాసభ అధినాయకత్వం , ఆర్యవైశ్య మహాసభ తెలంగాణ రాష్ట్ర రాజకీయ కమిటీ వైస్ చైర్మన్ గా నియమించడం జరిగిందని వారికి అభినందనలు తెలిపారు, అనంతరం జగ్గయ్యగారి శేఖర్ మాట్లాడుతూ అందరికీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి అనుగ్రహం ఉండాలని కోరుకుంటూ, నా మీద నమ్మకంతో రాజకీయ కమిటీ రాష్ట్ర వైస్ చైర్మన్ గా పదవి రావడానికి సహకరించిన రాష్ట్ర అధ్యక్షులు అమరవాది లక్ష్మీనారాయణ, ఆర్యవైశ్య మహాసభ పొలిటికల్ చైర్మన్ ఆగిరి వెంకటేష్,రాష్ట్ర ఉపాధ్యక్షులు గంప శ్రీనివాస్ మహాసభ కార్యవర్గ సభ్యులు ఐతరత్నాకర్ జిల్లా అధ్యక్షులు తణుకు ఆంజనేయులు జిల్లా సెక్రెటరీ సముద్రాల హరినాథ్ జిల్లా మాజీ అధ్యక్షులు కాసం నవీన్, ఆర్యవైశ్య మహాసభ సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు, ఈ కార్యక్రమంలో కిరాణా అసోసియేషన్ అధ్యక్షులు సిద్ది బిక్షపతి, మర్యాల శ్రీనివాస్, మల్యాల భద్రయ్య, కొండపాక శ్రీనివాస్, కాశీనాథ్, సిరిపురం సత్యనారాయణ, బుస్స సిద్దేశ్వర్ నితీష్,కైలాస ప్రశాంత్,ఉమేష్, ఉప్పల చంద్ర శేఖర్, రామారం రమేష్, గందే సంతోష్,తదితరులు పాల్గొన్నారు.


## ప్రజల గోడు పట్టదా? వినతి పత్రం ఇచ్చినా కదలని ఏటూరునాగారం పంచాయతీ

**నరకప్రాయంగా అయ్యప్ప గుడి ప్రాంగణం.. దోమలకు నిలయంగా కాలనీ**

**సర్పంచ్, కార్యదర్శి నిర్లక్ష్యంపై పెల్లుబుకుతున్న ప్రజా ఆగ్రహం**

**జిల్లా పంచాయతీ అధికారి (డిపిఓ) గారూ.. తక్షణమే స్పందించి చర్యలు తీసుకోండి**





ములుగు జిల్లా ఏటూరునాగారం జూన్29(మీడియా టుడే) ఓ వైపు ప్రజలు మురుగునీటిలో నరకం చూస్తుంటే.. మరోవైపు స్థానిక గ్రామ పంచాయతీ పాలకవర్గం, అధికారులు మాత్రం ఏమీ పట్టనట్లు వ్యవహరిస్తున్నారు.ఏటూరునాగారం మండల కేంద్రంలోని అయ్యప్ప స్వామి దేవాలయ ప్రాంగణం ప్రస్తుతం పంచాయతీ అధికారుల తీవ్ర నిర్లక్ష్యానికి సజీవ సాక్ష్యంగా నిలుస్తోంది. కాలనీలో సరైన డ్రైనేజీ వ్యవస్థను నిర్మించకపోవడంతో, వర్షపు నీరు మరియు మురుగు నీరు ప్రవహించే మార్గం లేక ఎక్కడికక్కడే నిలిచిపోతోంది. ఈ మురుగు నీరంతా నేరుగా అయ్యప్ప స్వామి టెంపుల్ ప్రాంగణంలోకి చేరుతుండడంతో స్థానిక ప్రజలు, ఆలయానికి వచ్చే భక్తులు తీవ్ర అవస్థలు పడుతున్నారు.మొద్దునిద్రలో పంచాయతీ యంత్రాంగం.. కన్నెత్తి చూడని వైనం!ఈ తీవ్రమైన సమస్యపై కాలనీ ప్రజలు గత నెల రోజు క్రితమే స్థానిక సర్పంచ్‌కు మరియు ఏటూరునాగారం గ్రామ పంచాయతీ కార్యదర్శికి స్వయంగా కలిసి, తమ బాధలను వివరిస్తూ వినతి పత్రం (మెమోరాండం) అందజేశారు. అలాగే 'మీడియా టుడే' పత్రికలో కూడా ప్రత్యేక కథనాన్ని ప్రచురించి అధికారుల దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. అయినప్పటికీ స్థానిక సర్పంచ్ గానీ, పంచాయతీ కార్యదర్శి గానీ, కనీసం సమస్య ఉన్న ప్రాంతాన్ని కన్నెత్తి కూడా చూడకపోవడం వారి నిర్లక్ష్యానికి అద్దం పడుతోంది. ప్రజల ఓట్లతో గెలిచిన ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ జీతాలు తీసుకుంటున్న అధికారులు కాలనీ వాసుల ఇబ్బందులను పట్టించుకోకుండా చొరవ చూపకపోవడంపై ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. నిలిచిన నీటి వల్ల దోమలు చేరి అంటువ్యాధులు ప్రబలితే బాధ్యులు ఎవరని ప్రశ్నిస్తున్నారు.ఉన్నతాధికారుల ఒత్తిడి ఉంటేనే కదులుతారా? (డిపిఓ గారికి విజ్ఞప్తి)స్థానిక పంచాయతీ యంత్రాంగం పూర్తిగా మొద్దునిద్రలో ఉన్న నేపథ్యంలో, ములుగు జిల్లా పంచాయతీ అధికారి (డిపిఓ) తక్షణమే ఈ సమస్యపై జోక్యం చేసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న సర్పంచ్, కార్యదర్శులపై ఉన్నతాధికారుల స్థాయి నుండి ఒత్తిడి తీసుకురావాలని, క్షేత్రస్థాయిలో విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. తక్షణమే డ్రైనేజీ సమస్యను పరిష్కరించి, నీరు నిల్వ ఉండకుండా శాశ్వత చర్యలు చేపట్టడం ద్వారా అయ్యప్ప స్వామి టెంపుల్ ప్రాంగణంలోని ప్రజల ఇబ్బందులను తొలగించాలని కాలనీ వాసులు వేడుకుంటున్నారు

## ఏటూరునాగారంలో మృత్యుపాశాలుగా మారిన రహదారి గాడులు

**పట్టించుకోని అధికారులు, నిత్యం ప్రమాదాలు**



ములుగు జిల్లా ఏటూరునాగారం, జూన్ 29 (మీడియా టుడే) ములుగు జిల్లా ఏటూరునాగారం మండల కేంద్రంలోని జాతీయ రహదారిపై ప్రయాణం నరకప్రాయంగా మారింది.నిత్యం ఇసుక లోడుతో మితిమీరిన వేగంతో, భారీ బరువుతో వెళ్తున్న లారీల కారణంగా రోడ్డు పూర్తిగా ధ్వంసమైంది. రహదారిపై భారీగా లోతైన గాడులు (గుంతలు, చారలు) పడటంతో ఈ దారి గుండా వెళ్లాలంటేనే వాహనదారులు, ప్రజలు వణికిపోతున్నారు.రాత్రి వేళల్లో ఘోర ప్రమాదాలు -- బైక్‌లపై నుంచి జారుతున్న జనంఈ రహదారిపై పడిన గాడుల కారణంగా రాత్రి సమయాల్లో పెద్ద పెద్ద ప్రమాదాలు (యాక్సిడెంట్లు) జరుగుతున్నాయి. నిత్యం వ్యవసాయ పనుల కోసం, ఇతర నిత్యవసర సరుకుల కోసం ఈ దారి గుండా వెళ్లే స్థానిక ప్రజలు, రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా ద్విచక్ర వాహనాలపై వెళ్లేవారు ఈ గాడులలో బైక్ టైర్లు ఇరుక్కుపోయి స్లిప్ అవుతూ కిందపడి తీవ్ర రక్తగాయాల పాలవుతున్నారు.ప్రజల ప్రాణాలంటే లెక్కలేదా?ఇంత జరుగుతున్నా నేషనల్ హైవే అథారిటీ (ఎన్‌హెచ్ఏఐ) అధికారులు మాత్రం కనీసం ప్రజల ప్రాణాలను లెక్కచేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని స్థానికులు మండిపడుతున్నారు. కనీసం తాత్కాలిక మరమ్మతులు (రిపేర్లు) కూడా చేయడం లేదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మితిమీరిన లోడుతో రోడ్లను ధ్వంసం చేస్తున్న లారీలను అరికట్టడంలో అధికారులు పూర్తిగా విఫలమయ్యారని ఆరోపిస్తున్నారు.పోలీస్, ఎన్‌హెచ్ఏఐ అధికారులు తక్షణమే స్పందించాలి: గ్రామ ప్రజల డిమాండ్ప్రజా శ్రేయస్సు దృష్ట్యా పోలీస్ యంత్రాంగం తక్షణమే రంగంలోకి దిగాలని, నిబంధనలకు విరుద్ధంగా భారీ లోడుతో వెళ్తున్న లారీలపై కఠిన చర్యలు తీసుకోవాలని ఏటూరునాగారం గ్రామ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. అదేవిధంగా జాతీయ రహదారి సంస్థ (ఎన్‌హెచ్ఏఐ) అధికారులు తక్షణమే స్పందించి, యుద్ధప్రాతిపదికన ఈ రోడ్డు పునర్నిర్మాణ పనులను చేపట్టాలని, లేనిపక్షంలో ప్రజల ప్రాణాలు కాపాడేందుకు పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తామని హెచ్చరిస్తున్నారు

## అయ్యప్ప స్వామి ఆలయ నూతన కమిటీ ప్రమాణ స్వీకార మహోత్సవం

**ఆలయ కమిటీ అధ్యక్షులుగా బొగ్గుల సురేష్**

**అయ్యప్ప ఆలయాన్ని మరింత సుందరంగా తీర్చిదిద్దాలి - మున్సిపల్ చైర్ పర్సన్ చందన రవీందర్**



గజ్వేల్ జూన్ 29(మీడియా టు డే )

సిద్దిపేట జిల్లా గజ్వేల్ లో శ్రీ హరిహరపుత్ర అయ్యప్ప స్వామి ఆలయ నూతన కమిటీ ప్రమాణ స్వీకార మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు.ఆలయ కమిటీ అధ్యక్షుడు బొగ్గుల సురేష్ ఉపాధ్యక్షుడు జగ్గయ్యగారి శేఖర్ ప్రధాన కార్యదర్శి అయిత సత్యనారాయణ సహాయ కార్యదర్శి గోపి కోశాధికారి నారాయణరెడ్డి కార్యవర్గ సభ్యులను పురోహితులు నంద బాలశర్మ, మాజీ మున్సిపల్ చైర్మన్లు రాజమౌళి గాడి పల్లి భాస్కర్, ఎలక్షన్స్ ఆఫీసర్స్ ఆధ్వర్యంలో ప్రమాణస్వీకారం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అయ్యప్ప స్వామి ఆలయ కమిటీ నూతన కార్యవర్గానికి అభినందనలు తెలుపుతూ నూతన పాలకవర్గ ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామి ఆలయం మరింత సుందరంగా తీర్చిదిద్దాలని అన్నారు,అనంతరం మున్సిపల్ చైర్ పర్సన్ గంగిశెట్టి చందన రవీందర్ మాట్లాడుతూ అయ్యప్ప ఆలయాన్ని గత పాలక వర్గం కన్నా మరింత అభివృద్ధి చేసి చూపించాలని భక్తిశ్రద్ధలతో పూజలు చేసి మంచి పేరు తెచ్చుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్పర్సన్ పద్మాబాయి నర్సింగ రావు, కౌన్సిలర్ శ్రీధర్, మాజీ కౌన్సిలర్ ఉప్పల మెట్టయ్య, నాయకులు దుర్గా ప్రసాద్, సిద్ది బిక్షపతి, నంగునూరి సత్యనారాయణ, కైలాస ప్రభాకర్, మరియాల శ్రీనివాస్, ఎన్ బి ప్రభాకర్, ఎన్ సి సంతోష్ ,భద్రయ్య,లింగోజీ, రాంబాబు,ఆలయ కమిటీ సభ్యులు, శాశ్వత సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఘోర రోడ్డు ప్రమాదం: ఎస్బీఐ ఉద్యోగి దుర్మరణం

**- న్యాయం చేయాలని బాధితుడి కుటుంబం డిమాండ్**



ములుగు జిల్లా ములుగు మున్సిపాలిటీ జూన్29(మీడియా టుడే)

అతివేగం ఒక నిండు ప్రాణాన్ని బలితీసుకుంది. జూన్ 10వ తేదీన ములుగు జిల్లా చల్వాయి గ్రామం సమీపంలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో గోవిందరావుపేట స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్బీఐ) శాఖలో హెడ్ మెసెంజర్‌గా విధులు నిర్వహిస్తున్న ఆకుల రాజు అనే బ్యాంకు ఉద్యోగి దుర్మరణం పాలయ్యారు.ప్రమాదం జరిగిన తీరు:స్థానికులు మరియు కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. ఆకుల రాజు తన రోజువారీ విధులను ముగించుకుని, ములుగు మున్సిపాలిటీలో గల తన నివాసానికి గోవిందరావుపేట నుండి ద్విచక్ర వాహనంపై బయలుదేరారు.ఈ క్రమంలో చల్వాయి గ్రామం వద్దకు రాగానే,ములుగు జిల్లా వాజెడు వెంకటాపురం గ్రామానికి చెందిన ఒక కారు అత్యంత వేగంగా (ఓవర్ స్పీడ్) వచ్చి రాజు వాహనాన్ని బలంగా ఢీకొట్టింది. కారు గుద్దిన తీవ్రతకు రాజు అక్కడికక్కడే తీవ్రంగా గాయపడి అపస్మారక స్థితిలోకి వెళ్లారు.వెంటనే స్పందించిన స్థానికులు ఆయనను ములుగు ఏరియా ఆసుపత్రికి తరలించారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం ప్రైవేట్ ఆసుపత్రికి తరలించినప్పటికీ ఫలితం లేకుండా పోయింది. చికిత్స పొందుతూ ఆయన మృతి చెందారు.రోడ్డున పడ్డ కుటుంబం:కుటుంబానికి పెద్ద దిక్కుగా ఉన్న రాజు హఠాన్మరణంతో ఆయన భార్య, ఇద్దరు పిల్లలు (అమ్మాయి, అబ్బాయి) ఒంటరివారయ్యారు. వృద్ధాప్యంలో ఉన్న రాజు తండ్రి ఆకుల సాంబయ్య, తల్లి సమ్మక్క కొడుకును కోల్పోయిన బాధలో కన్నీరుమున్నీరవుతున్నారు. ఇల్లాలు, పసిపిల్లలు మరియు వృద్ధ తల్లిదండ్రుల జీవనాధారం దెబ్బతినడంతో ఆ కుటుంబం ప్రస్తుతం తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో కూరుకుపోయింది.బాధితుల డిమాండ్:ప్రమాదానికి కారణమైన కారు యజమాని తమకున్న రాజకీయ, ఆర్థిక బలగాలతో బాధితులను పట్టించుకోకుండా తిరుగుతున్నారని మృతుడి కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. ఎన్నిసార్లు ప్రశ్నించినా న్యాయం చేయడం లేదని, బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అతివేగంతో కారు నడిపి ప్రమాదానికి కారణమైన సదరు కారు యజమానిపై కఠిన చర్యలు తీసుకోవాలని, బాధితుడి కుటుంబం రోడ్డున పడకుండా ఉండేందుకు తక్షణ ఆర్థిక సహాయం అందించి ఆదుకోవాలని పోలీసు యంత్రాంగాన్ని మరియు ప్రభుత్వాన్ని మృతుడి తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు డిమాండ్ చేస్తున్నారు

## బీడీ కార్మికులకు షరతులు లేకుండా జీవన భృతి ఇవ్వాలి

**ప్రభుత్వ హామీ ప్రకారం భృతి 4016/- పెంచి అమలు చేయాలి**

**బీడీ కార్మికుల ధర్నా లో సిఐటియు జిల్లా కార్యదర్శి ఏ.మల్లేశం డిమాండ్**




మెదక్ జిల్లా మీడియా టుడే జూన్ 29

గత అసెంబ్లీ ఎన్నికల కు ముందు ఇచ్చిన హామీ ప్రకారం బీడీ కార్మికుల జీవన భృతి రూపాయలు 4016/- కు పెంచి అమలు చేయాలని సి. ఐ.టి.యూ జిల్లా కార్యదర్శి ఏ.మల్లేశం డిమాండ్ చేశారు.రాష్ట్ర వ్యాపిత పిలుపులో భాగంగా సోమవారం నాడు మెదక్ కలెక్టర్ కార్యాలయం ముందు జరిగిన ధర్నాలో ఏ.మల్లేశం ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు.రాష్ట్రంలో వ్యవసాయం తర్వాత బీడీ పరిశ్రమ పెద్ద ఉపాధి కల్పిస్తున్న పరిశ్రమ గా ఉందని అన్నారు.కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ అనుకూల విధానాల ఫలితంగా జి.ఎస్.టి పేరుతో పన్నులు పెంచడం, పుర్రె గుర్తు సైజు పంచడం వల్ల బీడీ పరిశ్రమ దెబ్బ తింటుందన్నారు.తెలంగాణాలో కాంగ్రెస్ పార్టీ 2023 ఎన్నికల కు ముందు బీడీ కార్మికుల జీవన భృతి 4016/- రూపాయలకు పెంచుతామని హామీ ఇచ్చి నేటికి అమలు చేయలేదని విమర్శించారు. ఏ పార్టీ అధికారంలోకి వచ్చినా బీడీ కార్మికుల ను ఓటు బ్యాంక్ కోసం వాడుకుంటున్నాయని తీవ్రంగా విమర్శించారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటినుండి అనేక రూపాల్లో బీడీ కార్మికుల సమస్యల పై విన్నవించినా పలితం లేదని విమర్శించారు.మెదక్ జిల్లాలో బీడీ యాజమాన్యాలు కార్మికుల శ్రమను దోచుకుంటున్నాయని విమర్శించారు.ముక్యంగా ఉత్తమ్ యాజమాన్యం పి.ఎఫ్ కటింగ్లో కార్మికుల ను మోసం చేస్తుందన్నారు.ఇట్టి విషయమై లేబర్ అధికారులకు దరఖాస్తు చేసిన పలితం లేదన్నారు.ఠాకూర్ యాజమాన్యం 9 నెలల బట్వాడా ఇవలేదని విమర్శించారు.బీడీ కార్మికులకు షరతులు లేని జీవన భృతి రూపాయలు 4016 అమలు చేయాలని,నెలలో 26 రోజుల పని కల్పించాలని, జిల్లాలో కార్మికులను మోసం చేస్తున్న ఠాకూర్,ఉత్తమ్ బీడీ యాజమాన్యాల పై చర్య తీసుకోవాని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ కు వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో బీడీ అండ్ సిగార్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బలమని మంజుల,సి. ఐ.టి.యూ జిల్లా సహాయ కార్యదర్శి జె సంతోష్ బీడీ కార్మికులు పాల్గొన్నారు.

## నిర్మాణాత్మక పోరాటాలను పెంపొందించాలి

**కమ్యూనిస్టు సామాజిక శక్తుల ఐక్యత పెరగాలి- ఎంసిపిఐ(యు) ఏకీకరణ రాష్ట్ర నిర్మాణ సదస్సులో జాతీయ కార్యదర్శి మద్దికాయల అశోక్ ఓంకార్**



వరంగల్ జిల్లా బ్యూరో జూన్ 29,మీడియా టుడే.

పాలకుల వినాశనకర విధానాలకు వ్యతిరేకంగా నిర్మాణాత్మక ఉద్యమాలను చేపట్టాలని ఆ దిశలో వామపక్ష కమ్యూనిస్టు సామాజిక శక్తుల ఐక్యతను పెంపొందించాలని ఎంసిపిఐ(యు) జాతీయ కార్యదర్శి మద్దికాయల అశోక్ ఓంకార్ పిలుపునిచ్చారు. ఎం సి పి ఐ (యు) ఏకీకరణ రాష్ట్ర నిర్మాణ సదస్సు జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్, రాష్ట్ర నాయకులు పానుగంటి నరసయ్య అధ్యక్ష వర్గంగా వరంగల్ లోని అల్పాహారం కన్వెన్షన్ హాల్లో జరిగింది. ఈ సందర్భంగా ప్రారంభ సూచకంగా పార్టీ పతాకాన్ని పార్టీ జాతీయ కార్యదర్శి కామ్రేడ్ మద్ది కాయల అశోక్ ఓంకార్ ఆవిష్కరించి అనంతరం ఆయన మాట్లాడుతూ మూడోసారి అధికారంలోకి వచ్చిన మోడీ ప్రభుత్వం దేశం వెలిగిపోతుంది అని ప్రచార ఆర్భాటం చేస్తూ ఆచరణలో ఆకలి దారిథ్యం ఆత్మహత్యలు పెంచి పోషిస్తున్నాడని ధరల నియంత్రణ అదుపులో లేదని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రపంచ అశాంతిని రేకెత్తిస్తూ ధరల పెరుగుదలకు కారణం అవుతున్న అభివృద్ధి చెందుతున్న దేశాల శత్రువు అమెరికా ట్రంపు విధానాలకు దాసోహమై సామ్రాజ్యవాదం అనుకూల పాలనతో దేశాన్ని ప్రజలను అధోగతి పాలు చేస్తున్న మోడీ విధానాలకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున ఉద్యమాల చేపట్టాలని పిలుపునిచ్చారు. పార్టీ పోలిట్ బ్యూరో సభ్యులు కుల్దీప్ సింగ్ మాట్లాడుతూ బిజెపి కాంగ్రెస్ లాంటి బూర్జువా భూస్వామ్య పెట్టుబడుదారి పాలక పార్టీలకు ప్రత్యామ్నాయంగా కమ్యూనిస్టులు సామాజిక శక్తులు ఏకతాటిపైకి వచ్చి ఉద్యమాలు చేపట్టాలని ఈ క్రమంలో ఎం సి పి ఐ యు లో వచ్చిన విభేదాలతో చీలిన గ్రూపులన్నీ ఐక్యంగా పార్టీగా కొనసాగుతాయని అదే దిశలో ఇతర పార్టీలను సైతం ఐక్యం చేయుటకు శక్తివంతం లేకున్న కృషి చేయాలని అందుకు పోరాటాలు దిక్సూచిగా నిలుస్తాయని పిలుపునిచ్చారు.ఈ సదస్సులో పార్టీ ఏకీకరణ తీర్మానాన్ని పార్టీ రాష్ట్ర నాయకులు కామ్రేడ్ మోర్తాల చందర్ రావు ప్రతిపాదించగా రాష్ట్ర కార్యదర్శి బలపరచగా సదస్సు ఏకగ్రీవంగా ఆమోదించింది. భవిష్యత్తులో మరిన్ని ఉద్యమాలు చేసేందుకు ఈ ఏకకాలం ఉపయోగపడుతుందని ఆశాభావం వ్యక్తం చేసింది. అనంతరం నూతన రాష్ట్ర కార్యదర్శిగా కామ్రేడ్ గాదగోని రవి రాష్ట్ర కార్యదర్శివర్గం 23 మంది, రాష్ట్ర కమిటీ 70 మందితో ఎన్నికయింది. ఈ సమావేశంలో పార్టీ పోలిట్ బ్యూరో సభ్యులు వల్లేపు ఉపేందర్ రెడ్డి నల్ల చంద్రశేఖర్ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు గోనె కుమారస్వామి వనం సుధాకర్ కుంభం సుకన్య వస్కుల మట్టయ్య సింగతి సాంబయ్య బాసికర్ల బాబు మాదం తిరుపతి కన్నం వెంకన్న మంద రవి ఎన్ రెడ్డి హంసారెడ్డి వి తుకారాం నాయక్ జిల్లా సహాయ కార్యదర్శి నర్ర ప్రతాప్ నగర కార్యదర్శి మాలోతు సాగర్ వివిధ జిల్లాల ప్రతినిధులు పాల్గొన్నారు.

మీడియా టుడే

మంగళవారం, జూన్ 30, 2026

# డైల్ యువర్ డి యం కార్యక్రమం

**ములుగు జిల్లా జూన్29(మీడియా టుడే)**



వరంగల్ 2 డిపో ఆధ్వర్యంలో నేడు 30-06-2026 మంగళవారం రోజున ఉదయం 10:00 నుండి 11:00 గంటల వరకు డైల్ యువర్ ఐవీ కార్యక్రమం నిర్వహిస్తున్నామని డిపో మేనేజర్ వీ.రవి చందర్ గారు ఒక ప్రకటనలో తెలియజేశారు కావున ములుగు జిల్లా మండలాలు అయిన, ములుగు, వెంకటపూర్, గోవిందరావుపేట, తాడ్వాయి, ఏటూరునాగారం, మంగపేట, కన్నాయిగూడెం, వాజేడు మరియు వెంకటాపురం మండల ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొని సలహాలు, సూచనలు మరియు ఫిర్యాదులు కొరకు ఫోన్ నెంబర్7382425150సంప్రదించగలరనికోరడమైనదిడిపో మేనేజర్ వరంగల్-2 డిపో మేనేజర్ ప్రకటన రూపకం గా తెలియజశారు

# అధిక ఫీజులు తీసుకుంటున్న ప్రైవేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి

**-పర్మిషన్ లేకుండా స్కూలు బుక్కులు అమ్ముతున్న బుక్ స్టాల్ లను సీజ్ చేయాలి**

**-ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ఆర్ల సందీప్**

**మంథని రూరల్ జూన్ 29 (మీడియా టుడే) :**



మంథనిలో ప్రైవేట్ పాఠశాలలో విద్యా హక్కు చట్టం ప్రమాణాలు పాటించకుండా ఇష్టానుసారంగా ఫీజులు తీసుకోవడం జరుగుతుందని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ఆర్ల సందీప్ ఆరోపించారు. సోమవారం మంథని మండల కేంద్రంలో ఎస్ఎఫ్ఐ మండల నాయకులు నిర్వహించిన సమావేశానికి ముఖ్య అతిథులుగా ఆర్ల సందీప్ హాజరై మాట్లాడుతూ మంథని లోనీ పలు ప్రైవేట్ స్కూళ్లలో ఫీజులకు అడ్డు అదుపు లేకుండా పోయిందని, అనుమతులు లేని బుక్ స్టాల్ లో బుక్కులు అమ్ముతున్నారు ఒక్కో క్లాస్ కు ఒక్కో రేటు మరి ప్రైవేట్ విద్యా సంస్థ యాజమాన్యాలు ఒక బుక్ స్టాల్ లో పేరు చెప్పి ఆ బుక్ స్టాల్ లోనే బుక్స్ కొనుక్కోవాలని చెప్పడం జరుగుతుందని, కొన్ని ప్రైవేటు యాజమాన్యాలు బుక్కుల పేరిట ఆర్థిక దోపిడీ చేస్తా ఐఐటి, ఒలంపియాడ్, బుక్కులు పేరు చెప్పి వేలకు వేలు తల్లిదండ్రుల నుంచి దండుకుంటున్నారన్నారు. విద్యార్థులను ఇబ్బందుల గురి చేస్తున్న ప్రైవేట్ పాఠశాలల పై స్థానిక విద్యాశాఖ అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు అర్థం కాని పరిస్థితి కనబడుతోందన్నారు. విద్యా సంవత్సరం ప్రారంభమై 15 రోజులు కావస్తున్న సంబంధిత విద్యాశాఖ అధికారులు ఏ ఒక్క బుక్ స్టాల్ పై కానీ ప్రైవేట్ పాఠశాలల పై తనిఖీలు చేసిన దాఖలాలు లేవన్నారు. అధిక ఫీజులు వసూలు చేస్తున్న ప్రైవేట్ పాఠశాలలు, బుక్ స్టాల్స్ పై వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఎంఈఓ కార్యాలయాన్ని ముట్టడి చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అరుణ్, సాయి, రాజేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.:

# వర్షాలు సమృద్ధిగా కురిసి రైతులు సుభిక్షంగా ఉండాలి

**కామారం తండాలో ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్టలో పాల్గొన్న**

**బిఆర్ ఎస్ జిల్లా నాయకులు కంఠరెడ్డి తిరుపతి రెడ్డి.**

**మెదక్ జిల్లా మీడియా టుడే జూన్ 29**



శంకరంపేట మండలం కామారం తండాలో నిర్వహించిన శ్రీ ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట మహోత్సవంలో బీఆర్ఎస్ జిల్లా నాయకులు కంఠరెడ్డి తిరుపతి రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీర్వాదాలు పొందారు.అనంతరం ఆయన మాట్లాడుతూ.. శ్రీ ఆంజనేయ స్వామి కటాక్షంతో రాష్ట్రంలో సమృద్ధిగా వర్షాలు కురిసి రైతులు, ప్రజలు సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజంలో ఐకమత్యాన్ని, సత్సంప్రదాయాలను పెంపొందిస్తాయని పేర్కొన్నారు. స్వామివారి ఆశీస్సులతో ప్రతి కుటుంబం సుఖశాంతులు, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని కోరారు.అనంతరం ఆలయ కమిటీ సభ్యులు కంఠరెడ్డి. తిరుపతి రెడ్డి ని శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో పూలపల్లి యాదగిరి వైస్ ఎంపీపీ సత్యనారాయణ గౌడ్ సర్పంచులు యాదవ్ మంచాల లక్ష్మణ్ బందెల ప్రభాకర్ బండారు స్వామి పరశురాం నాయక్ మాజీ ఎంపిటిసి వెంకటేశం బాగా రెడ్డి అంజిరెడ్డి తీగల స్వామి లాలూ నాయక్ వినోద్ నాయక్ రవీందర్ నాయక్ కిషన్ నాయక్ మున్యా నాయక్ రాములు నాయక్ శ్రీనివాస్ నాయక్ మహేందర్ నాయక్ హరి నాయక్ సురేందర్ నాయక్ శివరాం నాయక్ మోహన్ నాయక్ బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ ఆఫ్ కరీంనగర్ నూతన కార్యవర్గం ప్రమాణస్వీకారం




**కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , జూన్ 29 :**

లయన్స్ క్లబ్ ఆఫ్ కరీంనగర్ 2026--27 లయనిస్టిక్ సంవత్సరానికి సంబంధించిన నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్స వ కార్యక్రమం ఘనంగా నిర్వహించింది. ఈ సందర్భంగా లయన్ మ్యాడం శివకాంత్ పటేల్ ్రావీజీఖీ అధ్యక్షుడిగా, లయన్ బట్టు వినోద్ కార్యదర్శిగా, లయన్ మెతుకు చైతన్య ఖజాంచిగా, లయన్ ఐత సూరజ్ సంయుక్త కార్యదర్శిగా, లయన్ కంభం ప్రసాద్ సంయుక్త ఖజాంచిగా, లయన్ ముక్క శరత్ కృష్ణ తక్షణ మాజీ అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు లయన్ మ్యాడం శివకాంత్ పటేల్ ్రావీజీఖీలిలి మాట్లాడుతూ సభ్యులు తనపై ఉంచిన నమ్మకానికి కృతజ్ఞతలు తెలియజేసి, వి సర్వ్ (ఔవ ూవతీజవ) అనే లయన్స్ ఇంటర్నేషనల్ ఆశయాన్ని ముందుకు తీసుకెళ్తూ సమాజ సేవలో మరింత ముందుండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన సభ్యులు, ఆహ్వానితులు, దాతలు, శ్రేయోభిలాషులందరికీ నూతన కార్యవర్గం హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేసింది.

# ఎన్ఎస్ఎల్ కాలనీలో పర్యటించిన కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు శశిధర్ రెడ్డి

**అమీన్ పూర్ ప్రతినిధి, మీడియా టుడే, జూన్ 29 :**



బీరంగూడ డివిజన్ పరిధిలోని ఎన్ఎస్ఎల్ కాలనీలో అమీన్పూర్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు శశిధర్ రెడ్డి పర్యటించి స్థానిక ప్రజల సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కాలనీవాసులు సీసీ రోడ్ల నిర్మాణం, మౌలిక వసతుల కల్పనతో పాటు పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకువచ్చారు. ముఖ్యంగా కాలనీలో సీసీ రోడ్ల నిర్మాణం అత్యవసరమని నివేదించారు. ప్రజల సమస్యలను ఓపికగా విన్న శశిధర్ రెడ్డి, సంబంధిత అధికారుల దృష్టికి సమస్యలను తీసుకెళ్లి త్వరితగతిన పరిష్కారం అయ్యేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారమే తన లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు సతన్న , శర్మ, సురేష్ నాయక్, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

**వరదల నివారణ సహాయక చర్యలపై ముందస్తు సన్నద్ధతకు**

# అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలి

- **ప్రజలు వాతావరణ శాఖ జారీ చేసిన హెచ్చరికలను తప్పనిసరిగా పాటించాలని,**
- **చెరువులు, కాలువలు ఉధృతంగా ప్రవహిస్తున్న సమయంలో దానిని దాటకూడదు.**
- **వరద ప్రభావిత ప్రాంతాల్లో ప్రత్యేక పోలీసు బందోబస్తు ఏర్పాటు.**

**జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల, ఐపీఎస్**




**నిర్మల్ జూన్ 29 మీడియా టుడే జిల్లా ప్రతినిధి**

జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ శ్రీ భవేష్ మిశ్రా, ఐఏఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన వరదల నివారణ, విపత్తు నిర్వహణపై ముందస్తు సన్నద్ధత సమీక్ష సమావేశంలో జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల, ఐపీఎస్ పాల్గొన్నారు.ఈ సమావేశంలో గత సంవత్సరాల్లో జిల్లాలో కురిసిన భారీ వర్షాలు, వరదల కారణంగా ఏర్పడిన పరిస్థితులు, వాగులు, వంకలు పొంగిపొర్లిన ప్రాంతాలు, లోతట్టు ప్రాంతాల్లో ఎదురైన ఇబ్బందులు, రహదారులు దెబ్బతిన్న ప్రాంతాలు, ప్రజల తరలింపు, సహాయక చర్యల అమలుపై విస్తృతంగా సమీక్ష నిర్వహించారు. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకుని ఈ ఏడాది ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా ముందస్తు కార్యాచరణ ప్రణాళికతో అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని సమావేశంలో నిర్ణయించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల, ఐపీఎస్ మాట్లాడుతూ, గతంలో వరదల సమయంలో ఎదురైన పరిస్థితులను పరిగణనలోకి తీసుకుని పోలీసు శాఖ పూర్తి స్థాయిలో అప్రమత్తంగా పనిచేస్తుందని తెలిపారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో ప్రత్యేక పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయడంతో పాటు ప్రమాదకర ప్రాంతాల్లో హెచ్చరిక బోర్డులు, బ్యారికేడ్లు ఏర్పాటు చేసి ప్రజలను అప్రమత్తం చేసే చర్యలు చేపడతామని పేర్కొన్నారు .అత్యవసర పరిస్థితులను ఎదుర్కొనేందుకు పోలీసు శాఖ వద్ద డ్రాగన్ లైట్లు రెస్క్యూ ఆపరేషన్ పోల్స్ లైఫ్ జాకెట్లు, లైఫ్ బాయ్‌లు, రెస్క్యూ రోప్స్, మెగాఫోన్లు, సెర్చ్ లైట్లు తదితర రక్షణ సామగ్రిని సిద్ధంగా ఉంచినట్లు తెలిపారు. అవసరమైతే రెస్క్యూ బోట్లు వినియోగించి వరద బాధితులను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు ప్రత్యేక బృందాలు సిద్ధంగా ఉంటాయని పేర్కొన్నారు.వాగులు, వంకలు, చెరువులు, కాలువలు ఉధృతంగా ప్రవహిస్తున్న సమయంలో వాటిని దాటేందుకు ఎవరూ ప్రయత్నించవద్దని, గతంలో ప్రమాదాలు జరిగిన ప్రాంతాల్లో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి ఎవరినీ అనుమతించకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు. యువత సెల్ఫీల కోసం లేదా ఈత కొట్టేందుకు నీటి ప్రాంతాలకు వెళ్లకుండా తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.అలాగే వరదల సమయంలో విద్యుత్ తీగలు తెగిపడి ఉండే అవకాశం ఉన్నందున అలాంటి ప్రాంతాలకు వెళ్లరాదని, విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్‌ఫార్మర్లకు దూరంగా ఉండాలని సూచించారు. పుకార్లను నమ్మకుండా అధికారిక సమాచారం మాత్రమే విశ్వసించాలని, చిన్నారులు, వృద్ధులు, గర్భిణీలు, దివ్యాంగులను ముందుగా సురక్షిత ప్రాంతాలకు తరలించేలా కుటుంబ సభ్యులు చర్యలు తీసుకోవాలని తెలిపారు.అత్యవసర పరిస్థితులు ఏర్పడినప్పుడు రెవెన్యూ, అగ్నిమాపక, వైద్య, విద్యుత్, గ్రామపంచాయతీ తదితర శాఖలతో సమన్వయంగా పనిచేసి ప్రజలకు తక్షణ సహాయం అందించేందుకు పోలీసు శాఖ అన్ని విధాలుగా సిద్ధంగా ఉందన్నారు.ప్రజలు వాతావరణ శాఖ జారీ చేసే హెచ్చరికలను తప్పనిసరిగా పాటించాలని, భారీ వర్షాల సమయంలో అనవసర ప్రయాణాలు చేయకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రమాదకర ప్రాంతాల్లో సెల్ఫీలు, వీడియోలు తీసేందుకు వెళ్లవద్దని, అత్యవసర పరిస్థితులు ఎదురైతే వెంటనే డయల్-100 లేదా సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని జిల్లా జానకి షర్మిల, ఐపీఎస్ విజ్ఞప్తి చేశారు.

# ఛలో వరంగల్‌కు తరలిన బీజేపీ శ్రేణులు



**తొర్రూర్,జూన్ 29 (మీడియా టుడే)**

బీజేపీ జాతీయ అధ్యక్షులు నితీన్ నభీన్ ఉమ్మడి వరంగల్ జిల్లా లో పర్యటిస్తున్న సందర్భంగా సోమవారం రోజు హన్మకొండ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ఆవరణలో 'బీజేపీ బూత్ అధ్యక్షుల విజయ సంకల్ప సమ్మేళనం 'ఏర్పాటు చేయడం జరిగింది.ఈసమ్మేళనానికి బీజేపీ తొర్రూరు అర్బన్ అధ్యక్షుడు పైండ్ల రాజేష్ మరియు తొర్రూరు రూరల్ మండలం అధ్యక్షులు గట్టు రాంబాబు ల ఆధ్వర్యంలో రెండు మండలాల నుంచి పెద్ద ఎత్తున బీజేపీ శ్రేణులు తరలి వెళ్ళడం జరిగింది.తొర్రూరు లో స్థానిక గెస్ట్ హౌస్ సెంటర్ వద్ద బీజేపి జిల్లా ఉపాధ్యక్షులు పల్లె కుమార్ జెండా ఊపి బస్సులను ప్రారంభించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ లో బీజేపీ జెండా రెపరెపలాడడం కోసం తెలంగాణ లో మూడు రోజులు బీజేపీ జాతీయ అధ్యక్షులు నితీన్ నభీన్ పర్యటిస్తున్నారని ,దీనిలో భాగంగానే ఈ రోజు ఉమ్మడి వరంగల్ జిల్లా బూత్ అధ్యక్షుల సమ్మేళనం లో పాల్గొంటున్నారు అని తెలిపారు.బూత్ స్థాయిలో బీజేపీ పార్టీని పటిష్టం చేసి రాబోయే ఎన్నికలకు సంసిద్ధం చేయడం కోసం బీజేపీ జాతీయ నాయకత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రణాళికలు సిద్ధం చేస్తుందని తెలిపారు.రాబోయే వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో బీజేపీ అఖండ విజయం సాధించడం కోసం జాతీయ అధ్యక్షులు నితీన్ నభీన్ పర్యటన ఎంతో దోహదపడుతుందని తెలిపారు.వరంగల్ లో మెగా టెక్స్ టైల్ పార్క్,మామునూరు లో విమానాశ్రయం ఏర్పాటు, అమృత్ సిటి, స్మార్ట్ సిటీ పథకంలో వరంగల్ కోట్లాది రూపాయల నిధులు,సమ్మక్క సారలమ్మ గిరిజన యూనివర్సిటీ ఏర్పాటు వంటి వాటిని మంజూరీ చేసి కోట్లాది రూపాయలు అందించిన నరేంద్ర మోడీ గారి నాయకత్వం పట్ల ప్రజల్లో రోజురోజుకూ విశ్వాసం,నమ్మకం పెరిగింది అని తెలిపారు.ఖచ్చితంగా వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో బీజేపీ జెండా ఎగురవేయడం ఖాయమని ఆశాభావం వ్యక్తంచేశారు.ఈకార్యక్రమంలో బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కొలుపుల శంకర్, జిల్లా నాయకులు అమ్మాపురం గ్రామ ఉప సర్పంచ్ సిరిపాటి విశాల్, మండల ప్రధాన కార్యదర్శులు నడిగడ్డ సందీప్, గుగులోత్ భాస్కర్ నాయక్, జిల్లా, మండల నాయకులు మంగళపల్లి యాకయ్య,చలువాది సత్యనారాయణ,కాగు నవీన్,సిహెచ్ .విజయ్ కుమార్, గుండా సురేష్,నూకల నవీన్,బండి శ్రీనివాస్,తాడిశెట్టి నవీన్, శోభా రాణి, సతీష్, కిన్నెర శ్రీనివాస్, శ్రీనివాస్ చారి,సర్వి వెంకటేష్, ధరావత్ తేజస్, సంతోష్, కొండపల్లి శ్రీనువాస్, తదితరులు పాల్గొన్నారు.

# సీసీ రోడ్డు నిర్మాణ పనులకు భూమి పూజ

**రాయికల్-మీడియా టుడే-జూన్ 29:**

రాయికల్ మండలం రాజనగర్ గ్రామంలో 15 లక్షల ఈజీఎస్ నిధులతో నిర్మించే సీసీ రోడ్డు, డ్రైనేజీ నిర్మాణ పనులకు సోమవారం ఎమ్మెల్యే సంజయ్ కుమార్ భూమి పూజ చేశారు. అనంతరం గంగు నర్సయ్య, బలుసు మధుశ్రీ రంజిత్ ల... మండలంలోని అల్లీపూర్ గ్రామానికి చెందిన బర్ల సరిత కిరణ్, మిట్టపల్లి సుజాత గంగాధర్ ల ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొని శుభాకాంక్షలు తెలిపి చీర కానుకగా అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లు రాజేష్, గౌతమి వెంకటేష్, ఆత్మ చైర్మెన్ కాటిపెల్లి గంగారెడ్డి, పాక్స్ చైర్మెన్లు ధీటి రాజిరెడ్డి, ఏనుగు మల్లారెడ్డి, రాజలింగం, ఉప సర్పంచ్ శ్రీనివాస్, నాయకులు రాజన్న, వెంకటేష్, రవి, స్వామి, ప్రసాద్, రామస్వామి, రవీందర్ రావు కోల శ్రీనివాస్, రాజిరెడ్డి స్వామి



రెడ్డి, ప్రసాద్, సాగర్ రావు, ముఖీద్, రామ్ రెడ్డి, రమేష్, తిరుపతి గౌడ్, అజాజ్, సత్తన్న, సతీష్, రోజా, శ్రీనివాస్, సంజీవ్ రావు, లవన్ నరేష్, వేణుతదితరులు పాల్గొన్నారు.

**కాంగ్రెస్ పార్టీలో చేరిన సర్పంచులు...**

మండలంలోని వడ్డే లింగాపూర్ సర్పంచ్ బండారి మానస సాయి, రామారావు పల్లె సర్పంచ్ కోటే రాజేందర్, కుర్మపల్లి సర్పంచ్ మ్యాకల మల్లేష్, వడ్డెర కాలని సర్పంచ్ బోదాసు చంద్రశేఖర్ లు ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ సమక్షంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గజంగి నందయ్య కండువా వేసి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే



మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు పట్ల ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరడం రాష్ట్రంలో ప్రభుత్వం చేస్తున్న పనులను నిదర్శనమన్నారు. ఈ కార్యక్రమంలో లైబ్రరీ చైర్మెన్ దినేష్, టిపిసిసి సెక్రటరీ బండ శంకర్, ఆత్మ చైర్మెన్ కాటిపెల్లి గంగారెడ్డి, గిరి నాగభూషణం, రవీందర్ రావు, గడ్డం నారాయణ రెడ్డి, సమిండ్ల శ్రీనివాస్, ప్రసాద్, బాల ముకుందం, నక్కల రవీందర్ రెడ్డి, ముకేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్యేక పూజలు

**రాయికల్-మీడియా టుడే-జూన్ 29:**



రాయికల్ మండలం ఇటిక్యాల గ్రామంలో పెద్దమ్మ తల్లి బోనాల కార్యక్రమం జరిగింది. జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు, మాజీ జడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్ బోనాల కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యకమంలో మండల పార్టీ అధ్యక్షులు బర్కం మల్లేష్, గ్రామ అధ్యక్షులు వెల్మెల ప్రతాపరెడ్డి, సర్పంచ్ నిరటి శ్రీను, ఉపసర్పంచ్ నాగిరెడ్డి సాయిరెడ్డి, నాయకులు రాజేందర్ గౌడ్, ఆదిరెడ్డి, రొట్టే శ్రీను, నాయిని శ్రీను, కట్లే రాజారెడ్డి, కొక్కు శేఖర్, అనుపురం లింబాద్రి, రవీందర్, అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

## సాయిబాబా దేవాలయంలో ప్రత్యేక పూజలు



**రాయికల్-మీడియా టుడే-జూన్ 29:**

రాయికల్ మండలం ఇటిక్యాల సాయిబాబా దేవాలయంలో ఏరువాక పౌర్ణమి సందర్భంగా సోమవారం సాయప్ప ట్రస్ట్ ఆధ్వర్యంలో పండితులు శివశంకర్ శర్మ ప్రత్యేక పూజలు, అర్చనలు, అభిషేకాలు నిర్వహించారు. భక్తులు మొక్కులు చెల్లించుకుని... అందరూ క్షేమంగా ఉండాలని భగవంతున్ని వేడుకున్నారు. అనంతరం సాయప్ప ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సాయప్ప ట్రస్ట్ వైస్ చైర్మన్ చెన్నమనేని హిమవంతరావు, సర్పంచ్ నీరటి శ్రీనివాస్, గ్రామ సేవా సమితి అధ్యక్షులు అనుపురం చిన్న లింబాద్రి గౌడ్, ఉపసర్పంచ్ నాగిరెడ్డి సాయిరెడ్డి, మాజీ సర్పంచ్ మరిపెల్లి నారాయణ గౌడ్, ఎలగందుల రమేష్, మహిపాల్ రెడ్డి, పుటుకం రాజారెడ్డి, పోతవేణి రాజేందర్ గౌడ్, సురకంటి నాగిరెడ్డి, చంద్రకంటి రవీందర్, రాజేశం, లక్ష్మయ్య, రమేష్, లింబాద్రిగౌడ్, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రఖ్యాత గణాంక శాస్త్రవేత్త జ్ఞాపకార్థం

**సి పి మహలనోబిస్ జాతీయ గణాంక దినోత్సవ వేడుకలు-**

**సిపిఓ జవహర్ లాల్**




**భూపాలపల్లి మీడియా టుడే జూన్ 29:**

దేశ మరియు జిల్లా అభివృద్ధిలో గణాంకాల పాత్ర అత్యంత కీలకమని సీపీఓ జవహర్ లాల్ పేర్కొన్నారు.ప్రఖ్యాత గణాంక శాస్త్రవేత్త పి.సి. మహలనోబిస్ జ్ఞాపకార్థం సోమవారంసీపీఓ.కార్యాలయంలో ఘనంగా జాతీయ గణాంక దినోత్సవ వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా సీపీఓ.జవహర్ లాల్ మాట్లాడుతూదేశ అభివృద్ధిలో పిసి మహలనోబిస్ చేసిన విశేష సేవలను స్మరించుకుంటూ ప్రతి సంవత్సరం జూన్ 29న జాతీయ గణాంక దినోత్సవంను ప్రభుత్వం నిర్వహిస్తోందని తెలిపారు. ముఖ్యంగా 2వ పంచవర్ష ప్రణాళిక రూపకల్పనలో ఆయన చేసిన కృషిని గుర్తిస్తూ ఈ దినోత్సవానికి ప్రత్యేక ప్రాధాన్యం ఉందనితెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్య ప్రణాళికా అధికారి జవహర్ లాల్ సభాధ్యక్షత వహించగా, రిటైర్డ్ సి.పి.ఓ శామ్యూల్ ప్రత్యేక ఆహ్వానితులుగా హాజరయ్యారు. కార్యక్రమం ప్రారంభానికి ముందు జ్యోతి ప్రజ్వలన చేశారు.దేశ మరియు జిల్లా అభివృద్ధిలో గణాంకాల పాత్ర అత్యంత కీలకమని ఆయన పేర్కొన్నారు. క్షేత్రస్థాయి నుండి సేకరించే ఖచ్చితమైన, వాస్తవ డేటా ప్రభుత్వ విధి, విధానాల రూపకల్పనకు, అమలుకు మరియు కొత్త ప్రణాళికల అభివృద్ధికి దోహదపడుతుందని వివరించారు. జాతీయ ఆదాయం పెరుగుదలకు కూడా గణాంకాల ప్రాముఖ్యత ఎంతో ఉందని ఆయన తెలిపారు.ముఖ్య అతిథి శామ్యూల్ మాట్లాడుతూ, క్షేత్రస్థాయి సిబ్బంది సమయానికి రియల్ టైమ్ డేటాను సమర్పించాల్సిన అవసరం ఉందని అన్నారు. నిర్ణీత సర్వేలను గడువులోపు పూర్తి చేయాలని సూచించారు. ఉద్యోగులు మానసికంగా దృఢంగా ఉండి తమ విధులను నిబద్ధతతో నిర్వర్తించాలని పిలుపునిచ్చారు.గణాంక శాఖలో పనిచేయడం తనకు గొప్ప అనుభవమని,ఈ శాఖ ఉద్యోగులందరూ తన కుటుంబ సభ్యుల్లాంటివారని ఆయన అభినందించారు.ఈ కార్యక్రమంలో గణాంక అధికారులుఎం. కిష్టయ్య,ఎం. వెంకటేశ్వర్లు,ఉప గణాంక అధికారులు కె. మహేష్, బి. బాబులాల్, సతీష్ మరియు ఇతర గణాంక అధికారులు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

Printed, Published, Editor and owned by K.Koteshwar Rao, Ph.9052477378,#6-1-106, 1st Floor, shop No. 13&14&, near Post office Khairatabad, Hyderabad-04, T.S. RNI No. APTEL/2013/54465, Volme: 12, Issu:103